# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

LGTV

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్



లోకల్ గైడ్ www.localguidenews.com తెలంగాణ

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094



ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,114 | పేజీలు -12 | శుక్రవారం - 20 - ఫిబ్రవరి - 2026 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, Yadadri Bhuvanagiri


# మంచి ఫలితాలు సాధించారు

## రేవంత్ రెడ్డి సహా తెలంగాణ నేతలకు ఖర్గే, రాహుల్ గాంధీ ప్రశంసలు

- ❄ఢిల్లీలోని ఖర్గే నివాసంలో సమావేశమైన తెలంగాణ కాంగ్రెస్ నాయకులు
- ❄భవిష్యత్తు కార్యాచరణపై చర్చించినట్లు తెలిపిన మల్లికార్జున ఖర్గే
- ❄సమానత్వంతో కూడిన తెలంగాణ నిర్మాణానికి కట్టుబడి ఉన్నామని ఉద్ఘాటన



"తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. సీఎం, మంత్రులు, నాయకులతో సమగ్ర సమీక్ష నిర్వహించాం. సామాజిక సంక్షేమం, ఆర్థిక సాధికారత, అందరికీ న్యాయం చేయడంతో పాటు ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు కట్టుబడి ఉన్నాం. ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం" అని ఖర్గే పేర్కొన్నారు. మిగతా..2లో

# నకిలీ వెబ్‌సైట్ల మాయాజాలం...

## సజ్జనార్ నుంచి మరో అలర్ట్




- సెర్చ్ ఇంజిన్ ర్యాంకింగులను వాడుకుని పెరిగిపోతున్న సైబర్ మోసాలు
- ప్రభుత్వ, బ్యాంకింగ్ వెబ్‌సైట్లను పోలిన నకిలీ సైట్లతో వినియోగదారులకు వల
- వివరాలు నమోదు చేస్తే ఖాతాలు ఖాళీ అయ్యే ప్రమాదం ఉందని హెచ్చరిక
- యూఆర్ఎల్ సరిచూసుకోవాలని, స్పాన్సర్డ్ లింకులపై అప్రమత్తంగా ఉండాలని సూచన

## ఈ నెల 26 నుంచి తెలంగాణ

# అసెంబ్లీ సమావేశాలు



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశాలకు రంగం సిద్ధమైంది. ఈనెల 26వ తేదీ నుంచి తెలంగాణ అసెంబ్లీ సమాశాలు ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా ఫిబ్రవరి 28వ తేదీన బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది తెలంగాణ ప్రభుత్వం. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలను 10 నుంచి 15 రోజుల పాట నిర్వహించే యోచనలో ఉంది రేవంత్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం. దీనిలో భాగంగా బడ్జెట్‌కు సంబంధించి ఆర్థిక శాఖ తుది మెరుగులు దిద్దుతోంది. ఆర్థికశాఖ మల్లు భట్టి విక్రమార్క. 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బడ్జెట్‌ను ఈనెల 28వ తేదీన అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్నారు. గత బడ్జెట్ కంటే ఈసారి కేటాయింపులు భారీగా ఉండే అవకాశం ఉందని సమాచారం. ముఖ్యంగా సంక్షేమ పథకాలు, మౌలిక సదుపాయాల కల్పనకు ఈ బడ్జెట్లో పెద్దపీట వేయనున్నట్లు తెలుస్తోంది.

## అంబాజీ ఆలయానికి అనంత్ అంబానీ

# రూ. 27.5 కోట్ల భారీ విరాళం




గుజారాత్ లో ఉన్న ప్రముఖ అంబాజీ ఆలయం

అన్నదాన కార్యక్రమానికి అనంత్ అంబానీ భారీ

## బ్రిటన్ మాజీ యువరాజు ఆండ్రూ అరెస్ట్...

# ఎప్‌స్టీన్‌తో సంబంధాలే కారణం!




మాజీ ప్రిన్స్ ఆండ్రూను అరెస్ట్ చేసిన బ్రిటిష్ పోలీసులు

ఎప్‌స్టీన్‌కు రహస్య పత్రాలు పంపారన్న ఆరోపణలు

అధికార దుర్వినియోగం కింద కేసు నమోదు

# కొత్త పార్టీకి ముహూర్తం ఖరారు

## ఎక్కడి నుంచి పోటీ చేస్తానంటే.. కవిత కీలక ప్రకటన

- మే నెల మొదటి వారంలో ముహూర్తం చూసుకుని పార్టీని ప్రకటిస్తానని వెల్లడి
- పార్టీ పేరులో 'తెలంగాణ' ఉంటుందని స్పష్టీకరణ
- సిద్దిపేట లేదా బోధన్ నుంచి పోటీ చేస్తానని కవిత వెల్లడి



హైదరాబాద్: తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కీలక ప్రకటన చేశారు. కొత్త పార్టీని ఏర్పాటు చేస్తున్నామని, మే నెల మొదటి వారంలో ముహూర్తం చూసుకుని పార్టీని ప్రకటిస్తామని తెలిపారు. మిగతా..2లో

# విద్య, ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యం

## యుద్ధ ప్రాతిపదికన హాస్టల్ భవనాల మరమ్మతులు చేపట్టండి




వృద్ధికి ఎన్ని నిధులైనా ఖర్చు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది

నిబద్ధతతో ప్రాధాన్యతను గుర్తించి, ఆదాయం ఖర్చుపై దృష్టి సారించి బడ్జెట్ ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

హైదరాబాద్: ప్రభుత్వం విద్య, ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, ఈ రంగాల వృద్ధికి ఎన్ని నిధులైనా ఖర్చు చేసేందుకు మిగతా..2లో

# కర్నూలు క్లస్టర్ వర్సిటీని పూర్తి చేస్తాం

## గౌరు చరితారెడ్డి ప్రశ్నకు లోకేశ్ సమాధానం


- అసంపూర్తిగా ఉన్న పనులు పూర్తి చేయాలని కోరిన పాణ్యం ఎమ్మెల్యే
- క్లస్టర్ యూనివర్సిటీకి రూ.139 కోట్లు మంజూరు కాగా రూ.55 కోట్లు ఖర్చు చేసినట్లు మంత్రి వెల్లడి
- వచ్చే విద్యా సంవత్సరం నాటికి పూర్తి చేస్తామన్న మంత్రి నారా లోకేశ్



అమరావతి: కర్నూలు క్లస్టర్ యూనివర్సిటీకి సంబంధించి రూ.139 కోట్లు మంజూరు కాగా, అందులో 'రూసా' పథకం కింద రూ.55 కోట్లు ఇప్పటికే ఖర్చు చేశామని ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. బ్యాలెన్స్ పనులు వచ్చే విద్యా సంవత్సరంలో పూర్తి చేసేందుకు చర్యలు మిగతా..2లో

## రూ.10 లక్షల కోట్ల పెట్టుబడి...

# ఏఐ రంగంలో రిలయన్స్ గ్రూప్ సంచలనం




ఏఐ రంగంలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడి పెట్టనున్న జియో-రిలయన్స్

వచ్చే ఏడేళ్లలో ఈ భారీ పెట్టుబడిని పెట్టనున్నట్లు ముకేశ్ అంబానీ వెల్లడి



# త్వరలో మరో డీఎస్సీ ప్రకటిస్తాం

## శాసన సభలో శుభవార్త చెప్పిన నారా లోకేశ్

- సమగ్రశిక్ష ప్రాజెక్టు ఉద్యోగుల వేతనాల పెంపుదలపై చర్చిస్తామన్న మంత్రి
- తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్ణాటకలతో పోలిస్తే మన వద్ద వేతనాలు అధికంగా ఉన్నాయన్న మంత్రి
- సీజనల్ హాస్టళ్ల మంజూరుకు చర్యలు తీసుకుంటామన్న నారా లోకేశ్

హైదరాబాద్: త్వరలో డీఎస్సీని ప్రకటిస్తామని, అలాగే సమగ్రశిక్ష ప్రాజెక్టు ఉద్యోగుల వేతనాల పెంపుదలపై బోర్డు సమావేశంలో చర్చిస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు. మిగతా..2లో

# నేడు ఢిల్లీకి సీఎం చంద్రబాబు..

## ఏఐ ఇంపాక్ట్ సదస్సులో కీలక ఒప్పందాలు!





- ఏపీని టెక్నాలజీ హబ్‌గా మార్చే లక్ష్యంతో సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన
- ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026లో పాల్గొననున్న ముఖ్యమంత్రి
- ఐబీఎం, ఐఐటీ మద్రాస్, ఎన్విడియా వంటి దిగ్గజ సంస్థలతో కీలక ఒప్పందాలు
- 10 లక్షల మంది యువతకు ఏఐ, క్వాంటం టెక్నాలజీలో నైపుణ్య శిక్షణ

## ఇది బాబు భజన..

# అన్నీ తప్పుడు లెక్కలే

## ఏపీ బడ్జెట్‌పై జగన్ విమర్శలు

- ★ఏపీ బడ్జెట్ అబద్ధాలు, తప్పుడు లెక్కలమయం అని జగన్ విమర్శ
- ★సూపర్ సిక్స్ హామీలను గాలికి వదిలేశారని ప్రభుత్వంపై ఆరోపణ
- ★రాష్ట్ర ఆదాయం బాబు అండ్ కో జేబుల్లోకి వెళు తోందని ఘాటు వ్యాఖ్యలు
- ★సొంత ఆదాయాల వృద్ధిలో ఏపీ 22వ స్థానంలో ఉందని వెల్లడి
- ★నారా లోకేశ్ పైనా తీవ్ర స్థాయిలో జగన్ ధ్వజం



అమరావతి: వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఇది ప్రజల బడ్జెట్ కాదని, కేవలం చంద్రబాబు భజన, తప్పుడు లెక్కలతో నిండిన మోసపూరిత పత్రమని ఆయన అభివర్ణించారు. మిగతా..2లో

# ఘనంగా ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు

**కేక్ కట్ చేసిన మద్దినేని స్వర్ణకుమారి, తుంబూరు దయాకర్ రెడ్డి, తుమ్మల యుగేందర్ తదితరులు**

**వందమంది ఆటో డ్రైవర్లకు ఖాకీ చొక్కాల పంపిణీ**




ఖమ్మం :లోకల్ గైడ్ :ఖమ్మం: పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి జన్మదినోత్సవ వేడుకలను గురువారం ఖమ్మంలోని ఎంపీ క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ ఏర్పాటు చేసిన భారీ కేక్ ను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని స్వర్ణకుమారి, మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తుమ్మల యుగేందర్, ఎదులాపురం మున్సిపల్ చైర్పర్సన్ పీ. అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్ తదితరులు కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మాటల్లో నిబద్ధత, చేతల్లో పారదర్శకత కలిగిన గొప్ప నాయకుడు రఘురాం రెడ్డి గారని అన్నారు. ఎంపీ పదవిని ఒక బాధ్యతగా భావించి తన సమర్ధ నాయకత్వంతో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో చెరగని ముద్ర వేసుకుంటున్నారని తెలిపారు. ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వివిధ అడ్డాలకు చెందిన 100 మంది ఆటో డ్రైవర్లకు ఖాకీ చొక్కాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో..: మార్కెట్ చైర్మన్ యార్లగడ్డ హనుమంతరావు, మాజీ మార్కెట్ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్, మాజీ డిసిసి అధ్యక్షులు పువాళ్ల దుర్గాప్రసాద్, కాంగ్రెస్ నగర అధ్యక్షులు దీపక్ చౌదరి, ప్రముఖ న్యాయవాది స్వామి రమేష్ కుమార్, టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ఇమామ్ భాయ్, రంజిత్ నాయక్, స్ఫూర్తి ఓం రాధాకృష్ణ, ఓబిసి సెల్ వైస్ చైర్ పర్సన్ హారికా నాయుడు, నాయకులు లింగాల రవికుమార్, వడ్డేబోయిన నరసింహారావు, చల్లా రామకృష్ణారెడ్డి, శ్రీకళా రెడ్డి, మొగిలిచర్ల సైదులు, చింతమల్ల గురుమూర్తి, కరాటే వేణు, విప్లవ్ కుమార్, పలువురు కార్పొరేటర్లు, సర్పంచ్ లు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గజ్జి మధుసూదన్ ఆధ్వర్యంలో.

**చిరుమర్తి స్కూల్లో రూ 20 వేలతో ప్రతిభ నగదు పురస్కారాలు**

**దివ్యాంగురాలైన ఆశ్ర వైద్య ఖర్చులకు రూ 10 వేలు.మరొకరికి ట్రై సైకిల్**



మిర్యాలగూడ ఫిబ్రవరి 19 (లోకల్ గైడ్, తెలంగాణ)మాడుగుల పల్లి మండలంలోని యుపిఎస్ చిరుమర్తి స్కూల్లో గజ్జి నాగభూషణం జ్ఞాపకార్థం గజ్జి నాగభూషణం ట్రస్ట్ ఆధ్వర్యంలో గత 15 సంవత్సరాలుగా ఉత్తమ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేస్తున్న విషయం తెలిసిందే. 2024- 25 ఈ సంవత్సరం 2025 -26 సంవత్సరంలో అత్యుత్తమ ప్రతిభ కనపర్చినవిద్యార్థులకు, అదేవిధంగా 4వ తరగతి, 5వ తరగతి,6వ తరగతి విద్యార్థులకు సైతం మొదటి ప్రతిభా పురస్కారంగా 1,400 రూపాయలు, ద్వితీయ ప్రతిభా పురస్కారంగా 1,200 రూపాయల చొప్పున మొత్తం 15 వేల 600 వందల రూపాయలు అందజేశారు. ఇద్దరు దివ్యాంగుల విద్యార్థులకు 1000 చొప్పున 2000 రూపాయలు అందించారు.అదేవిధంగా దివ్యాంగురాలైన ఆశ్ర వైద్య ఖర్చుల నిమిత్తం 10 వేల రూపాయలు, మరో దివ్యాంగుడైన సంపత్ కు ట్రై సైకిల్ ఇవ్వనున్నట్లు శివాలయ ఆలయ కమిటీ అధ్యక్షుడు సోమేశ్వర ధార్మిక పరిషత్ అధ్యక్షులు గజ్జి మధుసూదన్,అమృతవల్లి దంపతులు ముందుకు వచ్చారు. గజ్జి నాగభూషణం కూతురైన కామిశెట్టి సరళ విద్యార్థులకు యోగా చేయడానికి కావలసిన మ్యాట్లు అందజేస్తానని ముందుకు వచ్చారు.ఈ కార్యక్రమంలో గజ్జి నాగభూషణం సతీమణి గజ్జి అనసూయ, కామిశెట్టి సరళ సర్పంచ్ కూరెల్లనాగమణి వెంకటాచారి, ప్రధానోపాధ్యాయులు మారోజు విజయ, ఉపాధ్యాయులు అచ్చమ్మ, ప్రభాకర్,సతీష్,జానీ బేగం, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ మాసం ప్రారంభ శుభాకాంక్షలు. మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు.



మిర్యాలగూడ ఫిబ్రవరి 19 (లోకల్ గైడ్ తెలంగాణ )పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులందరికీ మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు శుభాకాంక్షలు తెలిపారు. పవిత్ర రంజాన్ మాసంలో నెలరోజుల పాటు ముస్లిం సోదర, సోదరీమణులంతా ఉపవాసాలను భక్తి,శ్రద్ధలతో నిర్వహించుకోవాలని కోరారు. దానధర్మాలకు రంజాన్ మాసం ప్రతీకగా నిలుస్తుందన్నారు. నెలరోజుల పాటు రంజాన్ ఉపవాసాలు కొనసాగనున్న దృష్ట్యా మసీదుల వద్ద, పరిసర ప్రాంతాల్లో ముస్లిం సోదరులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు ఏర్పాట్లు చేయాలని కోరారు.

# నూతన ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించిన.

ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ ఫిబ్రవరి 19 (లోకల్ గైడ్ తెలంగాణ )వేములపల్లి మండలం సల్కునూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళు లబ్ధిదారులు పగిళ్ళ నాగమ్మ- దుర్గయ్య మిర్యాలగూడ మండలం తకెళ్ళపాడు గ్రామానికి చెందిన లబ్ధి దారులు చెవగోని వెంకన్న నూతన ఇందిరమ్మ ఇళ్ళను



శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా లబ్దిదారులు వారి కుటుంబ సభ్యులు ప్రజా ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పాటైనా రెండున్నర సంవత్సరాలలో మన మిర్యాలగూడ నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మలి ఇళ్లను నిర్మించి పేద కుటుంబాల సొంత ఇంటి కలను నెరవేర్చాము అని అన్నారు.అతిత్వరలోనే మిర్యాలగూడ పట్టణంలో కూడా 2500 ఇళ్లకులి శ్రీకారం చుట్టబోతున్నాము అని అన్నారు.గత ప్రభుత్వంలో పేద ప్రజల సంక్షేమం పక్కకు పెట్టి కమిషన్ ల కోసం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసింది అని అన్నారు.. ప్రజా ప్రభుత్వంలో పేద కుటుంబాలకు సన్నబియ్యం, నూతన రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ళు లాంటి అనేక సంక్షేమాలను పేద ప్రజలకు అందించి వారి అందరి ఆశీస్సులతో మొన్న జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో, నిన్న జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వానికి నిరాజనాలు పలికి అధిక స్థానాల్లో ఆశీర్వధించారు అని అన్నారు..ఈ కార్యక్రమంలో సల్కునూర్ సర్పంచ్ సతీష్, తక్కెళ్ళపాడు సర్పంచ్ చిటికల సుజాత కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# యువత పెడదారి పట్టకుండా శివాజీ మహారాజు లాంటి వారి చరిత్ర చదవాలి.

**భారత రామాయణ భాగవతాలను చదివి ధర్మం పట్ల దేశం పట్ల తల్లిదండ్రుల పట్ల గౌరవించే విధంగా తయారు కావాలి. దేశాన్ని ధర్మాన్ని కాపాడవలసిన బాధ్యత యువతపై ఉంది.**

**రాష్ట్రీయ శ్రీరాంసేన వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు జల్లెల గోవర్ధన్ యాదవ్.**



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 19 (లోకల్ గైడ్) రాష్ట్రీయ శ్రీరాంసేన ఆధ్వర్యంలో గురువారం చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా నల్గొండ పట్టణంలో గల శివాజీ నగర్ సెంటర్ లో గల శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్రీయ శ్రీరాంసేన వ్యవస్థాపక జాతీయఅధ్యక్షులు జల్లెల గోవర్ధన్ యాదవ్ పాల్గొన్ని మాట్లాడుతూ, ఆనాడు మొగలాల నుండి దేశాన్ని ధర్మాన్ని కాపాడాలని మాతా జిజాబాయి తన ఎనిమిది సంవత్సరాల వయసులో ఒక సంకల్పంతో తన కుమారుడికి రామాయణం, మహాభారతం, ఇతిహాసాలు, వీరత్వాన్ని దేశభక్తిని, ధర్మ భక్తిని బోధించి చత్రపతి శివాజీ మహారాజ్ ను తయారు చేయడం జరిగింది, కానీ ఈనాడు భారతదేశంలో ఉన్నటువంటి యువత పెడదారి పడుతుంనా సందర్భంలో శివాజీ మహారాజు లాంటి వారి చరిత్రని చదవాలని భారత



రామాయణ భాగవతాలను చదివి ధర్మం పట్ల దేశం పట్ల తల్లిదండ్రుల పట్ల గౌరవించే విధంగా తయారు కావాలని, దేశాన్ని, ధర్మాన్ని కాపాడవలిసినా బాధ్యత యువతపైందని కొనియాడినారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, సింగం గంగరాజు, యోగ శివ, దాసరి వెంకన్న, సామా మురళి, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, హిందూ బంధుమిత్రులు పాల్గొన్నారు.

# న్యాయవాది నరేష్, అతని కుటుంబ సభ్యుల పై దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలి.

**తక్షణమే న్యాయవాద రక్షణ చట్టం బిల్లును పార్లమెంట్ లో ప్రవేశపెట్టాలి.**

**బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు కట్ట అనంతరెడ్డి మంద నాగేష్.**



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ఫిబ్రవరి 19 .(లోకల్ గైడ్)నల్లగొండ జిల్లా కేంద్రంలో బుధవారం రాత్రి చోటుచేసుకున్న అత్యంత దారుణ ఘటన న్యాయ వృత్తి గౌరవాన్ని, న్యాయవ్యవస్థపై విశ్వాసాన్ని తీవ్రంగా కలిసి వేసిందని నల్లగొండ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు కట్టా అనంతరెడ్డి, మంద నగేష్ అన్నారు.న్యాయవాది జి.నరేష్ నివాసంపై కొంతమంది దుండగులు దాడి చేసి ఆయన కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురిచేయడమే కాకుండా హత్యాయత్నానికి కూడా వెనుకాడకపోవడం అమానుషమైన చర్య అన్నారు. నరేష్ గారి భార్యపై, చిన్న కూతురిపై విచక్షణారహితంగా దాడి చేయడం మనసును కలచివేసే ఘటన అన్నారు.ఇది కేవలం ఒక వ్యక్తిపై దాడి కాదని న్యాయవృత్తి పట్ల ఉన్న ద్వేష భావనకు, న్యాయ పరిరక్షణ వ్యవస్థపై ఉన్న సవాల్‌కు స్పష్టమైన నిదర్శనం అన్నారు.ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, నిన్న రాత్రి నల్లగొండ టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కట్టా అనంతరెడ్డి ఆధ్వర్యంలో సుమారు 50 మంది న్యాయవాదులు వెళ్లి ఎస్‌ఐ కి ఫిర్యాదు చేశారు. దుండగులను తక్షణమే అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.గురువారం నల్లగొండ జిల్లా బార్ అసోసియేషన్ పిలుపు మేరకు న్యాయవాదులు తమ విధులను బహిష్కరించి, జిల్లా కోర్టు సముదాయం నుండి క్లాక్ టవర్ సెంటర్ వరకు నల్ల బ్యాడ్జీలు ధరించి భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. న్యాయవాదుల ఐక్యత, ఆవేదన, ఆగ్రహం నిరసన ద్వారా వ్యక్తపరిచారు.ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కట్టా అనంతరెడ్డి, కార్యదర్శి మంద నగేష్ మాట్లాడుతూ గత ఐదారు సంవత్సరాలుగా న్యాయవాదుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలని నిరంతరం పోరాటం చేస్తున్నప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తున్నాయని తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా నిత్యం ఎక్కడో ఒకచోట న్యాయవాదులపై దాడులు జరుగుతున్నాయి. ఇది ప్రజాస్వామ్యానికి, న్యాయపాలనకు ముప్పు అన్నారు.ఇటీవల చేవెళ్లలో మహిళా న్యాయవాదిని హత్య చేయడం, హైదరాబాద్‌లో మరో న్యాయవాదిపై హత్య ఘటన, ఇప్పుడు నల్లగొండలో జరిగిన దాడి ఇవన్నీ కలిసి న్యాయవాదుల భద్రతను ప్రశ్నార్థకం చేస్తున్నాయన్నారు.న్యాయవాదులపై దాడి అంటే న్యాయవ్యవస్థపై దాడి చేసినట్టే. న్యాయవాదులు భయాందోళనల మధ్య వృత్తి నిర్వహించాల్సి వస్తే, సామాన్య ప్రజలకు న్యాయం ఎలా అందుతుందన్నారు.కాబట్టి, తక్షణమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం న్యాయవాదుల హక్కుల రక్షణకు సంబంధించిన చట్టంపై అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ ఉభయసభలలో "న్యాయవాదుల రక్షణ చట్టం" బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించాలని డిమాండ్ చేశారు.న్యాయవాదుల భద్రత, గౌరవం కాపాడకపోతే రానున్న రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.న్యాయవాదుల ఐక్య పోరాటం ఆగదని న్యాయం కోసం, న్యాయవాదుల రక్షణ కోసం మా ఉద్యమం కొనసాగుతుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు.ఈ నిరసన కార్యక్రమంలో సీనియర్ జూనియర్ న్యాయవాదులుజి వెంకటేశ్వర్లు, ఎస్ ఆర్ ఠాగూర్, జె.భాస్కర్ రెడ్డి ఎం నాగిరెడ్డి, టి.కిషోర్ కుమార్, పి.శేఖర్, జనిగల రాములు, జి . ఎన్.ఎస్ ప్రసాద్, అన్నపూసల ఐలయ్య,బి అశోక్ కుమార్, మేక యాదగిరి రెడ్డి,ఎం.ప్రమీల,ఎన్.భాగ్యమ్మ,టి వరుణ శ్రీ,ఎ.వెంకట్ రెడ్డి, కొండ శ్రీనివాస్, బి మధు, ముక్కెర శ్రీనివాస్, కామేష్, ఎంవి రమేష్, సల్లా నరేష్ బి.సైదులు, బి.స్వామినాథ్,కొలగాని నిఖిల్ యాదవ్, ఆవుల ప్రేమ్ సుందర్,పందుల సైదులు, సయ్యద్ అఫ్రోజ్,జోగు నగేష్ , కుర్ర యాదగిరి,కే శంకరయ్య, అర్జున్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ జిల్లాకు నూతనంగా స్నిఫర్, ట్రాకర్ శునకాలు చేరిక .

**8 నెలల కఠోర శిక్షణ పూర్తి చేసుకుని జిల్లా ఎస్పి ని మర్యాదపూర్వకంగా కలిసిన డాగ్ హాండ్లర్లు.**




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఫిబ్రవరి 19 (లోకల్ గైడ్)నల్లగొండ జిల్లా పోలీసు విభాగానికి భద్రతా పరంగా మరింత బలాన్నిచ్చే విధంగా రెండు ఎక్స్‌ప్లోసివ్ గుర్తించే స్నిఫర్ (బిట్టు,చింటూ) శునకాలు మరియు ఒక ట్రాకర్ (సోను) శునకం నూతనంగా చేరినట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్,తెలిపారు.ఈ శునకాలు హైదరాబాద్ సమీపంలోని పోలీస్ డాగ్ ట్రైనింగ్ సెంటర్, (ఐఐటీఏ) మోహినాబాద్ లో ఎనిమిది నెలలపాటు ప్రత్యేక మరియు కఠిన శిక్షణను పూర్తి చేసుకున్నాయి. శిక్షణ సమయంలో ఎక్స్‌ప్లోసివ్ పదార్థాల గుర్తింపు, అనుమానాస్పద వస్తువుల తనిఖీ, నేరస్థుల అడుగుజాడల గుర్తింపు, గందరగోళ పరిస్థితుల్లో విధి నిర్వహణ వంటి అంశాలలో శునకాలకు ప్రావీణ్యం కల్పించబడింది.శిక్షణ పూర్తి చేసుకున్న అనంతరం డాగ్ హాండ్లర్లు కానిస్టేబుళ్లు ఫకృద్దీన్,సతీష్,దుర్గాప్రసాద్ లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ని మర్యాదపూర్వకంగా కలిసి శిక్షణ విధానం, శునకాల సామర్థ్యాలు, ఫీల్డ్‌లో అవి పనిచేసే తీరు తదితర వివరాలను సమగ్రంగా వివరించారు.ఈ సందర్భంగా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ, జిల్లాలో జరిగే దొంగతనాల, మర్డర్ కేసుల విచారణలో ట్రాకర్ శునకం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. సంఘటన స్థలంలో నేరస్థుల అడుగుజాడలను పసిగట్టి, పోలీసులకు దర్యాప్తులో దిశానిర్దేశం చేయడంలో ట్రాకర్ శునకం సమర్థవంతంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. ఇప్పటి వరకు జిల్లాల్లో ఇలాంటి శునకాలు అనేక క్లిష్టమైన కేసుల చేదనలో కీలక ఆధారాలను అందించాయని ఆయన అన్నారు.అలాగే, స్నిఫర్ శునకాలు ముఖ్యంగా వి.ఐ.పి.ల పర్యటనలు, భారీ ప్రజాసభలు, ఉత్సవాలు, జాతరలు, ప్రభుత్వ కార్యక్రమాలు ఎన్నికల సమయంలో ముందస్తుగా తనిఖీలు నిర్వహించడంలో అత్యంత కీలకంగా వ్యవహరిస్తాయని తెలిపారు. అనుమానాస్పద బ్యాగులు, వాహనాలు, భవనాలు ప్రాంగణాలలో ఎక్స్‌ప్లోసివ్ పదార్థాల గుర్తింపులో ఇవి ప్రత్యేక నైపుణ్యం కలిగి ఉన్నాయని వివరించారు.జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా ఈ శునకాల సేవలను సమర్థవంతంగా వినియోగించనున్నట్లు ఎస్పీ శరత్ చంద్ర పవార్ స్పష్టం చేశారు. ప్రజల ప్రాణాలు మరియు ఆస్తుల రక్షణే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, సీసీటీవీ నిఘా వ్యవస్థలతో పాటు శునక దళం వంటి ప్రత్యేక విభాగాలను సమన్వయంతో ఉపయోగించుకుంటూ శాంతి భద్రతలను మరింత బలోపేతం చేస్తామని తెలిపారు.నూతనంగా చేరిన ఈ శునకాలతో నల్లగొండ జిల్లా పోలీసు విభాగం మరింత అప్రమత్తంగా, సమర్థవంతంగా సేవలు అందించేందుకు సిద్ధంగా ఉందని అధికారులు తెలిపారు. ప్రజలు కూడా పోలీసులకు సహకరించి అనుమానాస్పద విషయాలను వెంటనే సమీప పోలీసు అధికారులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ సీఐ రాము,అడ్మిన్ ఆర్.ఐ సంతోష్, ఆర్ఎస్ఐలు సాయిరాం,సంతోష్, శ్రావణి, అశోక్,హెడ్ కానిస్టేబుల్ కరుణాకర్ తదితరులు ఉన్నారు.

# మైనర్ బాలిక అదృశ్యం కేసు ఛేదించిన నార్సింగి పోలీసులు..ఇద్దరు అరెస్ట్



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి జోన్ నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో మైనర్ బాలిక అదృశ్యమైన ఘటనలో పోలీసులు వేగంగా స్పందించి ఆమెను సురక్షితంగా రక్షించారు. ఈ ఘటనకు సంబంధించి ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపరిచారు. వివరాలు ఇలా ఉన్నాయి, పుప్పాలగూడ లో అమ్మమ్మ వద్ద ఉంటూ చదువుకుంటున్న 16 ఏళ్ల బాలిక 2026 ఫిబ్రవరి 16 ఉదయం పాఠశాలకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. దీంతో 2026 ఫిబ్రవరి 17అర్ధరాత్రి సమయంలో ఆమె తల్లి ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తు చేపట్టిన నార్సింగి పోలీసులు 2026 ఫిబ్రవరి 18 ఉదయం చెంగిచెర్ల డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల వద్ద బాలికను గుర్తించి రక్షించారు. విచారణలో భాగంగా బాలికకు చార్మినార్ ప్రాంతంలో పరిచయమైన ఓ బాలుడు ఆమెను మదీనా ప్రాంతానికి పిలిపించి, తన స్నేహితులతో కలిసి చెంగిచెర్లకు తీసుకెళ్లినట్టు వెల్లడైంది. అక్కడ బెదిరింపులకు గురిచేసి ఆమెపై దాడి చేసినట్టు పోలీసులు తెలిపారు. ఈ ఘటనలో ఇమ్రాన్, మరో మైనర్ బాలుడిని పోలీసులు అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరుపరిచారు. మరో మైనర్ నిందితుడు పరారీలో ఉండగా అతడిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయి. నిందితుడు ఇమ్రాన్‌పై ఇప్పటికే దొంగతనం, దాడి తదితర కేసులు సహా మొత్తం 8 కేసులు నమోదై ఉన్నాయని, రైన్ బజార్ పోలీస్ స్టేషన్‌లో అతనిపై సస్పెక్ట్ షీట్ కొనసాగుతోందని పోలీసులు తెలిపారు. ఈ కేసులో బాధితురాలు, నిందితులు ఒకే వర్గానికి చెందిన వారని పోలీసులు వెల్లడించారు.

# ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం... ప్రజా పాలనకు లభించిన గౌరవం

-కాంగ్రెస్ నేతలు మున్సిపల్ చైర్ పర్సన్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన సామినేని సుజాత రామనాథం



మధిర :లోకల్ గైడ్ :మధిర : మధిర మున్సిపల్ చైర్ పర్సన్ గా సామినేని సుజాత రామనాథం,వైస్ చైర్మన్ గా కోనా ధని కుమార్,పాలకవర్గ సభ్యులు గురువారం పదవి బాధ్యతలు స్వీకరించారు.ఈ కార్యక్రమానికి వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నేతలు,మధిర పట్టణ ప్రముఖులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.ఈ సందర్భంగా కొలువుదీరిన నూతన పాలకవర్గాన్ని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు శాలువాలతొ సత్కరించి అభినందనలు తెలిపారు.అనంతరం పలువురు కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ,ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు.మధిర అభివృద్ధికి చైర్మన్,ప్రజాప్రతినిధులు కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ప్రజా పాలనకు లభించిన గౌరవమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి,తెలుగుదేశం పార్టీ ఖమ్మం జిల్లా కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మిరియాల వెంకటరమణ గుప్తా,బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చావా వేణు, కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి సూర్యదేవర కోటేశ్వరరావు,నిడమానూరు వంశీకృష్ణ,పారుపల్లి విజయ్,దుంప వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.21 వార్డుల్లో కాంగ్రెస్ కుటమి గెలుపు సంచలనంమధిర మున్సిపాలిటీలో 22 వార్డులకి ఈ నెల 11న జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ కూటమి 21 స్థానాల్లో గెలుపొంది సంచలనం నమోదు చేసింది.కాగా ఈనెల 16న జరిగిన చైర్మన్,వైస్ చైర్మన్ ఎన్నికలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సూచనలతో పాలకవర్గ సభ్యులు చైర్మన్ గా సామినేని సుజాత రామనాథం, వైస్ చైర్మన్ గా కోన ధని కుమార్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోక అదే రోజు సుజాత-ధని కుమార్, సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు.

# ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ అమలు: పోలీస్ కమిషనర్ సునీల్ దత్




ఖమ్మం :లోకల్ గైడ్ :ఫిబ్రవరి 25 నుండి మార్చి18 వరకు ఖమ్మం కమిషనరేట్ పరిధిలోని 66 పరీక్ష కేంద్రాలలో నిర్వహించే ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల సందర్భంగా అయా పరీక్ష కేంద్రాల వద్ద ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్యాక్ట్ -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, దర్నలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు ముసివేయాలని సూచించారు. పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు తో పాటు ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పకడ్బంది చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించనునట్లు తెలిపారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలున తీసుకోవడం జరుగుతుందని తెలిపారు

## ఛత్రపతి వీర శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా శుభాకాంక్షలు

-తెలిపిన కాంగ్రెస్ నాయకులు రాఘవరావు, ప్రీతం



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మిరియాల రాఘవరావు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మిరియాల ప్రీతం పాల్గొని శివాజీ మహారాజ్ భారతదేశ చరిత్రలో అజేయ వీరుడిగా, ప్రజాస్వామ్య పరిపాలనకు ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. స్వరాజ్య స్థాపనకు ఆయన చేసిన పోరాటం, ధైర్య సాహసాలు, పరిపాలనా దక్షత నేటి తరానికి స్ఫూర్తిదాయక మని అన్నారు. శివాజీ మహారాజ్ సమానత్వం, ధర్మ పరిరక్షణ, మహిళల గౌరవం వంటి విలువలను పాటిస్తూ ప్రజల కోసం పాలన సాగించిన మహానుభావుడని కొనియాడారు. మిరియాల రాఘవరావు మాట్లాడుతూ.. యువత శివాజీ మహారాజ్ ఆలోచనలను ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. దేశభక్తి, నీతి, న్యాయం వంటి విలువలను ఆచరిస్తే సమాజం బలపడుతుందని తెలిపారు.మిరియాల ప్రీతం మాట్లాడుతూ..శివాజీ మహారాజ్ చూపిన మార్గం నేటి యువతకు దిశానిర్దేశకమని, సమాజంలో ఐక్యత, సౌహార్ద వాతావరణం నెలకొల్పేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించి నట్లు తెలిపారు.

## ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు -ఘనంగా నిర్వహించిన..పల్లపు సురేందర్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): నల్లగండ్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పల్లపు సురేందర్ ఆధ్వర్యంలో స్వరాజ్య స్థాపకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి గ్రామ ప్రజలు, యువత, పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్లపు సురేందర్ మాట్లాడుతూ..శివాజీ మహారాజ్ హిందవ ధర్మ రక్షకుడు, అపార ధైర్యసాహసాల ప్రతీక అని పేర్కొన్నారు. ఆయన ధైర్యం, పరాక్రమం, దేశభక్తి ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని తెలిపారు. శివాజీ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధి కోసం కృషి చేయాలని, ముఖ్యంగా యువత దేశభక్తి, సేవాభావంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నల్లగండ్ల గ్రామ సభ్యులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మాదాపూర్‌లో ఘనంగా మహిళా చేనేత హస్తకళా మేళా ప్రారంభం

-ముఖ్య అతిథులుగా మిరియాల ప్రీతమ్, ఉత్తమ్ పద్మావతి




శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): మహిళా సాధికారతకు బాటలు వేయాలనే లక్ష్యంతో తెలంగాణ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్, సావిత్రిబాయి విమెన్ వెల్ఫేర్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో బెల్లం మాధవి నాయకత్వంలో మాదాపూర్‌లో మహిళా పారిశ్రామికవేత్తల చేనేత హస్తకళా ఉత్పత్తుల మేళా ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు మిరియాల ప్రీతమ్, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి విచ్చేసి మహిళా వ్యాపారవేత్తలను అభినందించారు. వారు మేళాలో ఏర్పాటు చేసిన ప్రతి స్టాల్‌ను సందర్శించి ఉత్పత్తులను పరిశీలించారు. మహిళలు స్వయం ఉపాధి దిశగా మరింత ముందుకు సాగాలని, ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వారం రోజుల పాటు కొనసాగిన ఈ మేళాలో సూపర్ నెట్, కోట, చందేరీ చీరలు, జ్యూట్ బ్యాగులు, అరటినార వస్త్రాలు, సిరిధాన్యాలు, వివిధ రకాల తినుబండారాలు, బొమ్మలు, ఎంబ్రాయిడరీ బ్లౌజులు, కార్పెట్లు తదితర ఉత్పత్తుల స్టాళ్లు ఏర్పాటు చేశారు. మహిళల స్వయం ఉపాధికి ఇది మంచి వేదికగా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాల భాగంగా కరవాది సాయి శరణ్య బృందం నిర్వహించిన కర్ణాటక సంగీత కచేరి, డాక్టర్ విహారిక సాయి శిష్యబృందం అందించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో శివరాం, విష్ణు, చలం, రామాంజనేయులు, కృష్ణ, నాగలక్ష్మి, త్రిలోచన్ తదితరులు పాల్గొన్నారు. మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం అందించే వేదికగా ఈ మేళా నిలుస్తుందని నిర్వాహకులు పేర్కొన్నారు.

## తెలుగు రేఖ మ్యారేజ్ బ్యూరోలో ప్రత్యేక సేవలు, లైఫ్ పార్ట్నర్ ఎంపికకు సమగ్ర సౌకర్యాలు

-గాదాగోని సాయిబాబా గౌడ్, -బుగ్గినేని రఘునాథ్ చౌదరి




శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): హైదరాబాద్ నగరంలోని జగదీశ్ గుట్ట ప్రాంతంలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న తెలుగు రేఖ మ్యారేజ్ బ్యూరో వివిధ వర్గాలకు చెందిన వధూవరుల కోసం ప్రత్యేక సేవలను అందిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కమ్మ, కాపు, రెడ్డి, వైశ్య, క్షత్రియ, మున్నూరు కాపు, పద్మశాలి, గౌడ్, ముదిరాజ్, యాదవ్ తదితర అనేక కులాలకు చెందిన వధూవరుల వివరాలు తమ వద్ద అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, డాక్టర్లు, వ్యాపార వర్గాలకు ప్రత్యేక ప్యాకేజీలు అందిస్తున్నామని తెలిపారు. అలాగే దేశీయ, విదేశీ (ఎన్ఆర్ఐ) సంబంధాలకు కూడా సేవలు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. మొదటి వివాహంతో పాటు రెండో వివాహ సంబంధాలు కూడా నిష్పక్షపాతంగా, గోప్యతతో కల్పించబడతాయని చెప్పారు. రిజిస్ట్రేషన్ ఫీజులు ఇలా ఉన్నాయి. చిన్న వ్యాపారులు, ఉద్యోగస్తులు- రూ.5,000/-, సాఫ్ట్‌వేర్, డాక్టర్లు, బిజినెస్ వర్గాలు-రూ.8,000/-, ఎన్ఆర్ఐ, విదేశీ సంబంధాలు- రూ.10,000/-, రెండో వివాహం కోసం-రూ.5,000/-, పెళ్లి కోసం నిజాయితీగా సంబంధాలు కోరుకునే వారు తమ పూర్తి వివరాలను సమర్పించి, సరైన జీవిత భాగస్వామిని ఎంపిక చేసుకోవచ్చని నిర్వాహకులు సూచించారు. గూగుల్, జస్ట్‌డయల్, ఇండియామార్ట్ వంటి ఆన్‌లైన్ వేదికలలో కూడా ఈ సంస్థ సేవలు అందుబాటు లో ఉన్నాయని తెలిపారు. నిర్వాహకులు: గాదిగోసి సాయిబాబా గౌడ్-సెల్: 8074483267, బుగ్గినేని రమునాథ్ చౌదరి-సెల్: 6304803906. మా చిరునామా:36-168, దేవమ్మ బస్తీ, జగదీశ్ గుట్ట, హైదరాబాద్ -500037, వెబ్‌సైట్: ఓఓఓ.వశ్రీబస్త్రబతీవనెష్ట్రుఝిఖతీతీఋస్త్రవఎబతీఝబ.ఱఅ ప్రభుత్వ ఉద్యోగాలు, సాఫ్ట్వేర్, ఎన్ఆర్ఐ వర్గాలతో పాటు ఇతర వర్గాల వారికి మొదటి, రెండవ వివాహ సంబంధాలు విశ్వసనీయంగా కల్పించబడతాయని నిర్వాహకులు పేర్కొన్నారు.

## చందానగర్ డివిజన్ అభివృద్ధి కోసం సేవా దృక్పథంతో

-ప్రజాసేవ చేసేందుకు ముందుకు వస్తున్న..ట్రస్ట్ డైరెక్టర్ మిరియాల ప్రీతం




శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని చందానగర్ డివిజన్ ను అభివృద్ధి లక్ష్యంగా ప్రజలకు నిస్వార్థ సేవ చేయాలనే సంకల్పంతో స్థానిక బిల్డర్, సేవా దృక్పథం కలిగిన కాంగ్రెస్ యూత్ నాయకుడు మిరియాల ప్రీతం చందానగర్ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థిగా ప్రజల ముందుకు వస్తున్నారు. ఈ ప్రాంత అభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణ, కాలనీలలో రోడ్లు, డ్రైనేజ్ సమస్యల పరిష్కారం, తాగునీటి సరఫరా మెరుగుదల, పారిశుధ్య నిర్వహణ, వీధి దీపాల ఏర్పాటు వంటి అంశాలను ప్రధాన లక్ష్యాలుగా తీసుకొని ముందుకు సాగుతానని యూత్ నాయకుడు, మిరియాల ట్రస్ట్ డైరెక్టర్ మిరియాల ప్రీతం తెలిపారు. ముఖ్యంగా యువతకు ఉపాధి అవకాశాలు, మహిళల స్వయం ఉపాధి సంఘాలకు ప్రోత్సాహం, వృద్ధులకు సంక్షేమ పథకాల అమలు, ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ చేరేలా కృషి చేయడం తన ప్రాధాన్యతగా ఉంటుందని వెల్లడించారు. ఇప్పటికే అనేక సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ, శేరిలింగంపల్లి నియోజకవర్గంలో దోమల నియంత్రణ కోసం మిరియాల ట్రస్ట్ ఆధ్వర్యంలో దోమల మందు పిచికారి చేయడం, పేదలకు ఆహార పంపిణీ, విద్యార్థులకు ఆర్థికంగా విద్యా సహాయం, వైద్య శిబిరాల, వినాయక్ చవితి సందర్భంగా అన్నదానం గురించి కొన్ని క్వింటాళ్లు బియ్యం బస్తాల సహాయం వంటి కార్యక్రమాలు చేపట్టిన అనుభవం తనకు ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని, సమయానికి స్పందించే ప్రజా ప్రతినిధిగా ఉండాలని సంకల్పంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. చందానగర్ డివిజన్‌ను ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దేందుకు అందరి సహకారం అవసరమని, రాబోయే ఎన్నికలలో తనకు ఆశీర్వాదం అందించాలని మిరియాల ప్రీతం ప్రజలను వినమ్రంగా కోరుతున్నారు. "ప్రజలే నా బలం..అభివృద్ధే నా లక్ష్యం" అనే నినాదంతో ప్రజాసేవకు అంకితభావంతో ముందుకు సాగుతానని ఆయన స్పష్టం చేశారు.

## వీరత్వానికి ప్రతీక ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ -జయంతి వేడుకలు..రాగం దేవేందర్ యాదవ్



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): భారత జాతి గర్వించుకునే మహానుభావుడు, మరాఠా సామ్రాజ్య స్థాపకుడు చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా తెల్లాపూర్ డివిజన్‌లో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భారత రాష్ట్ర సమితి నాయకులు శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఆయన దేశభక్తి, పరాక్రమం, పరిపాలనా దక్షతను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) తెల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు రాగం దేవేందర్ యాదవ్ మాట్లాడుతూ..శివాజీ మహారాజ్ భారతదేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన మహా యోధుడని అన్నారు. విదేశీ ఆక్రమణలకు ధైర్యంగా ఎదురొడ్డి స్వరాజ్య స్థాపన కోసం పోరాడిన మహానాయకుడిగా శివాజీ చరిత్రలో నిలిచిపోయార ని పేర్కొన్నారు. ధర్మ పరిరక్షణ, ప్రజల సంక్షేమం, న్యాయపాలన వంటి అంశాలలో శివాజీ చూపిన దారిని నేటి తరాలు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. శివాజీ మహారాజ్ సాహసం, వ్యూహాత్మక చాతుర్యం, ప్రజల పట్ల కరుణ గుణాలు నేటి యువతకు స్ఫూర్తినిస్తాయని తెలిపారు. దేశభక్తి, స్వాభిమాన భావాలు ప్రతి భారతీయుడిలో నాటిన మహానేతగా శివాజీ మహారాజ్ చిరస్మరణీయుడని కొనియాడారు. చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి శుభాకాంక్షలు తెలియజేసు కున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొని శివాజీ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు.

## రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు

-తెలిపిన..మారబోయిన రవి యాదవ్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ వెస్ట్ జోన్ స్టాఫ్ రిపోర్టర్ కృష్ణ): గ్రేటర్ హైదరాబాద్ బిఆర్ఎస్ మాజీ యూత్ వైస్ ప్రెసిడెంట్, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఉమ్మడి మూడు డివిజన్ల ఇంచార్జ్ మారబోయిన రవి యాదవ్ రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పవిత్ర రంజాన్ మాసం సమాజంలో సామరస్యాన్ని, సంతోషాన్ని, సౌభ్రాతృత్వాన్ని మరింతగా పెంపొందించాలని ఆకాంక్షించారు ఉపవాస దీక్షల ద్వారా మనస్సు, మనోబలం, సహనం పెంపొందుతాయని, పేదల పట్ల దయ, సేవా భావం పెరగడానికి ఈ పవిత్ర మాసం మార్గదర్శకమవుతుందని పేర్కొన్నారు. ప్రతి ఇంటా శాంతి, సౌఖ్యం నెలకొనాలని, రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆయన ప్రార్థించారు. రంజాన్ మాసం స్ఫూర్తితో పరస్పర గౌరవం, ఐక్యతతో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.

## గీతంలో శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): హైదరాబాదు లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాల యంలో గురువారం (ఫిబ్రవరి 19న) ఛత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి సందర్భంగా, ప్రాంగణంలో నెలకొని ఉన్న ఆయన విగ్రహానికి ఘన నివాళులు అర్పించారు. శివాజీ శాశ్వత వారసత్వాన్ని ప్రతిబింబించేలా సాగిన ఈ వేడుకలలో, ఆయనను భారతదేశపు గొప్ప యోధ రాజులు, దార్శనిక పాలకులలో ఒకరిగా గుర్తుచేసుకున్నారు. సైనిక నాయకత్వం మాత్రమే కాకుండా, ఆదర్శప్రాయమైన పరిపాలన, న్యాయం పట్ల నిబద్ధత, అన్ని వర్గాల పట్ల గౌరవానికి కూడా ఆయన ప్రసిద్ధి చెందారని కొనియాడారు. గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డి.ఎస్.రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మతో కలిసి మరాఠా నాయకుడికి పుష్పగుచ్ఛాలు అర్పించారు. వివిధ విభాగాధిపతులు,అధ్యాపకులు,విద్యార్థులు, సిబ్బంది కూడా ఈ సంస్మరణ కార్యక్రమంలో పాల్గొని, శివాజీ మహారాజ్ ధైర్యం, సుపరిపాలన, సామాజిక సామరస్యం యొక్క ఆదర్శాలను పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా ఒక అధ్యాపకుడు, ఒక భద్రతాధికారి, ఒక విద్యార్థి ప్రతినిధి శివాజీ యొక్క అద్భుత విజయాలు, చారిత్రక సంఘటనలను వివరించారు. ముఖ్యంగా, శివాజీ మహారాజ్ వంశంతో ముడిపడి ఉందని నమ్ముతున్న మరాఠీ కుటుంబానికి చెందిన విద్యార్థి వక్త, ఆయన స్ఫూర్తిదాయక మైన జీవితం, విలువలపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. సమకాలీన సమాజంలో శివాజీ మహారాజ్ విలువల ఔచిత్యాన్ని విద్యార్థి లైఫ్ మేనేజర్, ఈ కార్యక్రమ సమన్వయకర్త ఫిజా అహ్మద్ వివరించారు. భారతదేశం అంతటా, అంతకు మించి తరాలకు స్ఫూర్తినిస్తూనే ఉన్న శివాజీ మహారాజ్ రూపొందించిన నాయకత్వం, సమగ్రత, ఐక్యత యొక్క ఆదర్శాలను నిలబెట్టడానికి పునరుద్ధరించిన ప్రతిజ్ఞతో వేడుక ముగిసింది.

## గీతంలో ప్రయోగాల రూపకల్పనపై కార్యశాల



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): జేఎంపీ సాఫ్ట్ వేర్ ను ఉపయోగించి ప్రయోగాల రూపకల్పన (డీవోఈ), గణాంక ఆప్టిమైజేషన్' అనే అంశంపై గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీలో గురువారం ఒకరోజు కార్యశాలను నిర్వహించారు. 'డిజైన్ ద్వారా నాణ్యత (క్యూబీడీ): ఫార్మాస్యూటికల్ పరిశోధనలో ప్రయోగాల రూపకల్పనను సమగ్రపరచడం' అనే అంశంపై రెండు రోజుల పాటు (ఫిబ్రవరి 20-21) నిర్వహించిన సదస్సుకు సన్నాహకంగా దీనిని ఏర్పాటు చేశారు. జేఎంపీ సాంకేతికతను ఉపయోగించి ఫార్మాస్యూటికల్ పరిశోధనలో డీవోఈ, గణాంక ఆప్టిమైజేషన్ టెక్నిక్ లను వర్తింపజేయడంపై ఆచరణాత్మక విధానాలపై కార్యశాల దృష్టి సారించింది. ప్రత్యక్ష ప్రదర్శనలు, కేస్ స్టడీల ద్వారా ప్రయోగాత్మక రూపకల్పన, డేటా విశ్లేషణ, సాక్ష్యం ఆధారిత నిర్ణయం తీసుకోవడంలో పాల్గొన్నవారు లోతైన అవగాహనను ఏర్పరచుకున్నారు. జేఎంపీ అకడమిక్-ఇండియా అధిపతి మురళీధరన్ ఆనందమూర్తి ఈ కార్యశాలలో ప్రధాన వక్తగా పాల్గొన్నారు. బలమైన ఔషధ పరిశోధన కోసం సమర్థవంత మైన, క్రమబద్ధమైన ప్రయోగాలను నొక్కి చెప్పే స్క్రీనింగ్, ఆప్టిమైజేషన్ డిజైన్లు, ఫార్ములేషన్, మిక్స్ చర్ డిజైన్లు, కస్టమ్ డిజైన్ స్ట్రాటజీలు, క్యూబీడీ సూత్రాలు వంటి కీలక భావనలను ఆయన పరిచయం చేశారు. స్కూల్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్ ప్రారంభోప న్యాసం చేయగా, డాక్టర్ పవన్ కుమార్ చింతమనేని తన స్వాగత ప్రసంగంలో వర్క్ షాపు లక్ష్యాలను వివరించారు. డాక్టర్ పూజా మిట్టల్ వందన సమర్పణ చేయగా, ఇందులో పాల్గొన్న వారందరికీ ప్రశంసా పత్రాలను అందజేయడంతో ఈ కార్యశాల విజయవంతంగా ముగిసింది.

## శూర్ వీర్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేద్దాం..!

– గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జివిఎస్ రవీందర్ నాయక్

– ఢిల్లీలో నిర్వహించే జయంతి వేడుకలకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించిన మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్



మహబూబ్ నగర్ ఫిబ్రవరి 19 (లోకల్ గైడ్ ప్రతినిధి జీ.వి గౌడ్)శూర్ వీర్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేద్దామని గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జివిఎస్ రవీందర్ నాయక్ అన్నారు. గురువారం మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి డాక్టర్ వి.శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్ ను లంబాడ హక్కుల పోరాట సమితి నాయకులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి గిరిజనులు పెద్ద ఎత్తున హాజరుకావాలని అన్నారు. సేవాలాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి 15వ తేదీని సెలవుదినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. సేవాలాల్ మహారాజ్ ప్రతిమను పార్లమెంట్ సెంట్రల్ హాల్లో పెట్టాలన్నారు. బంజారా గిరిజనులు మాట్లాడే గోర్ బోలి భాషను భారత రాజ్యాంగంలోని ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చాలన్నారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలలో ఉన్న ఎస్సీ బీసీ, ఎస్టీ, డి.ఎన్టి మరియు వి.జె.ఎన్టిలో బంజారాలను ఎస్టీ జాబితాలో చేర్చాలన్నారు. అలాగే లక్కీ షా బంజారా ఫోటోను పార్లమెంట్ సెంట్రల్ హాల్లో ప్రతిష్ఠించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు రమేష్ నాయక్, ప్రతాప్ నాయక్ కిషన్ పవర్,రాము నాయక్,మోహన్ నాయక్, నరేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# క్వాంటిటేటివ్ మెథడ్స్ మాత్రమే భవిష్యత్తు తరాలకు ఉపాధి.

మిర్యాలగూడ ఫిబ్రవరి 19 (లోకల్ గైడ్ తెలంగాణ )కేఎన్ఎమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పీఎం ఉషా వారి ఆధ్వర్యంలో అర్థశాస్త్ర విభాగం నిర్వహిస్తున్న మూడు రోజుల జాతీయ వర్క్ షాప్ ఘనంగా ప్రారంభమైంది. ఈ వర్క్ షాప్ కు ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ డైరెక్టర్ అయినటువంటి ప్రొఫెసర్ టిఎల్ఎన్ స్వామి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు, అదేవిధంగా సెంటర్ ఫర్ ఎకనామిక్స్ అండ్ సోషల్ స్టడీస్ విసిటింగ్ ప్రొఫెసర్ ఎస్ ఇంద్రకాంత్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమం అర్థశాస్త్రం డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి అయినా డాక్టర్ గుమ్మడి నరేష్ సాధ్యంలో నిర్వహించడం జరుగుతుంది. ఈ సమావేశానికి కళాశాల ప్రిన్సిపల్ భీమార్జునారెడ్డి అధ్యక్షత వహించగా కళాశాల సిపిడిసి మెంబర్ బండా రాఘవ రెడ్డి కళాశాల మాజీ ప్రిన్సిపల్ ప్రభాకర్ రావు ప్రారంభ ఉపన్యాసం చేశారు. ముఖ్య అతిథి అయిన ప్రొఫెసర్ టి





ఎల్ ఎన్ స్వామి మాట్లాడుతూ ఏ శాస్త్రమైనా ముఖ్యంగా అర్థశాస్త్రం క్వాంటిటేటివ్ టెక్నిక్స్ అనేది లేకుండా వట్టి తీరి క్లాసులతో ఎక్కువ కాలం మనుగడలో కొనసాగలేదు ప్రస్తుతం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యోగంలో ప్రభుత్వ డేటా నిర్వహణ సందర్భాలలో ప్రతి అధ్యాపకుడు తప్పనిసరిగా క్వాంటిటీటివ్ మెథడ్స్ పైన స్పష్టమైన నాలెడ్జిని కలిగి ఉండాలి అని ఈ సందర్భంలో తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ ఇంద్రకాంత్ మాట్లాడుతూ అధ్యాపకులు ముఖ్యంగా ఆర్ట్స్ విభాగానికి సంబంధించిన విద్యార్థులు క్వాంటిటీ టు మెథడ్స్ అయినా మ్యాథమెటిక్స్ అయినా స్టాటిస్టిక్స్ అయినా చాలా భయాందోళనలో ఉంటారని ఆ సబ్జెక్టుల పైన భయాందోళనలు తొలగించడమే ఉపాధ్యాయుల కర్తవ్యం అని తెలియజేశారు. ఈ సందర్భంగా వర్క్ షాప్ నిర్వహణ డైరెక్టర్ అయినటువంటి డాక్టర్ గుమ్మడి నరేష్ మాట్లాడుతూ ఈ వర్క్ షాప్ నిర్వహణ ముఖ్య ఉద్దేశం అధ్యాపకులను క్వాంటిటీటివ్ మెథడ్స్ పట్ల ట్రైనింగ్ నిర్వహించినట్లయితే వారి ఎఫెక్టివ్ గా టీచింగ్ చేయడానికి విద్యార్థులకు సులభంగా క్వాంటిటీటివ్ మెథడ్స్కు సంబంధించిన పాఠాలు బోధించడానికి సులభతరం అవుతుందని అలాగే ప్రముఖ రీసెర్చ్ పరిశోధనా సంస్థలు నిర్వహించే ప్రతిష్టాత్మకమైన వర్క్ షాప్ లను కేఎన్ఎమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల గ్రామీణ వాతావరణం లో ఉండి కూడా అద్భుతమైనటువంటి పనితీరుతో అధ్యాపకులకు ఇటువంటి శిక్షణా తరగతులను నిర్వహిస్తుంది ఈ వర్క్ షాప్ నిర్వహణకు పూర్తి సహాయ సహకారాలు అందించిన కళాశాల ప్రిన్సిపాల్ కి ధన్యవాదాలు తెలియజేశారు.అలాగే ఈ వర్క్ షాప్ కు ఆర్థిక సహకారాన్ని అందిస్తున్న పీఎం ఉష రూసా స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ అయినటువంటి సౌందర్య జోసెఫ్ మేడంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు అలాగే ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ పురుషోత్తం గారికి హృదయపూర్వకమైన కృతజ్ఞతలు తెలియజేశారు. ఏఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తలపెట్టే రీసెర్చ్ పరిశోధనా కార్యక్రమాలకు తన గురువుగారైనటువంటి ప్రొఫెసర్ ఇంద్రకాంత్ సహాయ సహకారాల ద్వారానే ఇటువంటి కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని భవిష్యత్తులో కూడా కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో మరిన్ని పరిశోధనా కార్యక్రమాలు నిర్వహిస్తానని తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ భీమార్జున్ రెడ్డి మాట్లాడుతూ అర్థశాస్త్రంలో క్వాంటిటేటివ్ టెక్నిక్స్ యొక్క ప్రాధాన్యత చాలా ఎక్కువగా ఉంటుంది కాబట్టి అధ్యాపకులు శిక్షణ నిర్వహించుకున్నట్లయితే విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన కొనసాగించడానికి వీలు పడుతుంది కాబట్టి ఈ వర్క్ షాప్ ను నిర్వహిస్తున్న అర్థశాస్త్ర విభాగం ప్రొఫెసర్ డాక్టర్ గుమ్మడి నరేష్ సార్ ను అభినందిస్తున్నానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిపిడిసి మెంబర్ అయినటువంటి బండా రాఘవ రెడ్డి మాట్లాడుతూ కేఎన్ఎం ప్రభుత్వ కళాశాలకు కావలసిన ఇన్ఫ్రాస్ట్రక్చర్ సౌకర్యాలను అందించడానికి ఈ పట్టణ పుర ప్రముఖుడిగా తన బాధ్యత నిర్వహిస్తున్నానని కళాశాలలో అర్థశాస్త్ర విభాగం ప్రొఫెసర్ డాక్టర్ గుమ్మడి నరేష్ ఇది రెండవ కార్యక్రమంగా నిర్వహించడం కళాశాల యొక్క పరిశోధనా కార్యక్రమాల మెరుగుదలకు గీటురాయి అని ఈ సందర్భంగా డాక్టర్ గుమ్మడి నరేష్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల పూర్వ ప్రిన్సిపల్ ప్రభాకర్ రావు మాట్లాడుతూ కేఎన్ఎం ప్రభుత్వ కళాశాల చాలా ముందు చూపుతో రాష్ట్రంలో ఉన్న ఇతర కళాశాలలకు దీటుగా పరిశోధన కార్యక్రమాలను భుజంగా వేసుకొని ముందుకు వెళుతుందని ఇందుకు తన డిపార్ట్మెంట్ కి సంబంధించిన గుమ్మడి నరేష్ అర్థశాస్త్ర విభాగాన్ని కేఎన్ఎం కళాశాల పరిశోధక విధానాన్నిఅభివృద్ధి చేస్తున్నందుకుగాను అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలో నుండి వివిధ ప్రాంతాల నుండి అర్థశాస్త్ర మేధావులు అధ్యాపకులు ఇతర రాష్ట్రాల అధ్యాపకులు కూడా పాల్గొన్నారు.

## యువత సామాజిక సేవా కార్యక్రమాలు చేసేందుకు ముందుకు రావాలి..!

– చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా హిందూ వాహిని ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

– కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల సబ్ ఇన్స్పెక్టర్ శేఖర్ రెడ్డి



మహబూబ్ నగర్ ఫిబ్రవరి 19 (లోకల్ గైడ్ ప్రతినిధి జీ.వి గౌడ్) హిందూ సామ్రాట్ శ్రీ ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా మహబూబ్నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండల కేంద్రం లో హిందూవాహిని ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.రెడ్ క్రాస్ సొసైటీ పాలమూరు వారు క్యాంప్ ఏర్పాట్లు చూశారు.రక్తదాన శిభిరాన్ని స్థానిక ూ× శేఖర్ రెడ్డి. మాజీ ఎంపీపీ శాంతి రంగ్య శివాజీ



యూవత తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై శేఖర్ రెడ్డి మాట్లాడుతూ భక్తి శ్రద్దలతో మన కార్యక్రమం చేసుకోవాలని, యూవత ఇంకా మరిన్ని సేవకార్యక్రమాలు సమాజానికి ఉపయోగపడే విధంగా నిర్వహించాలన్నారు. అనంతరం మండల నాయకులు కురువ కృష్ణ మాట్లాడుతూ శివాజీ స్పూర్తితో యూవత గత 4 సంవత్సరాలనుండి అనేక సేవకార్యక్రమాల్లో పాల్గొంటున్నందుకు ఈ రక్తదాన శిభిరం లో పాల్గొన్న 40 మంది యూవత..ప్రాణదాతలు అయ్యారని,అందరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.ఈ కార్యక్రమం లో బీజేపీ సర్పంచ్ కుమ్మరి వెంకట్ రెడ్డి పల్లి గ్రామ సర్పంచ్ కుమ్మరి రామకృష్ణ,కమతం మమత ప్రదీప్ కుమార్ రెడ్డి, మహమ్మాదాబాద్ ఉప సర్పంచ్ పవన్ కుమార్, నాయకులు శాంతి రంగ్య ,ముస నరసింహ,పవన్, వేణు,హరి,మల్లేష్,చెన్నయ్య యాదవ్,రాములు,గుళ్ల ఆంజనేయులు,తిరుపతి, వినయ్,అనిల్,మోహన్ చారి,రాఘవేందర్,ఆంజనేయులు,చంద్రశేఖర్,కుర్వ రామ్, ఈశ్వర్,మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.అనంతరం శివాజీ శోభయాత్ర మహమ్మాదాబాద్ మండల కేంద్రం లో నిర్వహించారు.

## హఫీజ్‌పేట్ సాయినగర్‌లో ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

–ముఖ్య అతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ నాయకుడు..బాలింగ్ గౌతమ్ గౌడ్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని సాయినగర్ లో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బాలింగ్ గౌతమ్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై, శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జెండా ఆవిష్కరణ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలింగ్ గౌతమ్ గౌడ్ మాట్లాడుతూ..హిందూ ధర్మ పరిరక్షణ కోసం శివాజీ మహారాజ్ చేసిన కృషి అనన్యసామాన్యమని కొనియాడారు. మొఘల్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాడి "హిందవి స్వరాజ్యం" స్థాపించిన మహావీరుడని పేర్కొన్నారు. స్వరాజ్యంలో మహిళలతో పాటు శత్రు రాజ్యాల స్త్రీలను కూడా తన తోబుట్టువులుగా గౌరవించిన మహోన్నత వ్యక్తిత్వం ఆయనదని తెలిపారు. నేటి తరానికి శివాజీ మహారాజ్ జీవితం గొప్ప స్పూర్తి అని, ఆయన ధైర్యసాహసాలు ధర్మం కోసం పోరాడే తత్వం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని గౌతమ్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో రంజిత్ నాయి, కృష్ణ ముదిరాజ్, శంకర్ రెడ్డి, శ్రీధర్ గౌడ్, శ్రీహరి, మల్లేష్, రాందేవ్, యేగేష్, అజయ్, కాలనీ వాసులు, యువత, తదితరులు పాల్గొన్నారు.

## అశ్వారావుపేటలో ఎంపీ రామ సహాయం జన్మదిన వేడుకలు

అశ్వారావుపేట, లోకల్ గైడ్ : స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఖమ్మం పార్లమెంట్ పరిధిలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి మౌలిక సదుపాయాల మెరుగుదల ప్రజల సమస్యల పరిష్కారంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని పేర్కొన్నారు.ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునే విధంగా పార్లమెంట్‌లో బలంగా స్వరం వినిపిస్తూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న మంచి నాయకుడిగా రఘురాం రెడ్డి ముందు వరుసలో ఉన్నారని తెలిపారు. ఆయురారోగ్యాలతో ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బత్తాయి సాగులో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తా.

రాష్ట్ర ఉద్యాన శాఖ డైరెక్టర్ యాస్మిన్ భాష.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఫిబ్రవరి 19. ( లోకల్ గైడ్) బత్తాయి సాగులో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని రాష్ట్ర ఉద్యాన శాఖ డైరెక్టర్ యాస్మిన్ భాష అన్నారు .బత్తాయి రైతుల తో రైతు ఉత్పాదక సంస్థ ఏర్పాటు ద్వారా వారికి లాభం చేకూర్చేందుకు ఉద్దేశించి గురువారం కొండమల్లేపల్లి ఉద్యాన పరిశోధన కేంద్రంలో బత్తాయి రైతులతో ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో పాల్గొనే నిమిత్తం జిల్లాకు వచ్చిన ఆమె గుర్రంపోడు మండలం, బ్రాహ్మణగూడెం లో బత్తాయి రైతు శ్రీనివాస యాదవ్ జీవ ఎరువులను వినియోగించి అధిక దిగుబడులను సాధిస్తున్నారని తెలుసుకొనిజిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ తో కలిసి రైతు శ్రీనివాస యాదవ్ బత్తాయి తోటను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ,నల్గొండ జిల్లా బత్తాయి సాగుకు ప్రసిద్ధి అని, అయితే వివిధ కారణాల వల్ల ఇటీవల కాలంలో జిల్లాలో బత్తాయి సాగు పూర్తిగా తగ్గిపోయిందని, రైతులు పడుతున్న ఇబ్బందులను క్షేత్రస్థాయిలో తెలుసుకొని వారి



సమస్యలను పరిష్కరించేందుకు, అలాగే నాబార్డు సహకారంతో రైతు ఉత్పాదక సంస్థల ను ఏర్పాటు చేసి రైతులకు మేలు చేసేందుకు , అధిక లాభాలు పొందేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. బత్తాయిలో జీవ ఎరువులు వాడడం వల్ల లాభాలు పెరిగే అవకాశం ఉందని శ్రీనివాస్ యాదవ్ బత్తాయి క్షేత్రాన్ని పరిశీలించిన తర్వాత అర్థమైందని, అందువల్ల రైతులు బత్తాయి సాగులో సేంద్రియ ఎరువులకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. కాగా రైతు శ్రీనివాస యాదవ్ తన 8 ఎకరాల పొలంలో జీవ ఎరువులను ఉపయోగించి బత్తాయి సాగు చేస్తు లాభాలు ఆర్జిస్తున్నారు.ఈ సందర్భంగా వర్మి కంపోస్టు, జీవ ఎరువులు, పురుగులను నియంత్రించే మందులను వీరు పరిశీలించారు.ప్రొఫెసర్ ఆరిఫ్ ఖాన్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి సుభాషిని, ఉద్యాన అధికారి అనంతరెడ్డి తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ఉద్యాన రైతులు ఉద్యాన శాఖ సంచాలకులు యాస్మిన్ భాష, జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ లకు బత్తాయి ,జామ, వాటర్ ఆపిల్ వంటి ఉద్యాన ఫలాలను బహూకరించారు.

## సొంత కార్చులతో విధి లైటు ఏర్పాటు చేసిన నిర్ధవెల్లి ఉపా సర్పంచ్ సాపురా ఆమెర్



లోకల్ గైడ్ కేశంపేట :కేశంపేట మండల పరిధిలోని నిర్ధవెల్లి గ్రామంలో నాల్గవా వార్డు లో గ్రామ ఉపా సర్పంచ్ సా పూర ఆమెర్ తన సొంత కార్చులతో విధి లైట్లను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఉపా సర్పంచ్ సా పూర ఆమెర్ మాట్లాడుతూ రాత్రి సమయంలో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నరాని వారి ఇభాంధులను దూరం చేయాలనే సంకల్పంతో తాను సొంత కార్చులతో వేయించినట్లు తెలిపారు.వారికి గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమలో వార్డ్ సభ్యులు చంద్రయ్య నాయకులు బద్రుదిన్ హుసైన్.శిరాజుద్దీన్ నజీరుద్దీన్.అజహర్ షాభోదిన్.నరసింహ చారి.గయాజ్ పంచాయతీ సిభంది బత్తుల శేఖర్ జంగైయ్య తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ధర్మ పరిరక్షకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్

ఎలికట్ట గ్రామంలో ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి



లోకల్ గైడ్ షాద్ నగర్:ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఎలికట్ట గ్రామంలో కటిక రమేష్ ఆధ్వర్యంలో శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.మరియు ఆయన తో పాటు బీజేపీ రాష్ట్ర యువ నాయకులు వంశీ కృష్ణ,శ్రీనివాస్ చారి,బాల్ రాజ్,సుధాకర్,లు పాల్గొన్నారుపాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహారాజ్ లేకుంటే ఈ రోజు హిందూ ధర్మం బతికి ఉండేది కాదేమో సందేహం కలుగుతుందని,,ఆ మహనీయుడి పోరాట ప్రతిమనే, శుక్రవారం ధర్మం బ్రతికిందని,, ఈ దేశంలో హిందూ దేవాలయాల ధ్వంసం,, హిందువులపైన దాడులు హిందూ అమ్మాయిల మాన ప్రాణాలకు రక్షణ లేని 1630 లో మొగలుల వెన్నులో వణుకు పుట్టించిన వీరుడు శివాజీ మహారాజ్‌తన యుద్ధ నైపుణ్యం తో గెరిల్లా దళాలు ఏర్పాటు చేసి ,హిందువులను సంఘటితం చేస్తూ సనాతన ధర్మానికి రక్షణ గా నిలబడ్డాడు ఛత్రపతి శివాజీ మహారాజ్‌తన తల్లి ఛత్రపతి శివాజీ నీ చిన్నతనం నుంచే తల్లి పాలతో పాటు ఉగ్గుపాలు పోసి దేశానికి ధర్మానికి రాజ్యానికి రక్షణగా ఒక యోధుని తయారు చేసిందని నేటి తరం తల్లులు కూడా పిల్లలను అదే విధంగా పెంచాలనినేటి యువతరం ఛత్రపతి శివాజీ మహారాజ్ నీ ఆదర్శంగా తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో ఎలికట్ట గ్రామ యువకులు శివాజీ మహారాజ్ కి నివాళి అర్పించి బైక్ ర్యాలీ నిర్వహించారు కార్యక్రమంలో గ్రామస్థులు సంజీవ యాదవ్, అచ్చగారి యాదయ్య, మల్లేష్ పూజారి, ఎంకనోళ్ల వెంకటేష్, కృపత్ రెడ్డి,,నక్క సురేష్, ఆర్ల మహేష్,మల్లేష్,రామస్వామి,జి యాదయ్య,,అంబటి శేఖర్,పురుగుల సురేష్,మంగలి శ్రీశైలం,బద్దుల లక్షయ్,ఆర్ల శ్రీశైలం, నక్క మదన్,కనుకుర్తి బాబు,ఆర్ల శ్రీధర్, శరణ్, కుంటి మహేష్,బోయినపల్లి సురేష్,గున్న సన్నీ, గుల్లి శివ ,నక్క అజయ్,, తదితరులు పాల్గొన్నారు.

## మీ అభిమానంతో గెలిచా ...సమస్యలు పరిష్కరిస్తా కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ భీమయ్య



నారాయణపేట ఫిబ్రవరి 19:లోకల్ గైడ్:వార్డు ప్రజల అభిమానంతో గెలిచానని మీ సమస్యలు మీ వెంట ఉండి పరిష్కరిస్తానని నారాయణపేట మున్సిపాలి టీ 3వ వార్డు కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ భీమయ్య అన్నారు.గురువారం వార్డు మహిళలు నారాయణమ్మను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ మీ అభిమానం ఇలాగే ఉంటే ప్రతి ఒక్కరి సమస్యను పరిష్కరించి మీ ఆధార అభిమానాన్ని సంపాదించు కుంటానని అన్నారు. వార్డు ప్రజలు నాపై నమ్మకం ఉంచి నన్ను గెలిపించినందుకు వార్డులోని ప్రతి సమస్యను పరిష్కరించేందుకు ప్రత్యేకం గా కృషి చేస్తానని ఆమె అన్నారు గతంలో కౌన్సిలర్ గా గెలుపొందిన తర్వాత రెండవ వార్డును అన్ని విధా లుగా అభివృద్ధి చేశానని అన్నారు అదే రెండవ వార్డ్ ప్రజలు మూడో వార్డు ప్రజలకు కాకర్ల నారాయణ మ్మ మీ వార్డులో కౌన్సిలర్ గా గెలుపొందితే మా రెండోవాడు అభివృద్ధి ఎంత చెందిందో అదేవిధంగా మూడవ వాటిని కూడా అంతకంటే అభివృద్ధి చేసి చూపిస్తానని ఆమె వార్డు ప్రజలకు హామీ ఇచ్చారు. వాటిలో నిరుపేదలకు కూడా సురేష్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వ ర్యంలో ఆర్థిక సాయం లేక వారికి సహాయ సహకారాలు నా తరపున ఎప్పుడూ ఉంటా యని తెలిపారు. ఈ కార్య క్రమంలో మూడవ వార్డు ప్రజ లు మహిళలు పాల్గొన్నారు

## పది తరగతి అంతర్గత మార్కులు నమోదు పరిశీలన



నారాయణపేట ఫిబ్రవరి 19:లోకల్ గైడ్: మార్చిలో పదో తరగతి పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో అంతర్గత మార్కుల నమోదు పరిశీలన బృందం జిల్లా కేంద్రంలోని శ్రీ సాయి స్కూల్ విద్యార్థుల అంతర్గత మార్కులను అధికారులు పరిశీలన చేశారు.విద్యార్థుల సామర్థ్యం ఆధారంగా తెలుగు ,హిందీ ,ఆంగ్లము , గణిత శాస్త్రము , భౌతిక శాస్త్రము, రసాయన శాస్త్రం ,సాంఘిక శాస్త్రము ప్రతి సబ్జెక్టులో 20 మార్కుల నమోదు పరిశీలన చేయ డం జరిగిందని అంతర్గత మార్కుల నమోదు పరిశీలన బృందం భారతి,భాను ప్రకాష్,మోహన్, లక్ష్మణ్ తదితరులు తెలిపారు.ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలలో విద్యార్థుల యొక్క సామ ర్థ్యాలను అంచనా వేసేందు కు క్షేత్రస్థాయి పరిశీలన బృందాలను విద్యాశాఖ ఏర్పాటు చేయడం జరి గిందనీ అన్నారు. ఈ కార్య క్రమంలో శ్రీ సాయి స్కూల్ ప్రిన్సిపాల్ బాలప్ప,అమీనా హెచ్.నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## అసలు వదిలి కొసరు పట్టుకుంటున్న ఎక్సైజ్ అధికారులు

మాగనూర్ లో బెల్టు షాపు లు అధికారులకు కనిపించవా..?

బెల్టు షాపులకు మద్యం డోర్ డెలివరీ చేస్తున్నా కళ్ళు మూసుకున్నారా ..?

ఉత్తుత్తి దాడులనీ అధికారులు పై విమర్శ



మాగనూర్ ఫిబ్రవరి 19 లోకల్ గైడ్::మాగనూర్ మండలంలో ఎక్సైజ్ అధికారుల చర్యలు విచిత్రంగా ఉన్నాయని అసలు వదిలి కొసరు పట్టు కుంటున్నారని మండల ప్రజ లు ప్రధానంగా మహిళలు విమర్శిస్తున్నారు.విచ్చల విడిగా మద్యం బెల్టు షాపు లు యదేచ్చగా నిర్వహి స్తున్నా పట్టించుకోవడం లేద ని మండలంలోని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నా రు.అయినా ఎక్సైజ్ అధికారులు నామ మాత్రం దాడులు చేస్తూ చూసి చూడ నట్లు వ్యవహరిస్తు న్నారనీ ఆరోపిస్తున్నారు.బెల్టు షాపుల వ్యవహారం పత్రికల్లో వచ్చి నప్పుడు మాత్రమే నామ మాత్రంగా స్పందిస్తూ కేవలం ఎన్ డి పి మద్యం మాత్రమే పట్టుకుని మోము ఉన్నామని నాటకం ఆడుతు న్నారని విమర్శిస్తున్నారు.బుధవారం ఒక కిరాణా షాపులో ఎన్ డి పి మద్యం ఉందని హడావుడి చేసి పట్టుకుని కేసు నమోదు చేయడం విడ్డూరంగా ఉందని వాపోతున్నారు.కానీ మండ లం మొత్తానికి ఒకే వైన్ షాప్ ఉన్నా గ్రామ గ్రామాన విచ్చల విడిగా బెల్టు షాపులు వెల సిన ప్రధానంగా మండలంలో వైన్స్ దక్కించుకున్న వ్యాపారి ఏకంగా ఉదయం ఏడు గంట లకి జీపులో ఊరూరికి బెల్టు షాపులకు మద్యం డోర్ డెలి వరీ చేస్తున్నా అధికా రులకు ఎందుకు కల్పించడం లేదని ప్రశ్నిస్తున్నారు.అలా డోర్ డెలివరీ చేసేందుకు ఒక క్వా ర్టర్ బాటిల్ కు 10 రూపా యలు ఎక్కువ తీసుకుంటు న్నారు.దాంతో బెల్టు షాపుల నిర్వాహకులు వైన్స్ వ్యాపారి తీసుకునే 10 రూపాయల అదనంతో పాటు వారు సైతం క్వార్టర్ కు మరో 10 రుపాయ లు అదనంగా విరయిస్తు దండిగా దండుకుంటున్నారు. బెల్టు షాపులు నిర్వహణ అక్రమం అయినప్పటికీ బెల్టు షాపులు యదేచ్చగా గ్రామా ల్లో విచ్చల విడిగా నిర్వహిస్తు ప్రజలను మత్తుకు బానిస చేస్తున్నారు. మద్యం సేవించి మద్యం మత్తు లో వాహనాలు నడు పుతూ అనేక ప్రమాదా లు జరిగి కుటుంబాలు వీధిన పడ్డాయి.ఇంత జరుగుతున్నా అధికారుల్లో చలనం లేక పోవ డం విచిత్రమని ప్రజలు వాపో తున్నారు. వైన్స్ వద్దే మద్యం విక్రయించాల్సిన వ్యాపారులు ఏకంగా ఊరూరూ ,బెల్టు షాపులకు మద్యం డోర్ డెలివరీ చేస్తున్నారు.ఈ వ్యాపారం ఇంతలా జరుగు తున్నా ఎక్సై జ్ అధికారులు కానీ పోలీ సులు కానీ ఏమా త్రం పట్టిం చుకోకుండా అవినీ తి మత్తు లో తూలుతున్నార ని ప్రజలు ముఖ్యంగా మహిళలు ఆరోపిస్తున్నారు. పై అధికారులు అయినా పట్టించుకుని బెల్టు షాపులను అరికట్టాల్సిన అవసరం ఉంద ని ప్రజలు కోరుతున్నారు.

## చత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ

-శేరిలింటంపల్లిలో జై శివాజీ నినాదాలతో ర్యాలీ

-మియాపూర్ నుంచి తారానగర్ వరకు భారీ ప్రదర్శన





శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ వెస్ట్ జోన్ స్టాఫ్ రిపోర్టర్ కృష్ణ): శేరిలింగంపల్లి నియోజకవర్గంలో చత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మియాపూర్ డివిజన్ న్యూ కాలనీ శివాలయం వద్ద నుంచి తారా నగర్ తుల్జాభవాని ఆలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. జై శివాజీ, జై భవానీ నినాదాలతో ప్రాంతం మార్మోగింది. ర్యాలీని బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంచార్జి రవికుమార్ యాదవ్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..శివాజీ మహారాజ్ జయంతి కేవలం పుట్టిన రోజు కాకుండా ధర్మరక్షణకు ప్రతీకగా నిలిచిన ఒక మహనీయుడి విజయోత్స వమని పేర్కొన్నారు. హైందవ స్వరాజ్య స్థాపనలో శివాజీ మహారాజ్ చూపిన ధైర్యం, దేశభక్తి ప్రతి భారతీయుడికి స్పూర్తి అని అన్నారు. అలాగే, దేశాన్ని విశ్వగురువుగా తీర్చిదిద్దేందుకు ప్రతి పౌరుడు అంకితభావంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, డివిజన్ స్థాయి నాయకులు, వివిధ మోర్చాల ప్రతినిధులు, విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ శ్రీ శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

గ్రామ యువకులు ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి నీ ఘనంగా నిర్వహించారు



లోకల్ గైడ్ కేశంపేట:కేశంపేట మండలం పోమాలపల్లి గ్రామంలో చత్రపతి శివాజీ జయంతి నీ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి యువ నాయకులు కంచుకోట మహేష్ మాట్లాడుతూ. .. బానిసత్వాన్ని భరించేది లేదని బరిగీసి పోరాడిన మరాఠా యోధుడు, అతి చిన్న వయసులోనే స్వరాజ్య స్వప్నాన్ని సాకారం చేసిన మహావీరుడు, మహిళలను గౌరవిస్తూ మత సామరస్యాన్ని కాపాడిన గొప్ప పరిపాలకుడు దేశం, ధర్మం, ప్రజల సంక్షేమం కోసం ప్రాణాన్నే ఫణంగా పెట్టిన మహనీయుడు..భారత నౌకాదళ పితామహుడు, గెరిల్లా యుద్ధ తంత్రానికి ఆద్యుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా వారికి ఇవే మా ఘన నివాళులు తెలిజేసి హిందూ సోదరులందరికీ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే శివాజీ మహారాజ్ మహానుభావుడు. ఆయన ఈ దేశానికి రెండు గొప్ప సేవలు అందించారు. ఒకటి ఆర్ష ధర్మాన్ని నిలబెట్టడానికి గోవులను రక్షించారు. గోవధ యధేచ్ఛగా జరుగుతున్న రోజుల్లో, గోవులను రక్షించడాన్ని జీవన కర్తవ్యంగా పెట్టుకుని గోవులను కాపాడిన వారు శివాజీ. అలాగే రెండవది స్త్రీలను రక్షించి, వారికి నమస్కరించటం. ఆయన శత్రువులు వివాహం అయిపోయినటువంటి స్త్రీలను కూడా తీసుకెళ్ళి మానభంగం చేస్తుంటే, ఆ స్త్రీలను రక్షించి, కనపడిన ప్రతీ స్త్రీనీ అమ్మవారిగా చూసి పసుపు, కుంకుమ, గాజులు ఇచ్చి, నమస్కరించినటువంటి ఘనత శివాజీదే! యుద్ధములో తన శత్రువులు అయినటువంటి పరమతానికి చెందినటువంటి స్త్రీలు తనకి దొరికితే, ఖైదీలుగా బంధించకుండా, వాళ్ళు పెట్టుకొకపోయినా వాళ్ళకీ ఐదోతనపు చిహ్నాలుగా వారికి చీరా, పసుపు, కుంకుమ ఇచ్చి, వారిని తన తల్లిగా భావించి, నమస్కరించి, పల్లకీలో తెరలు వేసి వెనక్కి పంపించినటువంటివాడు శివాజీ మహారాజ్. మహానుభావుడు.సమర్థ రామదాసు ఆయన గురువు.శివాజీ సనాతన ధర్మాన్ని నిలబెట్టడానికి కోటలు నిర్మించి, హైందవ సామ్రాజ్య ఏర్పాటుకి ఆయనకు కార్యసిద్ధి కొరకు శక్తి యొక్క అండ, అంటే అమ్మవారి అండ కావలసివచ్చింది. శివాజీ మహారాజ్ యొక్క చరిత్ర చదివితే తెలుస్తుంది – అటువంటి రోజులలో శ్రీశైల క్షేత్రానికి వెళ్ళి ఆ రోజులలో శివాజీ అమ్మవారి అనుగ్రహానికై ధ్యానమగ్నులయ్యారు. మంత్రులు, సేనాధిపతులు "ఇదేమిటి, శివాజీ మహారాజ్ ఇంత ప్రౌఢమైన వయస్సులో, ఇంత యుద్ధ సమయములో అకస్మాత్తుగా వెళ్లి ధ్యానం లో కూర్చుంటున్నారు, అసలు బయటికి రావట్లేద"ని హడిలిపోయారు. భ్రమరాంబికా అమ్మవారిని ధ్యానం చేస్తూ శివాజీ మహారాజ్ కూర్చుంటే, అమ్మవారు ప్రత్యక్షమై, "నీకు నేను ఒక ఖడ్గాన్ని బహుకరిస్తున్నాను. ఇది నువ్వు పట్టుకున్నంత కాలం ఇక యుద్ధంలో నీకు ఎదురు లేదు. ఈ ఖడ్గాన్ని పట్టుకుని హైందవ సామ్రాజ్యాన్ని స్థాపించ"మని కటాక్షించింది. ఆ భవానీ ఖడ్గాన్ని చేత పట్టుకునే శివాజీ హైందవ సామ్రాజ్యాన్ని స్థాపించారు. ఇప్పటికీ శ్రీశైలం మల్లికార్జున స్వామి దేవాలయంలోకి వెళ్ళినప్పుడు, ఎడమ పక్కగా వెడుతూ దర్శనానికి కుడి పక్కకి తిరగవలసిన చోట తిరగకుండా మెట్లుఎక్కితే వీర శైవ మఠం కనబడుతుంది. ఆ మఠం మెట్ల మీద నిలబడి చూస్తే ఎన్నో చమత్కారములు కనబడతాయి. అక్కడే కిందకి దిగి కుడి పక్కకి తిరిగితే, శివాజీ మహారాజ్ మోకాలు మీద కూర్చుంటే భ్రమరాంబ అమ్మవారు ఆయనికి ఖడ్గాన్ని బహుకరిస్తున్న సన్నివేశం చెక్కబడిన శిల్పము కనిపిస్తుంది. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


## ధైర్యం, న్యాయం, ధర్మం, ఆత్మగౌరవానికి స్పూర్తి ప్రదాత శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్

తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి మాజీ జెడ్పిటిసి కేశంపేట్



లోకల్ గైడ్ కేశంపేట:పాపిరెడ్డిగూడ గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన భూమి పూజ కార్యక్రమం శివాజీ యూత్ ఆధ్వర్యంలో పాల్గొన్న కేశంపేట్ మాజీ జడ్పిటిసి శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా మాట్లాడుతూ దార్శనిక నాయకుడు, అసాధారణ నిర్వాహకుడు, వ్యూహాత్మక ఆలోచనాపరుడు మరియు స్వరాజ్య విజేతకు మనం గౌరవంగా నమస్కరిస్తాము. ఆయన ధైర్యం మనకు స్ఫూర్తినిస్తుంది, ఆయన పాలన మనల్ని నడిపిస్తుంది మరియు ఆయన న్యాయం మరియు ఆత్మగౌరవ స్ఫూర్తి మన సమాజాన్ని బలోపేతం చేస్తుంది అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శశిరేఖ యాదయ్య, ఉపసర్పంచ్ తాండ్ర జ్యోతి నరేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి, లక్ష్మీనారాయణ, తాండ్ర రమేష్ రెడ్డి, పర్వతాలు, నర్సింలు, యాదయ్య, కే నర్సింలు, వార్డ్ మెంబర్స్, సురేష్, నందు, రవి, శ్రీను, నరేందర్, ప్రవీణ్, చిన్న, ఛత్రపతి శివాజీ యూత్ కమిటీ మెంబర్స్, గ్రామ యువకులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జారే



అశ్వారావుపేట, లోకల్ గైడ్ : మండల కేంద్రంలో రింగ్ రోడ్ సెంటర్ వద్ద 90 లక్షల వ్యయంతో నిర్మించబడుతున్న సిసి రోడ్డుకు స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ గాశంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రింగ్ రోడ్ సెంటర్‌లో తరచుగా ఎదురవుతున్న రహదారి సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించడమే ఈ పనుల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. సీసీ రోడ్డు నిర్మాణం పూర్తయిన తరువాత వాహనదారులు వ్యాపారులు స్థానిక ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా సదుపాయం కలుగుతుందని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి పనులను నాణ్యతగా చేపడుతున్నామని మండల కేంద్రాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తుమ్మా రాంబాబు, ఆత్మకమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్ర రావు, మున్సిపల్ చైర్మన్ జూపల్లి శశికళ, వైస్ చైర్మన్ జూపల్లి రమేష్, మున్సిపల్ కౌన్సిలర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవన దుర్గా దేవి అమ్మవారి దేవాలయ 3వ వార్షికోత్సవ..గోడ పత్రిక ఆవిష్కరణ



రంగారెడ్డి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గురువారం శ్రీవన దుర్గా దేవి అమ్మవారి దేవాలవయ 3వ వార్షికోత్సవానికి సంబంధించిన గోడ పత్రికను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీ సి. నారాయణ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి టి.లో సంగీత, జిల్లా పరిపాలన అధికారి సునీల్ పాల్గొన్నారు. దేవాలయ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరు కావలసిందిగా జిల్లా కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి, జిల్లా పరిపాలన అధికారులను ఈ సందర్భంగా ఆహ్వానించారు. కార్యక్రమం సందర్భంగా ఆలయ అభివృద్ధి, ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కోశాధికారి, ఇతర సభ్యులు పాల్గొని వార్షికోత్సవ ఏర్పాట్లపై వివరాలు వెల్లడించారు. దేవాలయ వార్షికోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించనున్నట్లు సంఘ ప్రతినిధులు తెలిపారు.

## ప్రభుత్వ పథకాలు అందించడమే నా లక్ష్యం ........ఎమ్మెల్యే జారే

లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ




అశ్వారావుపేట, లోకల్ గైడ్ : మండల కేంద్రంలోని ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అధ్యక్షతన లబ్ధిదారుల చెక్కులు పంపిణీ కార్యక్రమం జరిగింది. మండలానికి చెందిన కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సామాన్య కుటుంబాల మహిళల వివాహ సమయంలో ఆర్థిక భారం తగ్గించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న కొన్ని పథకాలు ఆ కుటుంబాలకు అండగా నిలుస్తున్నాయన్నారు. ప్రతి కుటుంబానికి ప్రభుత్వం ద్వారా ఏదో ఒక విధంగా లబ్ధి చేకూర్చటానికి నిరంతరం పనిచేస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రామకృష్ణ, మున్సిపల్ కమిషనర్ నాగరాజు, మండల అధ్యక్షులు తుమ్మా రాంబాబు, మున్సిపల్ చైర్ పర్సన్ జూపల్లి శశికళ, వైస్ చైర్మన్ జూపల్లి రమేష్, మున్సిపల్ కౌన్సిలర్లు మండల నాయకులు వివిధ గ్రామపంచాయతీల సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రెండో రోజూ జోష్‌తో 4వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్అండ్ గేమ్స్ మీట్-2026





సైబరాబాద్, (లోకల్ గైడ్ వెస్ట్ జోన్ స్టాఫ్ రిపోర్టర్ కృష్ణ): తెలంగాణ రాష్ట్ర పోలీస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 4వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్-2026 రెండో రోజు పోటీలు ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగాయి. సైబరాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరుగుతున్న ఈ క్రీడోత్సవాలలో రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, జోన్లు, కమిషనరేట్లు, ప్రత్యేక దళాల నుంచి వచ్చిన వందలాది మంది పోలీస్ క్రీడాకారులు చురుకుగా పాల్గొన్నారు. అథ్లెటిక్స్, వాలీబాల్, కబడ్డీతో పాటు పలు టీమ్ ఈవెంట్స్‌లో పోలీస్ అధికారులు, సిబ్బంది సమిష్టిగా పోటీపడి క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించారు. మహిళా పోలీస్ సిబ్బంది గణనీయంగా పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. క్రీడల ద్వారా శారీరక దృఢత్వం, మానసిక స్థైర్యం, టీమ్ స్పిరిట్ పెంపొందుతాయని అధికారులు తెలిపారు. విభిన్న యూనిట్ల మధ్య ఆరోగ్యకర పోటీ వాతావరణం నెలకొని, క్రీడా ప్రాంగణంలో ఉత్సాహం ఉట్టిపడింది. రాష్ట్ర పోలీస్ శాఖలో క్రీడా సంస్కృతిని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఈ క్రీడోత్సవాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. పోటీలు శనివారం వరకు కొనసాగనున్నాయి.

## మున్సిపల్ చైర్మన్ గా బీసీ మహిళకు అవకాశం కల్పించినందుకు హర్షం.

ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ని కలిసి కృతజ్ఞతలు తెలియజేసిన.

బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్



మిర్యాలగూడ ఫిబ్రవరి 19 (లోకల్ గైడ్,తెలంగాణ )ఉమ్మడి నల్గొండ జిల్లాలో మున్సిపల్ చైర్మన్ లుగా బీసీలకు 50 శాతం అవకాశం దక్కడం బీసీల సుధీర్ఘ పోరాట విజయమని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజులలింగంగౌడ్ అన్నారు.మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ గా బీసీ మహిళకు అవకాశం కల్పించినందుకు బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లాలో 17 మున్సిపల్ చైర్మన్ లకు గాను బీసీలకు కాంగ్రెస్ పార్టీ 50 శాతం మున్సిపల్ చైర్మన్ లుగా అవకాశం కల్పించిందని గతంలో ఎన్నడూ లేని బీసీలు పెద్ద ఎత్తున విజయం సాధించారని అన్నారు.మేము ఎవరికీ వ్యతిరేకం కాదని మాకు రావలసిన వాటా కోసం మాత్రమే మేము ఉద్యమిస్తున్నామని అన్నారు. త్వరలో జరగబోయే ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల్లో కూడా బీసీలకు జనరల్ స్థానాల్లో అవకాశం ఇవ్వాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారిని కోరారు ఈకార్యక్రమంలో బీసీ జేఏసీ పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి దుర్గయ్య, రజక బీసీ యువజన సంఘం పట్టణ కార్యదర్శి దోనేటి శేఖర్, ముదిరాజ్ గౌడ సంఘం సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ గుండు నరేందర్ గౌడ్, గౌడ సంఘం పట్టణ అధ్యక్షులు గుండు శ్రీరాములు తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా

కలెక్టర్ విజయేందిర బోయి

ఆసుపత్రిలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలి.

రోగులకు మందుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలి.

రోగులకు నాణ్యమైన ఆహారం అందించాలి, అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్.



మహబూబ్ నగర్ ఫిబ్రవరి 19 (లోకల్ గైడ్ ప్రతినిధి జీ.వి గౌడ్)ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు.గురువారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో వివిధ మెడికల్ వార్డులను సందర్శించి, రోగులు , వైద్య అధికారుల తో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు, మందుల లభ్యత తదితర విషయాలు తెలుసుకున్నారు. ఆసుపత్రిలో పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని. జనరల్ ఆసుపత్రిని రాష్ట్రం లోనే అత్యుత్తమ ఆసుపత్రిగా తీర్చి దిద్దాలని అధికారులను ఆదేశించారు.తనిఖీలో భాగంగా కలెక్టర్ ముందుగా ఎమర్జెన్సీ మెడికల్ వార్డును సందర్శించారు. అక్కడ రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఒకే పడకపై ఇద్దరు




రోగులు ఉండటాన్ని గమనించి, వారికి ఎందుకు వేరు వేరు బెడ్లు ఇవ్వలేదని సిబ్బందిని ప్రశ్నించారు. ఎమర్జెన్సీ వార్డులో 24 గంటలు ఎంత మంది వైద్యులు విధులు నిర్వర్తిస్తున్నారని అడగగా, ఇద్దరు చీఫ్ మెడికల్ ఆఫీసర్లు సేవలందిస్తున్నారని అధికారులు తెలిపారు.తదుపరి ఐసీయూ విభాగాన్ని సందర్శించి రోగుల ఆరోగ్య పరిస్థితి, అందుతున్న చికిత్సపై ఆరా తీశారు. ఆర్థోపెడిక్ విభాగంలో రోజుకు ఎన్ని శస్త్రచికిత్సలు జరుగుతున్నాయని ప్రశ్నించగా, రోజుకు 3 నుంచి 5 వరకు శస్త్రచికిత్సలు నిర్వహిస్తున్నామని అధికారులు తెలిపారు. మోకాలి సంధి మార్పిడి శస్త్రచికిత్సలు జరిగాయా అని అడగగా, ఇప్పటివరకు ఒకటి మాత్రమే నిర్వహించామని వైద్యులు తెలిపారు.మరమ్మత్తులలో ఉన్న చెల్లింపు గదులను పరిశీలించిన కలెక్టర్, వినియోగంలో లేని పడకలను గదుల్లో కుప్పగా పెట్టిన దానిని గమనించి వాటిని కండెం చేసికొత్త పడకలు తెప్పించాలని సూచించారు. ఏడాది నుంచి మరమ్మత్తులు పెండింగ్‌లో ఉండటంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఫ్యాన్లు, లైట్లు ఎందుకు పనిచేయడం లేదని, టాయిలెట్లు ఎన్ని మరమ్మత్తుల్లో ఉన్నాయని, నీటి నల్లాల కనెక్షన్లు ఎందుకు ఇవ్వలేదని, ఎలక్ట్రికల్ , ప్లంబింగ్ పనులు ఎందుకు పూర్తికాలేదని ప్రశ్నించారు. 18 టాయిలెట్లు మరమ్మత్తుల్లో ఉన్నాయని, నిధుల లేమి కారణంగా 32 చెల్లింపు గదుల మరమ్మత్తులు పెండింగ్‌లో ఉన్నాయని అధికారులు తెలిపారు. వెంటనే ఎలక్ట్రికల్, ప్లంబింగ్, డ్రైనేజీ పనులను పూర్తి చేసి వచ్చే వారంలోగా చెల్లింపు గదులను వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు.ఆసుపత్రి లోని జనరల్ మెడిసిన్ కారిడార్‌లో పాడైన కుర్చీలు, చెత్తను ఎలక్ట్రికల్ గదిలో కుప్పగా ఉండడాన్ని గమనించిన కలెక్టర్, వెంటనే వాటిని తొలగించి, ఆసుపత్రిలో ప్రతి మూల కూడా శుభ్రంగా ఉంచాలని సూచించారు.ఆసుపత్రిలో మహిళా మెడికల్ వార్డును సందర్శించిన కలెక్టర్, ఆత్మహత్యాయత్నం చేసిన రోగులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. భవిష్యత్తులో ఇలాంటి నిర్ణయాలు తీసుకోకూడదని సూచించారు. లక్ష్మి అనే వికలాంగురాలితో మాట్లాడగా, తనకు , తన భర్తకు వికలాంగ పింఛన్ నిలిపివేశారని తెలిపింది. దీనిపై వెంటనే సంబంధిత అధికారులను చర్యలు తీసుకుని వారికి పింఛన్ పునరుద్ధరించాలని ఆదేశించారు. ఆసుపత్రిలో ఉన్న మైత్రి ట్రాన్స్‌జెండర్ క్లినిక్‌ను సందర్శించి ట్రాన్స్‌జెండర్‌లకు అందుతున్న వైద్య సేవలపై వివరాలు తెలుసుకున్నారు.ప్రసూతి విభాగం కారిడార్‌లో పావురాల విసర్జన కనిపించడంతో పైకప్పుకు నెట్ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి పావురాలు లోపలికి రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆసుపత్రి ప్రతి మూల పరిశుభ్రంగా ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం ఆసుపత్రి వంటశాలను తనిఖీ చేశారు. మెనూ ప్రకారం రోగులకు ఆహారం అందిస్తున్నారా అని అడిగారు. రోజూ సుమారు 450 మంది రోగులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రాత్రి భోజనం అందిస్తున్నామని పోషకాహార నిపుణురాలు తెలిపారు. ఆహార నాణ్యతపై ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని, తరచుగా ఆహార నాణ్యత పై రోగుల నుండి అభిప్రాయాలను సేకరించి సేవలను మెరుగుపరచాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, ఆసుపత్రి డిప్యూటి సూపరింటెండెంట్ డా. సునీల్ కుమార్, సీనియర్ వైద్యురాలు డా. మాధవి, ఇతర డాక్టర్లు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పురుగు మందుల వాడకంలో భద్రత పై అవగాహన సదస్సు



బూర్గంపహాడ్ : లోకల్ గైడ్ :బూర్గంపహాడ్ మండలం టేకులచెరువు గ్రామం లో ఇన్సెక్టిసైడ్ ఇండియా లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో పురుగు మందులపై రైతు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ శ్రీశైలం హాజరయ్యారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధి కే రాజేష్ మాట్లాడుతూ....రైతులకు పురుగు మందుల ఉపయోగం, వాటి మోతాదులు, ప్రయోజనాలు మరియు భద్రతా చర్యలు ఎలా పాటించాలో తెలిపారు. పురుగు మందులు ఎలా వాడాలో, మందు స్ప్రేయింగ్ చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులకు క్లుప్తంగా వివరించారు. వాటి సముచిత మోతాదు, సరిగా స్ప్రే చేయడం వంటి అంశాలపై స్పష్టమైన సూచనలు అందించారు మందు తీగల సమయంలో వ్యక్తిగత రక్షణ పరికరాలు (గ్లౌజ్, మాస్క్, రబ్బరు బూట్లు) ధరించడం, స్ప్రే సమయంలో ఉపయోగించిన నీటిని, ఖాళీ బాటిలీలను సురక్షితంగా తీసుకురావడం మొదలైనవి పాటించాలని రైతులకు వివరించారు.. ఇన్సెక్టిసైడ్ ఇండియా లిమిటెడ్ నిర్వహించిన అవగాహన కార్యక్రమం రైతులకు పురుగు మందుల సురక్షిత, సముచిత ఉపయోగంపై స్పష్టమైన మార్గదర్శకత్వాన్ని ఇచ్చి, ఇది పంట ఉత్పత్తి పెరుగుదలతో పాటు రైతుల ఆరోగ్య రక్షణను కూడా బలోపేతం చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి కంపెనీ ప్రతినిధులు ఎల్. కళ్యాణ్, ఎమ్. సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఎంపీడీవోకు డిప్యూటీ సీఈవోగా పదోన్నతి



ఖమ్మం జిల్లా, కారేపల్లి: లోకల్ గైడ్, ఫిబ్రవరి 19 : సింగరేణి మండల ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసరావుకు డిప్యూటీ సీఈవో గా పదోన్నతి లభించింది. 10 మంది అధికారులకు డిప్యూటీ సీఈవో గా పదోన్నతి లభించిన నేపథ్యం లో సింగరేణి ఎంపీడీవో శ్రీనివాసరావు కూడా జాబితాలో ఉన్నారు. కాగా పూర్తి స్థాయిలో ఉత్తర్వులు వెలువడిన అనంతరం సింగరేణి ఎంపీడీవో ఖాళీ ఏర్పడనున్నది. సింగరేణి మండలానికి శాశ్వత ఎంపీడీవో నియామకం జరిగే వరకు ఇన్చార్జి ఎంపీడీవో లుగా దిగువ స్థాయి అధికారులకు బాధ్యతలు ఇవ్వనున్నారు.

## లాలయ్య చిత్రపటానికి ఇమ్మడి ఘనంగా నీవాళ్లు ఆర్థికంగా సహాయం, మంత్రి శ్రీన్నన్న అండగా ఉంటాడు



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్ : కారేపల్లి మండల కేంద్రంలోని రజక కాలనిలో ఇటీవల విద్యుత్ ప్రమాదంలో మరణించిన జూపల్లి లాలయ్య దశ దిన కార్యక్రమానికి హాజరైన జిల్లా కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతి రావు లాలయ్య చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నీవాళ్లు అర్పించినాడు. లాలయ్య కూతుర్లకు రూ. 5,000 వేల ఆర్థిక సహాయం చేసి వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని నింపినాడు. అదేవిధంగా మన పేదలపాలిటీ ప్రియతమా నేత రాష్ట మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనన్న అండగా ఉంటారని లాలయ్య కుటుంబ సభ్యులతో పలికినాడు. కార్యక్రమంలో మల్లెల నాగేశ్వరావు, తోగర శ్రీను, ఆదేర్ల రామారావు, అదెర్ల అంజయ్య, యమ్. కుమార్, తులసి మొగ్గ శ్రీరాములు, సోమందుల వెంకన్న, సురపురెడ్డి శ్రీను రెడ్డి, యల్లంకి సాయి,పాలిక వీరయ్య, ప్రభాకర్ పాల్గొన్నారు

## కారేపల్లి లో ఎం పీ రఘురామ్ రెడ్డి జన్మదినవేడుకలు ఘనంగా




ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఫిబ్రవరి 19 : ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాంరెడ్డి 65 వ పుట్టినరోజు వేడుకలను కారేపల్లి లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో సర్పంచులు మేదరి వీరప్రతాప్, బానోత్ హీరాలాల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్థానిక ప్రజలకు మిఠాయిలు పంచి పెట్టినారు. ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ ఎం పీ రఘురాం రెడ్డి ప్రజా జీవితంలో ఆయురారోగ్యాలతో ఉండి, ఖమ్మం జిల్లా ప్రజల అభివృద్ధికై కృషి చేస్తున్నారని, వారు ఎల్లప్పుడూ ప్రజా సమస్యల కోసం పార్లమెంట్ లో కేంద్ర ప్రభుత్వాన్ని మనందరి ప్రతినిధి గా ఉండి ప్రశ్నిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ నాయకులుగుగులోత్ భీముడు నాయక్, సురేందర్ మనియార్ , అడ్డగోడా ఐలయ్య, తాజుద్దీన్, అదేర్ల రాములు, చాంద్ పాషా, దారావత్ వినోద్ నాయక్, గాంధీ, షఫీ, యాక్కుబ్, రామారవు, జావీద్ రాజశేఖర్, అజాం, రియాజ్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఫెర్టిలైజర్ యాప్ సేవలు రైతులు వినియోగించుకోవాలి

జిల్లాలో ఎరువులకు కొరత లేదుఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

తంగళ్ళపల్లిలోని ఫెర్టిలైజర్ షాపులో తనిఖీ



రాజన్న సిరిసిల్ల: లోకల్ గైడ్ తెలంగాణ.:రైతులు ఎరువుల కోసం పడే ఇబ్బందులు దూరం చేసేందుకు రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన ఫెర్టిలైజర్ యాప్ సేవలు వినియోగించుకోవాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు..తంగళ్ళపల్లిలోని గ్రోమోర్ ఎరువుల షాప్ లో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఫెర్టిలైజర్ యాప్ ద్వారా ఎందరు రైతులు ఎరువులు బుకింగ్ చేసుకున్నారు? ఎందరు తీసుకువెళ్లారో ఆరా తీసి.. రిజిస్టర్లు పరిశీలించారు. యాప్ ద్వారా ఎరువులు కొనుగోలు చేసిన రైతుల వివరాలను రిజిస్టర్లలో తనిఖీ చేశారు. షాప్ లో నిన్న రాత్రి స్టాక్ వివరాలు, ఈ రోజు ఉదయం స్టాక్ వివరాలు పరిశీలించారు. అలాగే గోడౌన్ లో ప్రస్తుతం ఉన్న ఎరువుల నిలువలను అక్కడ ఉన్న సిబ్బందితో లెక్కింపజేసి సరి చూసారు. అనంతరం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లా డుతూ.. రాష్ట్ర వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రూపొందించిన ఫెర్టిలైజర్ యాప్ రైతులు డౌన్ లోడ్ చేసుకోవాలని, దాని ద్వారానే ఎరువులు బుకింగ్ చేసుకోవాలని స్పష్టం చేశారు. అన్ని ఫెర్టిలైజర్ షాప్ లు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల వద్ద వద్ద రైతులకు సహాయం అందించేందుకు హెల్ప్ డెస్క్, ఒక సహాయకుడు ఉంటారని పేర్కొన్నారు. జిల్లాలోని రైతులందరూ యాప్ లో యూరియా బుక్ చేసుకుని తీసుకోవాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు నిత్యం తమ పరిధిలోని అన్ని ఎరువుల షాపుల్లో తనిఖీ చేయాలని సూచించారు. యాప్



డౌన్ లోడ్, బుకింగ్ విషయంలో రైతులకు అందుబాటులో ఉండి.. సేవలు అందించాలని ఆదేశించారు.జిల్లాలో ఈ నెల 1 వ తేదీ నుంచి ఈరోజు వరకు 92 వేల 735 సంచుల యూరియా వచ్చిందని, యాప్ ద్వారా జిల్లాలోని 84 వేల 68 మంది రైతులు ఎరువుల కోసం బుకింగ్ చేసుకున్నారని ఇంచార్జి కలెక్టర్ తెలిపారు. 79 వేల 948 మంది కొనుగోలు చేయగా, ఇంకా 11వేల 694 నిలువ ఉందని, 740 మంది రైతులు యూరియా కోసం బుకింగ్ చేసుకుని ఇంకా తీసుకువెళ్ల లేదని వివరించారు. జిల్లాలో ఎరువులకు కొరత లేదని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ స్పష్టం చేశారు.పరిశీలనలో ఏడీఏ ప్రదీప్, తహసీల్దార్ విజయ ప్రకాశ్ రావు తదితరులు ఉన్నారు.

## పల్లె దవాఖానాను ప్రారంబించిన కాడ అధికారి



నారాయణపేట ఫిబ్రవరి 19లోకల్ గైడ్,: కోస్గి మండలం ముశ్రీఫా గ్రామంలో 15 వ ఆర్థిక సంఘం నిధులతో నిర్మించిన నూతన పల్లెదావఖానా ను గురువారం కాడ స్పెషల్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ కొడంగల్ నియోజకవర్గ ఇన్చార్జి తిరుపతి రెడ్డితో కలిసి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే జయచంద్ర మోహన్ ప్రారంబించారు. ఈ రోజు నుండి ముశ్రీఫా గ్రామంలో ని పల్లెదావఖానా లో వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయనీ ప్రజలు ప్రతి ఒక్కరు వైద్య సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిపిఓ బిక్షపతి, మెడికల్ ఆఫీసర్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి నివాళి



నారాయణపేట ఫిబ్రవరి 19లోకల్ గైడ్,: నారాయణపేట జిల్లా కేంద్రం లోనీ కోర్టు బార అసోసియేషన్ కార్యాలయంలో అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ దామోదర్ గౌడ్ అధ్యక్షతన హిందూ హృదయ సామ్రాట్ చత్రపతి శివాజీ మహారాజ్ 386 జయంతి కార్యక్రమాన్ని ఘనంగానిర్వహించారు. న్యాయవాదులు ఘనంగా నివా ళులు అర్పించారు. సందర్భం గా మాట్లాడిన వక్తలు 17వ శతాబ్దంలో విదేశీ పాలకులైన మొగల్ చక్రవర్తి ఔరంగా జేబును ఛత్రపతి శివాజీ మహారాజ్, వారి కుమారుడు శంభాజీ, వారసులు ఎదు ర్కొని ఉండకపోతే భారత దేశ చరిత్ర పూర్తిగా తారుమా రై ఉండేదని అన్నారు. భార తంలో ముఖ్యంగా మహా రాష్ట్రలో బీజాపూర్ సుల్తా నుల వద్ద బహుమతి సుల్తానుల వద్ద మొగల్ సామ్రాజ్య పాలకులకు వ్యతి రేకంగా చత్రపతి శివాజీ మహారాజ్ బడుగు బలహీన వర్గాలైన మావలీల యువకులకు గొరిల్లా ఉద్యమ యుద్ధ పద్ధతిలో శిక్షణ ఇచ్చి వారి పరిధిలో ఉన్న అనేక కోటలను స్వాధీనపరచుకొని హిందూ సామ్రాజ్యాధినేతగా పట్టాభిషేకం చేసుకున్నాడని అన్నారు. దాని ఫలితంగానే ఈరోజు మనం ఈ విధంగా మిగిలి ఉన్నామని న్యాయవా దులు వివరించారు. ఈ కార్య క్రమంలో కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాద వ్ ,సీనియర్ న్యాయవాది ఎస్ నారాయణ ఏ జి పి భీమిరెడ్డి న్యాయవాదులు కే నర్సింహులు ఆనంద్ రాజేష్ సంజనోల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొని శివాజీ మహారాజ్ చిత్రపటానికి పుష్పాలు సమర్పించి జయంతి నివాళులు అర్పించారు.

## దాత్రుత్వాన్ని చాటుకున్న సర్పంచ్ వీరప్రతాప్
### -ఆర్థికంగా నగదు వితరణ, పిల్లల చదువుకై సహకారం




ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఫిబ్రవరి 19 : కారేపల్లి మండల కేంద్రం లోనీ రజక బజారుకు చెందిన జూపల్లి లాలయ్య ఇటీవల కరెంట్ షాక్ తో మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించినా కారేపల్లి సర్పంచ్ మేదరి వీరప్రతాప్ (టోనీ ). లాలయ్య కుటుంబానికి అండగా ఉంటానని అలాగే తన నలుగురు కూతుర్లకీ ఎలాంటి సహాయం కావాలన్నా ఒక అన్న లాగా ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని వారి ఉన్నత విద్య కోసం నా వంతు సహయ సహకారం ఎల్లవేళ్ళలా ఉంటుందని బరోసా కల్పిస్తూ దశ దిన కార్యక్రమానికి సర్పంచ్ టోనీ తన వంతుగా 5, 000 / రూపాయలు ఆర్థికగా సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక పదో వార్డు మెంబర్ షేక్ సర్దార్ , స్థానిక పెద్దమనిషి జూపల్లి వెంకన్న, జూపల్లి కృష్ణ, మైనారిటీ నాయకులు తాజుద్దీన్, ఎస్ కే షఫీ, మతిన్, పాషా, సద్దాం , గ్రామ పెద్దలు ఆదెర్ల రాములు, చోడవరపు రమేష్, బొందల వెంకన్న, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## తెల్లాపూర్‌లో ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు
### –ఉత్సవాలలో పాల్గొన్న కటా శ్రీనివాస్ గౌడ్, బేరి రామచంద్ర యాదవ్



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ వెస్ట్ జోన్ స్టాఫ్ రిపోర్టర్ కృష్ణ): తెల్లాపూర్ గ్రామంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామ పెద్దల ఆధ్వర్యంలో శివాజీ విగ్రహ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో పఠాన్ చేరు కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే కాటా శ్రీనివాస్ గౌడ్, బీసీ కులాల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు శివాజీ మహారాజ్ చిత్రపటానికి, విగ్రహానికి పూలదండలు సమర్పించి నివాళులర్పించారు. గ్రామంలో ఊరేగింపు నిర్వహిస్తూ "శివాజీ అమర్ హై", "శివాజీ మహారాజ్ కీ జై" వంటి నినాదాలతో ఉత్సాహంగా కార్యక్రమాన్ని జరిపారు. గ్రామం నుండి పొలిమేరల వరకు భారీ ర్యాలీ నిర్వహించడం విశేషం. బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ..మొఘల్ సామ్రాజ్యాధిపతి ఔరంగాజేబ్ వంటి కర్కశరాజును ధైర్యంగా ఎదిరించి హిందూ సామ్రాజ్యాన్ని స్థాపించిన మహావీరుడు శివాజీ మహారాజ్ అని కొనియాడారు. తల్లి జీజాబాయి పెంపకంలో పెరిగిన శివాజీ మహారాజ్ వీరత్వం, ధైర్యసాహసాలు నేటి యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలు, దోపిడీలను ఎదిరించేందుకు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెరుగు ఐలేష్ యాదవ్, మాజీ ఉపసర్పంచ్ కృష్ణ, రాగం దేవేందర్ యాదవ్, మాజీ కౌన్సిలర్ భరత్, ఉప సర్పంచ్ సుధాకర్ రెడ్డి, పీసీసీ బుచ్చారెడ్డి, అంజిరెడ్డి, మల్లారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాజిరెడ్డి, వడ్డే నరసింహ, శ్రీధర్ యాదవ్, వడ్ల శివశంకర్, తదితరులు పాల్గొన్నారు. శేరిలింగంపల్లి తారానగర్‌లో శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగిన శివాజీ జయంతి వేడుకల్లోనూ బేరి రామచంద్ర యాదవ్, పాండు ముదిరాజ్, స్థానిక యువజన నాయకులు, మహిళలు, గ్రామ ప్రజలు పెద్దఎత్తున పాల్గొని శివాజీ మహారాజ్‌కు శ్రద్ధాంజలి ఘటించారు. వేడుకలు పండుగ వాతావరణంలో ఘనంగా ముగిశాయి.

# భూక్యా శ్రీను కు పలువురు నేతలు ఘనంగా నీవాళ్లు

### -ఎల్ ఐ సీ రమేష్ ఆర్థికంగా నగదు వితరణ



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్,: ఫిబ్రవరి 19 : కారేపల్లి మండలం దుబ్బ తండా నివాసీ భూక్యా శ్రీను మరణం తో కుటుంబ సభ్యులు,గ్రామ పంచాయతీ ప్రజలల్లో కన్నీటి రోధనలతో విషాదచయాలు అలుముకున్నాయి. శ్రీను బుధవారం రోజునా మణుగూరు లోనీ తమ బంధువుల ఇంటికి పని మీద వెళ్లడం జరిగింది, మధ్యాహన్న సమయం లో బంధువులతో కలిసి అన్నం తింటున్న క్రమంలో ఒక్కసారిగా ఛాతిలో పట్టినట్లు ఉంటే బైటికి వెళ్లి చైకాదుక్కుంటూ ఛాతిని నిమురుతూ ఒక్కసారిగా స్పృహ కోల్పోయి పడిపోయినాడు. వెంటనే గమనించిన శ్రీను బంధువులు సమీపంలో ఉన్న హాస్పిటల్ కు తీసుకు వెళ్ళగా వైద్యులు పరీక్షించి చనిపోయినాడు అనీ ధ్రువీకరించినరు. తదనంతరం శ్రీను మృతదేహన్ని తన స్వగ్రామం మైన దుబ్బ తాండకు తీసుకురావడం జరిగింది. పలువురు కాంగ్రెస్ పార్టీ రాజకీయ



నాయకులు శ్రీను పార్థదివా దేహాన్ని సందర్శించి ఘనంగా నీవాళ్లు అర్పించి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి నీ తెలియజేసినారు. శ్రీను అందరితో కళగొలప్పుగా ఉంటు ఒక్కసారి గా లేదు అన్నా మాటను పంచాయతీ ప్రజలు జీర్ణించుకోలేక పోతున్నారు. మృతునికి భార్య మౌనిక కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ కార్యక్రమం కారేపల్లి ఎక్స్ ఎం పీ టీ సీ దేవాల నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు మాజీ సొసైటీ చైర్మన్ అడ్డగోడ ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

### ఎల్ ఐ సీ రమేష్ ఆర్థిక సహాయం :-


మేకలతండా గ్రామ వాసీ కారేపల్లి మండల ప్రజల అందరికి సూపరిచితుడు, ఆపద ఉందన్న మరణ వార్త విన్న ఎక్కడున్నా తన ముఖ్య అనుచరులతో వెళ్లి ఆ కుటుంబానికి అండగా నిలుస్తూ ప్రజలందరి మన్నలను పొందుతున్న భూక్యా రమేష్ నాయక్ (ఎల్ ఐ సీ ). శ్రీను మృతదేహన్ని సందర్శించి ఘనంగా నీవాళ్లు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి నీ వ్యక్తపరిచినాడు. వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు ఎల్లవేళ్ళలా అండగా ఉండాలని కోరుకుంటూ వారికీ 3,000 / రూపాయలు ఖర్చుల నిమిత్తం ఆర్థికంగా అందజేసినాడు.

## తలసేమియా చిన్నారుల కోసం ఎన్ ఎస్ ఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం




హనుమకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 19(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ: తలసేమియా బాధిత చిన్నారులను ఆదుకునే ఉద్దేశంతో ఎన్ ఎస్ ఎస్ ఫౌండేషన్ వరంగల్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించబడింది అన్నారు. ఛత్రపతి శివాజీ జయంతి మరియు దెంచనాల కివాన్ జన్మదినం సందర్భంగా ఫిబ్రవరి 19, 2026 గురువారం హనుమకొండ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ సెంటర్‌లో రక్తదాన శిబిరాన్ని ఎన్ ఎస్ ఎస్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు నరేంద్ర నాగవెల్లి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా రెడ్ క్రాస్ రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఇ.వి. శ్రీనివాస్ రావు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, న్యాయవాది వద్దిరాజు గణేష్ హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఇ.వి. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ, రక్తదానం ద్వారా తలసేమియా బాధితులకు పునర్జన్మను అందించవచ్చని తెలిపారు. తలసేమియా చిన్నారులకు నిరంతరం రక్తం అవసరమవుతుందని, ముఖ్యంగా వేసవి కాలంలో రక్తం కొరత ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేసి తలసేమియా బాధితులను ఆదుకోవాలని పిలుపునిచ్చారు. ఇతరుల ప్రాణాలను కాపాడేందుకు తమ రక్తాన్ని దానం చేసిన రక్తదాతలను అభినందించారు. ఈ శిబిరాన్ని నిర్వహించిన ఎన్ ఎస్ ఎస్ ఫౌండేషన్ అధ్యక్షుడు నరేంద్ర నాగవెల్లికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ రక్తదాన శిబిరంలో దాదాపు 40 మంది రక్తదాతలు పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ రెడ్ క్రాస్ జిల్లా కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, పాలకవర్గ సభ్యులు పుల్లూరి వేణుగోపాల్, బిళ్ళ రమణారెడ్డి, విశ్రాంత ఇంజనీర్ సత్యనారాయణ రావు, ఎన్ ఎస్ ఎస్ ఫౌండేషన్ చైర్మన్ నాగవెల్లి సరిత నరేంద్ర, ప్రధాన కార్యదర్శి అనిశెట్టి వెంకటేష్, ఉపాధ్యక్షుడు కందికొండ వెంకటేష్, డైరెక్టర్ సవరం రంజిత, సభ్యులు మునిగంటి అమరేంద్ర చారి, అజయ్, రూపేష్, సురేష్, సందీప్, రాజేందర్, రవి నాయక్, రాజేష్ నాయక్, రెడ్ క్రాస్ సిబ్బంది,మరియు రక్తదాతలు పాల్గొన్నారు.

## పోలీస్ వెల్ఫేర్‌వెల్‌నెస్ ఎక్స్‌పోకు విశేష స్పందన



సైబరాబాద్, (లోకల్ గైడ్ వెస్ట్ జోన్ స్టాఫ్ రిపోర్టర్ కృష్ణ): తెలంగాణ రాష్ట్ర పోలీస్ క్రీడోత్సవాల సందర్భంగా సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పోలీస్ వెల్ఫేర్ అండ్ వెల్‌నెస్ ఎక్స్‌పోకు పోలీస్ సిబ్బంది, వారి కుటుంబ సభ్యుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. ప్రతిరోజూ పెద్ద సంఖ్యలో సందర్శకులు ఎక్స్‌పోను సందర్శిస్తూ అందుబాటులో ఉన్న సేవలను వినియోగించుకుంటున్నారు. ఈ ఎక్స్‌పోలో ఆరోగ్య పరీక్షలు, పోషకాహారం సూచనలు, ఫిట్‌నెస్ పరికరాలు, యోగా, వెల్‌నెస్ సేవలు, ఆర్గానిక్ ఉత్పత్తులు, ఆధునిక పోలీసింగ్ టెక్నాలజీలకు సంబంధించిన పలు స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. ముఖ్యంగా ట్రాఫిక్ పోలీస్ స్టాల్‌లో ఆధునిక ట్రాఫిక్ అమలు పరికరాలు, డ్రంకెన్ డ్రైవ్ గుర్తింపు యంత్రాలు, స్పీడ్ లేజర్ గన్స్, బాడీ ప్రొటెక్షన్ సామగ్రి వంటి పరికరాలను ప్రదర్శించి వాటి వినియోగంపై అవగాహన కల్పిస్తున్నారు. అదేవిధంగా జైలు శాఖ తయారు చేసిన ఉత్పత్తులు, ప్రత్యేక ఆపరేషన్ పరికరాలు, పోలీసింగ్‌లో ఉపయోగించే ఆధునిక సాంకేతిక సామగ్రి ప్రదర్శనలు సందర్శకులను ఆకట్టుకుంటున్నాయి. పోలీస్ విధులలో ఉపయోగించే రక్షణ సామగ్రి, టెక్నాలజీ ఆధారిత పరికరాలపై సిబ్బంది, వారి కుటుంబ సభ్యులకు ప్రత్యక్ష వివరణలు అందిస్తున్నారు. పోలీస్ సిబ్బంది ఆరోగ్యం, సంక్షేమం, జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే ఈ ఎక్స్‌పో లక్ష్యమని అధికారులు తెలిపారు. క్రీడోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శన పోలీస్ కుటుంబాలకు ఉపయోగకరంగా మారిందని అభిప్రాయాలు వ్యక్తమవుతు న్నాయి. ఎక్స్‌పో శనివారం వరకు కొనసాగనుంది.

## సుల్తాన్ పూర్ గ్రామం పైన ఎందుకు ఇంత వివక్ష



లోకల్ గైడ్. దౌల్తాబాద్ కొడంగల్:దౌల్తాబాద్ మండల సుల్తాన్ పూర్ గ్రామనికి బాలంపెట్ గ్రామం నుంచి సుల్తాన్ పూర్ గ్రామ నికు 3 కిలోమీటర్స్ రోడ్డును ఒక్క కిలోమీటర్ మాత్రమే బిటి రోడ్డు వేసి మిగతా రోడ్డును వదిలేశారు గత ప్రభుత్వం లో ఎక్స్ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి బాలంపెట్ నుంచి నగసర్ గ్రామం వరకు రోడ్డు బిటి రోడ్డుకు 2 కోట్ల రూపాయల నిధులతో పనులు ప్రారంభిస్తే ఈ ప్రభుత్వం ఏర్పాటు అయినాక. అట్టి రోడ్డు పనులను అక్కడికక్కడే వదిలేసి. ఎక్కడో మిగిలిన రోడ్డు పనులను తీసుక వచ్చి బాలం పెట్ నుంచి సుల్తాన్ పూర్ వరకు 1కిలోమీటర్ రోడ్డు వేశారు అలాగే నగాసర్ నుంచి సుల్తాన్ పూర్ గ్రామం వరకు 1 కిలోమీటర్ మాత్రమే బిటి రోడ్డు వేశారు మిగతా రోడ్డున వదిలేశారు సుల్తాన్ పూర్ గ్రామంపైన ఎందుకు ఇంత వివక్షత చూపుతున్నారు ముఖ్యమంత్రి సుల్తాన్ పూర్ గ్రామానికి సంపూర్ణంగా రోడ్డు వెయ్యాలని గ్రామ పంచాయతీ వార్డ్ సభ్యులు జగతి అశోక్ ముదిరాజ్ కోరారు

## అంకిత స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయం.

- భవిష్యత్తులో పూర్తిగా ప్రజాసేవకు అంకితం కావాలి.
- పెద్దేముల్ గ్రామ సర్పంచ్ డివై నర్సింలు.
- విద్యార్థులకు బ్యాగులు, చెప్పులు, పలు సామాగ్రి అందజేత.




లోకల్ గైడ్/ తాండూర్: అంకిత స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయమని పెద్దేముల్ గ్రామ సర్పంచ్ డివై నర్సింలు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల (హరిజనవాడ)లో అంకిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ముఖ్య అతిథిగా హాజరై,విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాలలో నిరుపేద కుటుంబాలను గుర్తించి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సంస్థ అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. సంస్థ ద్వారా అందించిన బ్యాగులు, మ్యాట్ లు, చెప్పులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా విని భవిష్యత్తులో ఉన్నతంగా రాణించాలని అన్నారు. గ్రామ సర్పంచ్ గా తన సహకారం పాఠశాలకు ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అంకిత స్వచ్ఛంద సంస్థ జిల్లా కోఆర్డినేటర్ ప్రకాష్ కుమార్, గ్రామ ఉప సర్పంచ్ ప్రసాద్ , పాఠశాల హెడ్ మాస్టర్ రాజేష్,వార్డు మెంబర్ వెంకటేశ్, హెడ్ కానిస్టేబుల్ రఫీ, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ గౌసియా, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి గ్రామ పరిధిలో విద్యు త్ సమస్యలు పరిష్క రించాలి



నారాయణపేట ఫిబ్రవరి 19లోకల్ గైడ్,: ఉట్కూరు మండలం కొత్తపల్లి గ్రామం పరిధిలో విద్యుత్ లో వోల్టేజ్ ఇతర సమస్యలు పరిష్కరించాలని గురువారం విద్యుత్ ఎస్సీ నవీన్ ను కలిసి బి కే ఎస్ నాయకులు విన్నవించారు. గ్రామంలోని వివిధ వ్యవసాయ బోర్లకు విద్యుత్ కనెక్షన్లు ఉన్న కర్రల పై విద్యుత్తు లైన్లు తీసుకో వడం వల్ల ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందన్నారు. లూజ్ లైన్లో సిమెంటు స్తంభాలు అమర్చి రైతులకు విద్యుత్ పరికరాలను అమర్చి నాణ్యమైన విద్యుత్తు అందించాలని కోరారు. గ్రామంలో కొన్ని వీధుల వెంబడి ఇండ్లపై వైర్లు లూజు లైన్ ఉన్న సందర్భంగా ప్రత్యే కంగా స్తంభాలు ఏర్పాటుచేసి విద్యుత్ కనెక్షన్లు సరి చేయాలన్నారు. చాలా రోజుల నుండి స్థానిక ఏఈ, ఏడిఈ కలిసి కోరినా ఫలితం లేదన్నారు. వెంటనే మర మ్మత్తులు చేసి ఎలాంటి ఆటంకం లేకుండా విద్యుత్తు సరఫరా చేసి మాకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆర్.నర్సిములు,భారతీయ కిసాన్ సాంగ్ రాష్ట్ర జోనల్ కార్యదర్శి వెంకొబా,జిల్లా సహకార దర్శి మహిపాల్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు బాపనపల్లి రాము,వై.బాల్ రాం, కురువ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తున్న దాదాసాహెబ్ కాలనీ వాసులతో ప్రతిజ్ఞ చేయించిన ఎస్సై సృజన్.



దేవరుప్పుల(లోకల్ గైడ్) మండలకేంద్రంలోని దాదాసాహెబ్ కాలనీ పరిధిలో ఉన్న వాగు నుండి దాదాసాహెబ్ కాలనీ వాసులు అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతుండగా గురువారం రోజు దాదాసాహెబ్ కాలనీకి వెళ్ళి అక్రమ ఇసుక రవాణాను అరికట్టెందుకు వారితో ప్రతిజ్ఞ చేయించిన దేవరుప్పుల మండల ఎస్సై ఊర సృజన్ కుమార్. ఈ సందర్భంగా ఎస్సై చేయించిన ప్రతిజ్ఞలో 'మేము అనగా దాదాసాహెబ్ కాలనీ వాసులం. మేము ఇప్పటినుండి అక్రమ ఇసుక రవాణా జోలికి వెళ్ళము. ఒకవేళ ఎవరైనా వెళితే పోలీసువారికి తెలియజేస్తామని మీకు తెలియజేస్తున్నాము. అలాగే సంబంధిత అధికారుల అనుమతి లేనిదే ఇసుక రవాణా చేయమని మీకు తెలుపుతున్నాము. ఒకవేళ అనుమతులు లేకుండా ఇసుక రవాణాకు పాల్పడితే మాపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఇకపై అక్రమ ఇసుక రవాణా జోలికి వెళ్ళమని తెలియజేస్తూ మీకు ప్రతిజ్ఞ చేస్తున్నాము'. అని ఎస్సై ఊర సృజన్ కుమార్ ప్రతిజ్ఞ చేయించారు. వారి వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
తెలంగాణ
www.localguidenews.com


# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన వార్డు సభ్యులు బొమ్మరబోయిన రవళి రవి



పెద్ద వంగర (లోకల్ గైడ్)మండలంలోని అవుతాపురం గ్రామం లో ఇటీవల అనారోగ్యం తో మృతిచెందిన ఎండీ నాసర్ కుటుంబానికి గురువారం రోజున గ్రామ పార్టీ అధ్యక్షులు వార్డు సభ్యులు బొమ్మరబోయిన రవళి రవి 25 కేజీ ల బియ్యం,5 కే జీ ల వంట నూనే అందచేశారు. అనంతరం వారికి మనోధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీకు కాంగ్రెస్ పార్టీ అన్నీ విధాలుగా అండగా ఉంటుంది అని భరోసా ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం లో గ్రామ పార్టీ అధ్యక్షులు బొమ్మెరబోయిన రవి, మండల కాంగ్రెస్ పార్టీ ఎస్ సి సెల్ అధ్యక్షులు గద్దల స్వామి, గ్రామ బీసీ సెల్ అధ్యక్షులు కొండా అనిల్, కార్యదర్శి చాట్ల లచ్చినారీ,మైనార్టీ సెల్ అధ్యక్షులు ఒలిమియా, గ్రామ ఎస్ సి సెల్ అధ్యక్షులు గద్దల సుధాకర్, యూత్ అధ్యక్షులు గాదేరాజు వెంకటేష్,బోధేపల్లి సందీప్, బొమ్మెరబోయిన మహేందర్, గద్దల అశోక్, గాదేరాజు రోహిత్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యం వహిస్తున్న ఉపాధ్యాయులపై తక్షణ చర్యలు తీసుకోవాలని బీజేపీఏబీవీపీ డిమాండ్



మిడ్జిల్ ఫిబ్రవరి 19:(లోకల్ గైడ్ ): మిడ్జిల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో విద్యార్థుల సంఖ్య క్రమంగా తగ్గిపోతుండటంపై భారతీయ జనతా పార్టీ మిడ్జిల్ మండల శాఖ ఏబీవీపీ నాయకులు గురువారం ఆందోళన వ్యక్తం చేశారు. గత మూడు సంవత్సరాల క్రితం సుమారు 550 మంది విద్యార్థులు ఉన్న ఈ పాఠశాలలో ప్రస్తుతం విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిందని వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా డీఈఓ మహబూబ్‌నగర్ అధికారి పర్యవేక్షణలో పాఠశాలను సందర్శించిన బీజేపీ, ఏబీవీపీ నాయకులు మాట్లాడుతూ, సమయపాలన పాటించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కొందరు ఉపాధ్యాయులే దీనికి కారణమని ఆరోపించారు. పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకంతో చదువుకోడానికి వస్తుండగా, ఉపాధ్యాయులు బాధ్యతగా వ్యవహరించకపోవడం వల్ల విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోందని అన్నారు.రాజకీయ ప్రలోభాలకు లోనై కాలయాపన చేస్తున్న ఉపాధ్యాయులపై తక్షణ సస్పెన్షన్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే పాఠశాలలో నాణ్యమైన విద్య అందించగల సమర్థులైన ఉపాధ్యాయులను నియమించాలని, నకిలీ హాజరు లేదా నిర్లక్ష్య ధోరణి వల్ల విద్యార్థుల జీవితాలు దెబ్బతినకుండా చూడాలని కోరారు. మిడ్జిల్ హైస్కూల్‌ను ఆదర్శవంతమైనవిద్యాసంస్థగా తీర్చిదిద్దేందుకు తక్షణ చర్యలు అవసరమని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పల్లె తిరుపతి, మిడ్జిల్ మండల అధ్యక్షులు నరేష్ నాయక్, ఏబీవీపీ నాయకులు శేఖర్, భారత్ గౌడ్, పి. శేఖర్, అజయ్, సందీప్, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మిడ్జిల్‌లో ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

**శివాజీ స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పల్లె తిరుపతి**



మిడ్జిల్ ఫిబ్రవరి 19: (లోకల్ గైడ్ ):మిడ్జిల్ మండల కేంద్రంలో ఛత్రపతి శివాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న భారతీయ జనతా పార్టీ యువ మోర్చా జిల్లా అధ్యక్షులు పల్లె తిరుపతి మాట్లాడుతూ, ఛత్రపతి శివాజీ ఒక వ్యక్తి మాత్రమే కాదు, శక్తి స్వరూపుడు అని అన్నారు. ఆయన ఆశయాలను ప్రతి గ్రామానికి తీసుకెళ్లాలని, యువత శివాజీ స్ఫూర్తితో సమాజ సేవలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ప్రతి ఒక్కరిలో హైందవ చైతన్యం పెరగాలని, హైందవ సామ్రాజ్య స్థాపన కోసం కత్తి పట్టి యుద్ధం చేసిన శివాజీలా మనం యుద్ధం చేయాల్సిన అవసరం లేదని, అయితే ఆయన ఆశయాలను కొనసాగిస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా యువ మోర్చా నాయకులు, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. రాజేశ్వర్, మండల అధ్యక్షులు నరేష్ నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ వట్టెం భీమయ్య, నాయకులు పట్నం జంగయ్య, అంజి, అరవింద్, కావలి నరేష్, శేఖర్, యువజన సంఘ నాయకులు వడ్డే నవీన్, అజయ్, శేఖర్, బాజీ, సిద్ధు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ క్రీడల్లో జోరు కోనసాగిస్తూన్నా వరంగల్ కమిషనరెట్

**క్రీడాకారులకు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్... శుభాకాంక్షలు**



హనుమకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 19(లోకల్ గైడ్ న్యూస్):సైబారబాద్ కమిషనరేట్ పరిధిలో ప్రారంభమైన రాష్ట్ర పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ లో వరంగల్ కమిషనరేట్ పోలీస్ క్రీడాకారులు మూడవ రోజైన, గురువారం రోజున జోరును కోనసాగించారు. ఈ క్రీడల్లో ఇప్పటి వరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్‌కు చెందిన క్రీడాకారులు మొత్తం 42 పతకాలను సాధించగా ఇందులో 9 స్వర్ణ పతకాలు, రజత పతకాలు 15, కాంస్య పతకాలు 18 వున్నాయి. ఇప్పటి వరకు సాధించిన పతకాల్లో ప్రధానంగా అర్చరీ క్రీడల్లో పోలీస్ క్రీడాకారులు అద్భుత ప్రదర్శన చేస్తూ గురువారం రోజు ఇండియన్ ఒలంపిక్ విభాగంలో ఎస్.ఐ అనిల్ కుమార్ స్వర్ణం గెలుచుకోగా, మరో క్రీడాకారుడు చలపతి కాంస్య పతకాన్ని సాధించాడు. ఇదే అర్చరీ క్రీడాంశంలో టీం విభాగం వరంగల్ కమిషనరేట్ క్రీడాకారులు ఎస్.ఐ అనిల్ కుమార్, ఎస్.ఐ మహేందర్ కానిస్టేబుళ్ళు రాహుల్, చలపతి బృందం స్వర్ణ పతకాన్ని సాధించారు. మరో క్రీడాంశంలో హ్యామర్ త్రో లో కానిస్టేబుల్ సురేందర్ స్వర్ణ పతకం గెలుచుకోగా, వెయిట్ లిఫ్టింగ్‌లో మహిళా కానిస్టేబుల్ భువనేశ్వరి రజత పతకాన్ని సొంతం చేసుకుంది. పవర్ లిఫ్టింగ్ క్రీడలో కానిస్టేబుల్ కళ్యాణి రజతం, హెడ్ కానిస్టేబుల్ సుజాత, లత, కానిస్టేబుల్ సర్వేశ్ కాంస్య పతకాలను సాధించారు. అలాగే మరి కొన్ని క్రీడల్లో వరంగల్ పోలీస్ కమిషనరేట్ క్రీడాకారులు వివిధ క్రీడల్లో ఫైనల్స్ చేరుకోవడంతో పతకాలను ఖాయం చేసుకున్నారు. ఈ సందర్భంగా పతకాలను సాధించిన పోలీస్ క్రీడాకారులను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, టీం మేనేజర్ నాగయ్య క్రీడాకారులకు అభినందనలు తెలియజేసారు.

# శివాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో 43 యూనిట్ల రక్తం అందజేత



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా :శివాజీ జయంతి సందర్భంగా తిమ్మాజిపేట మండల కేంద్రంలోని శివాజీ సర్కిల్ వద్ద గురువారం నాడు శివాజీ యువజన సంఘం వారిచే నిర్వహించిన రక్తదాన శిబిరంలో యువజన సంఘ సభ్యులు 43యూనిట్ల రక్తాన్ని ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్ కుఅందజేశారు. తిమ్మాజిపేట శివాజీ యువజన సంఘం వారిచే నిర్వహించిన రక్తదాన శిబిరంను గ్రామ సర్పంచ్ కే.కవిత,శివాజీ యూత్ ప్రెసిడెంట్ బాలకృష్ణలు ప్రారంభించారు.యూత్ అధ్యక్షులు బాలకృష్ణ మాట్లాడుతూ నేటి సమాజానికి శివాజీ సేవలు ఎంతో స్ఫూర్తి దాయకమని అన్నారు. యూత్ సభ్యులు ఇచ్చిన 43 యూనిట్ల రక్తంను నాగర్ కర్నూల్ ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి ప్రభుత్వ బ్లడ్ బ్యాంకుకు ప్రత్యేక అంబులెన్స్ లో తరలించారు.సేకరించిన రక్తాన్ని అత్యవసర సేవలో రోగులకు ఉచితంగా అందజేస్తున్నామని బ్లడ్ బ్యాంక్ వైద్యాధికారి డాక్టర్ ఏ.రోహిత్ తెలిపారు. రక్తదానం చేసిన వారికి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ స్వామి,శివాజీ యువజన సంఘ సభ్యులు మల్లేష్,శివ, రఘు,శ్రీశైలం, గ్రామస్తులు లక్ష్మీనారాయణ,వేణుగోపాల్ గౌడ్,మాధావులు,ప్రదీప్, రామ్మోహన్,లింగం,బద్రీనారాయణ,ల్యాబ్ టెక్నీషియన్లు రాము, దత్తాత్రేయులు, నర్సింగ్ అధికారులు రామాంజనేయులు హరికృష్ణ, సిబ్బంది రామకృష్ణ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పేరేపల్లి లో చిన్నారి ప్రోగ్రామ్

**-గుడ్ టచ్ - బ్యాడ్ టచ్, పిల్లల బాల్య వివాహాలపై అవగాహన**



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఫిబ్రవరి 19 : సింగరేణి (కారేపల్లి ) మండలం పేరేపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో స్థానిక ప్రాథమిక వైద్యశాల మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్ /కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ పి. మాధవి చిన్నారి ప్రోగ్రాం ను కండక్ట్ చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఆడపిల్లపై జరగుతున్న అన్యాయాలు, అత్యాచారాలపట్ల జాగ్రత్తగా ఉండాలని ఎవ్వరైనా వ్యక్తులు పిల్లలపై చేతులు వేసిన్నప్పుడు అంటే గుడ్ టచ్ -బ్యాడ్ టచ్ అంటే సురక్షితమైన స్పర్శ, అసురక్షితమైన స్పర్శ (ప్రైవేట్ భాగాలు ), అపరిచితుల పట్ల ఎలా ప్రవర్తించాలో పిల్లలకు చక్కగా వివరించినారు. అదేవిధంగా ఎవ్వరైనా మీకు అసౌకర్యానికి గురించేసే తాకిడి ' బ్యాడ్ టచ్ ' అనీ పిల్లలు వారి శరీరం పై హక్కు, 'నో అనీ చెప్పడం, వారిపట్ల అనుమానాస్పదంగా అనిపిస్తే వెంటనే తల్లిదండ్రులకు /ఉపాధ్యాయులకు తెలియజేయాలనీ అన్నారు. అదేవిధంగా బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని వాటినీ అరికట్టాలని, ఇటువంటి కార్యక్రమాలు స్కూల్స్ లో, కమ్యూనిటీలో జరపడం ద్వారా లైంగిక వేధింపులు, బాల్య వివాహాలను అడ్డుకట్ట వెయ్యవచ్చని పిల్లలకి చక్కగా వైద్యురాలు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు, హెల్త్ సిబ్బంది ఏ ఎన్ ఎమ్. ఇ. కృష్ణవేణి, పి ఎల్ పి నాగమణి, ఆశవర్కర్స్ పి.రేణుక, పి.రాంబాయి, ఇ. బుచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పీఎం శ్రీ పాఠశాలల్లో నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా ,:పీఎం శ్రీ పథకం కింద జిల్లాలో ఎంపికైన 14 పాఠశాలల్లో చేపట్టిన నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఇంజనీరింగ్ మరియు విద్యాశాఖల అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్‌లోని తన పథకం కింద జిల్లాలో ఎంపికైన పాఠశాలల్లో నిర్మాణంలో ఉన్న 22 యూనిట్ల పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పీఎం శ్రీ పథకం క్రింద జిల్లాలోని పాఠశాలల్లో అదనపు తరగతి గదులు, ప్రయోగశాలలు (ల్యాబ్‌లు) మరియు ఇతర మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో చేపట్టిన పనులను రానున్న రెండు నెలల్లో పూర్తిచేసి, సంబంధిత బిల్లులను ఆన్‌లైన్‌లో సమర్పించాలని అధికారులను ఆదేశించారు.ఇప్పటివరకు వివిధ దశల్లో కొనసాగుతున్న నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించిన కలెక్టర్, పనుల నాణ్యతలో ఎలాంటి రాజీ పడకుండా సమయపాలనకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. పనులు త్వరితగతిన పూర్తి చేసి విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రమేష్ కుమార్, ఈడబ్ల్యూఐడిసి ఎస్.సి. రామచంద్ర రావు, సెక్టోరియల్ అధికారి వెంకటయ్య మరియు ఇతర ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి కార్యక్రమంలో మూడు చింతలపల్లి మున్సిపల్ చైర్మన్ రవి



మూడు చింతలపల్లి : లోకల్ గైడ్ : మేడ్చల్ జిల్లా మూడు చింతలపల్లి మున్సిపల్ కేంద్రంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జామ్ రవి మాట్లాడుతూ శివాజీ మహారాజ్ హిందూ సమాజానికి చేసిన సేవలు ఆయన చూపిన దారి ఎంతోమందికి స్ఫూర్తిదాయకం మన ఇంట్లో ప్రతి ఒక్కరూ శివాజీ మహారాజ్ ఆలోచనలు పునికిపుచ్చుకోవాలని హిందూ సమాజానికి మన వంతు కృషి అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నీరజ్ గౌడ్, లగిశెట్టి అరుణ్, గణేష్ బాబు, జహంగీర్ చారి, జెసిబి బాబు, వెంకటేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# నల్గొండ జిల్లా, కనగల్ మండలం ధర్వేశిపురం వద్ద రోడ్డు ప్రమాదం .

**నల్గొండ వైపు వెళుతున్న జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ స్పందించి దగ్గరుండి క్షతగాత్రుడి ని అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలింపు.**



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఫిబ్రవరి 19. (లోకల్ గైడ్). కొండమల్లేపల్లి లో నిర్వహించిన బత్తాయి రైతుల సమావేశంలో పాల్గొని నల్గొండకు తిరుగు ప్రయాణమైన జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ధర్వేశిపురం వద్దకు రాగానే అప్పుడే జరిగిన రోడ్డు ప్రమాదంలో



కనగల్ కు చెందిన యువకుడు పరుశురాం రక్తపు మడుగులో పడి ఉండగా గమనించి వాహనం దిగి వసిచ్చి తక్షణమే అంబులెన్స్ కు, పోలీసులకు సమాచారం అందించి క్షతగాత్రున్ని అంబులెన్స్ లో జిల్లా కేంద్రానికి పంపించారు. అంతేకాక ట్రాఫిక్ సమస్య ఏర్పడకుండా వాహనాలను దగ్గరుండి క్లియర్ చేయించారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రున్ని దగ్గరుండి అంబులెన్స్ లో ఆస్పత్రికి పంపించిన జిల్లా కలెక్టర్ మానవత్వానికి అందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఇన్ముల్ నర్వ గ్రామంలో ఘనంగా చత్రపతి శివాజీ జయంతి ఉత్సాహాలు.



లోకల్ గైడ్ కొత్తూరు.:కొత్తూరు మండలం ఇన్ముల్ నర్వ గ్రామంలో చత్రపతి శివాజీ 396వ జయంతిని హిందూ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వారు శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చత్రపతి శివాజీ హిందూ సామ్రాజ్యాన్ని నెలకొల్పిన గొప్ప వీరుడని ఆయన జీవితం నేటి యువతకు ఆదర్శమని వారు అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లలిత గోపాల్ నాయక్ , వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు, యువకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# పెంజర్ల గ్రామ పంచాయతీ 10 % భూమి అమ్మకానికి పాలకుల ఫిర్యాదుతో వెలుగు చూసిన అక్రమాలు..

**సిల్వర్ ఫ్రైడ్ వెంచర్ లో రూ.1 కోటి విలువైన భూమి**

**అక్రమాలు చేసే వారిపై చర్యలు తీసుకోవాలనీ పెంచల గ్రామ ఉపసర్పంచ్ శాంతన్ రెడ్డి డిమాండ్**

**కదలిన గ్రామపంచాయతీ పాలకవర్గం**



లోకల్ గైడ్ కొత్తూరు.:ఎన్నో ఏళ్ల క్రితం వెంచర్ చేసి అందులో 10% గ్రామపంచాయతీ స్థలాన్ని ప్రభుత్వానికి కేటాయించగా, సదరు విలువైన భూమిపై కొందరు అక్రమార్కులు కన్ను వేశారు. సందిట్లో సడే మీయగా వెంచర్ ప్లాన్ మార్చి ప్లాటుగా చూపించి దాదాపు 10 గుంటల పైచిలుకు భూమిని ప్లాట్లు చేసి అమ్మేందుకు రంగం సిద్ధం చేశారు. ఈ అక్రమాన్ని గమనించిన కొత్తూరు మండలం పెంజర్ల గ్రామ ఉపసర్పంచ్ మామిడి శాంతన్ రెడ్డి ఆధ్వర్యంలో పదిమంది గ్రామపంచాయతీ వార్డు సభ్యులు పెద్ద ఎత్తున మండల తహసిల్దార్ రవీందర్ రెడ్డికి గురువారం ఫిర్యాదు చేశారు. గ్రామపంచాయతీకి సంబంధించిన స్థలాన్ని తప్పుదారి పట్టించి అమ్ముకోవాలని చూస్తున్నారని దీనికి రిజిస్ట్రేషన్ కూడా సిద్ధమైందన్న సమాచారం తమ వద్ద పక్కాగా ఉండడంతో దీనిని అడ్డుకోవాలని గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ శాంతన్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు గ్రామ సభ్యులు ఫిర్యాదు చేశారు. గ్రామపంచాయతీ పాలకవర్గం రంగంలోకి దిగడంతో సెక్రటరీ గౌస్ సదరు వెంచర్ భూమిలో ప్లాటుగా మార్చిన వైనంపై పరిశీలించి పాలకవర్గం ఒత్తిడితో అక్కడ ప్రత్యేక సూచిక బోర్డును గ్రామపంచాయతీ స్థలంగా పాతించారు. సుమారు 12 గంటల గ్రామపంచాయతీ 10% స్థలం దాని విలువ కోటి రూపాయల పై మాట అని కొందరు ఇందులో కుట్ర చేసి సదరు భూమిని ఇతరులకు రిజిస్ట్రేషన్ చేసే విక్రయించేందుకు ఓ మాఫియా ప్రయత్నిస్తుందని గ్రామ ఉపసర్పంచ్ శాంతన్ రెడ్డి మీడియాకు ఫిర్యాదు చేశారు. తనతో పాటు గ్రామపంచాయతీ వార్డు సభ్యులు మామిడి భారతమ్మ, కాటం రమాదేవి, డి మహబూబ్ జి, కే వసంత చారి, రామునంట్ల రాములు, షేక్ హార్బల్, మంద మాధవి, ఏ మాధవి, శారద, గ్రామ కార్యదర్శి గౌస్, గ్రామ పెద్దలు మంద శీను, కావలి శేఖర్, వన్ని జంగయ్య, షమియోద్దీన్‌తదితరులు కలిసి తహసిల్దార్ రవీందర్ రెడ్డి కి లికిత పూర్వక ఫిర్యాదు చేసినట్లు ఉపసర్పంచ్ శాంతన్ రెడ్డి తెలిపారు.

# కార్యాలయ రికార్డులను పక్కగా నిర్వహించాలి.

**జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్**



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 19. (లోకల్ గైడ్)కార్యాలయ రికార్డులను పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు.గురువారం ఆయన కొండమల్లేపల్లి తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయ డిప్యూటీ తహసిల్దార్ తో సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. కంప్యూటర్ సెక్షన్, ఇతర విభాగాల సహాయకుల వద్దకు వెళ్లి రికార్డులు, ఫైళ్లు, తదితర వివరాలను అడిగారు. అంతేకాక భూ భారతిలో ఎన్ని ఫైల్స్ పెండింగ్ లో ఉన్నాయని ? సంబంధిత సెక్షన్ క్లర్క్ ను ఆరా తీశారు. సిబ్బంది కార్య స్థానంలో ఉండాలని చెప్పారు. కార్యాలయ రికార్డులు పక్కాగా నిర్వహించాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. కొత్త రేషన్ కార్డు నిమిత్తం పెల్లిపాకలకు చెందిన పాక వెంకటయ్య కార్యాలయానికి రాగా, వివరాలను అడిగి తెలుసుకుని వెంకటయ్య దరఖాస్తు పరిశీలించి చర్యలు తీసుకోవాలని డి టి కి సూచించారు.

# ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన ఎమ్మెల్యే మదన్ మోహన్



లోకల్ గైడ్ తెలంగాణ కామరెడ్డి ప్రతినిధి :ఎల్లారెడ్డి నియోజకవర్గం, తాడ్వాయి మండల కేంద్రంలో మహనీయుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన వేడుకల్లో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ గారు శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, దేశానికి శివాజీ మహారాజ్ చేసిన సేవలు, ధైర్యసాహసాలు యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. సమాజంలో దేశభక్తి, ధర్మనిరతికి ఆయన జీవితం మార్గదర్శకమని తెలిపారు.కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చత్రపతి శివాజీ రూపొందించిన బాటలో మతసామరస్యాన్ని కాపాడుకుందాం సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్

**సిపీఎం ఆధ్వర్యంలో ఘనంగా బహుజనుల రాజు చత్రపతి శివాజీ జయంతి**



లోకల్ గైడ్ తెలంగాణ కామారెడ్డి ప్రతినిధి :చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి కార్యక్రమాన్ని సిపిఎం ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించడం జరిగింది దానిలో భాగంగా శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించడానికి శివాజీ వీరోచిత పోరాటం చేశాడని అన్నారు ఆ పోరాటంలో శివాజీ కూడా కుల వివక్షకు గురయ్యాడని ఆయన పట్టాభిషేకానికి పీష్వా బ్రాహ్మణులు ముందుకు రాకపోవడంతో కలకత్తా నుండి గంగాభట్ అనే బ్రాహ్మణుని పిలిపించి శివాజీ ఉన్న బరువు గల బంగారం ఇస్తేనే పట్టాభిషేకం చేస్తామని అనడంతో బంగారం ఇచ్చిన కూడా కాలి బొటన వేలుతో తిలకం దిద్ది పట్టాభిషేకం చేశారని గుర్తు చేశారు. అంతటి శివాజీ మహారాజ్ నే వివక్షకు గురిచేసిన చరిత్ర పీష్వా బ్రాహ్మణులదని అన్నారు శివాజీ చేసిన పోరాటం అణచివేయబడ్డ ప్రజల కోసం, మరాఠా సామ్రాజ్య కోసం చేశారని కేవలం ఒక మతం కోసం కాదని అన్నారు ఆయన సైన్యంలో సర్వ సైన్యాధ్యక్షులుగా ముస్లింలను నియమించారని అది అందరూ గుర్తుపెట్టుకోవాలని అన్నారు . శివాజీ పోరాటం రాజ్య స్థాపన లక్ష్యమే కానీ మత రాజ్యాన్ని స్థాపించడం కాదని అన్నారు. బహుజనుల ఆరాధ్య స్ఫూర్తి చత్రపతి శివాజీ మహారాజ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వెంకట్ గౌడ్, సిఐటియు జిల్లా కార్యదర్శి ముదం అరుణ్ భారతీయ విద్యార్థి మోర్చా నాయకులు విట్టల్ ఎస్ఎఫ్ఐ నాయకులు రాహుల్ నితిన్ సాయి నవీన్ సిద్దు తదితరులు పాల్గొన్నారు.

# బల్దియాపై గులాబీ జెండా ఎగరేస్తాం

రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో అన్ని స్థానాలు మనవే: మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతరెడ్డి

చందానగర్‌లో ఘనంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జన్మదిన వేడుకలు



లోకల్ గైడ్ :చందానగర్: కూకట్‌పల్లి హ్యాట్రిక్ ఎమ్మెల్యే, శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి మాధవరం కృష్ణారావు జన్మదిన వేడుకలను చందానగర్‌లో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు శేరిలింగంపల్లి



నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. అభిమానుల కోలాహలం మధ్య నవతరెడ్డి పెద్ద ఎత్తున కేక్ కట్ చేసి, ఎమ్మెల్యే కృష్ణారావుకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బొబ్బ నవతరెడ్డి మాట్లాడుతూ.. మాధవరం కృష్ణారావు లాంటి అనుభవజ్ఞుడైన నాయకుడి మార్గదర్శకత్వంలో శేరిలింగంపల్లిలో బీఆర్ఎస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. కృష్ణారావు సమర్థవంతమైన నాయకత్వంలో, కార్యకర్తల కృషితో రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్లను కైవసం చేసుకుంటామని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో గులాబీ పార్టీ సత్తా చాటేలా సైనికుల్లా పని చేయాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమం అనంతరం వేడుకలకు విచ్చేసిన నాయకులు, కార్యకర్తలు, అభిమానుల కోసం నిర్వాహకులు భారీ ఎత్తున భోజన ఏర్పాట్లు చేశారు. ఈ వేడుకల్లో నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల ముఖ్య నాయకులు, పెద్ద సంఖ్యలో మహిళలు, యువజన విభాగం నేతలు, బీఆర్ఎస్ కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ధైర్యం, న్యాయం, ధర్మం, ఆత్మగౌరవానికి స్ఫూర్తి ప్రదాత శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్

తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి మాజీ జెడ్పిటిసి





కేశంపేట్‌లోకల్ గైడ్ :( పయనించే సూర్యుడు ఫిబ్రవరి 19 షాద్ నగర్ నియోజకవర్గం ఇన్చార్జ్ నరేందర్ నాయక్)పాపిరెడ్డిగూడ గ్రమంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన భూమి పూజ కార్యక్రమం శివాజీ యూత్ ఆధ్వర్యంలో కేశంపేట్ మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా మాట్లాడుతూ.. దార్శనిక నాయకుడు, అసాధారణ నిర్వాహకుడు, వ్యూహాత్మక ఆలోచనాపరుడు మరియు స్వరాజ్య విజేతకు మనం గౌరవంగా నమస్కరిస్తాము. ఆయన ధైర్యం మనకు స్ఫూర్తినిస్తుంది, ఆయన పాలన మనల్ని నడిపిస్తుంది మరియు ఆయన న్యాయం మరియు ఆత్మగౌరవ స్ఫూర్తి మన సమాజాన్ని బలోపేతం చేస్తుంది అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శశిరేఖ యాదయ్య, ఉపసర్పంచ్ తాండ్ర జ్యోతి నరేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి, లక్ష్మీనారాయణ, తాండ్ర రమేష్ రెడ్డి, పర్వతాలు, నర్సింలు, యాదయ్య, కే నర్సింలు, వార్డ్ మెంబర్స్, సురేష్, నందు, రవి, శ్రీను, నరేందర్, ప్రవీణ్, చిన్న, ఛత్రపతి శివాజీ యూత్ కమిటీ మెంబర్స్, గ్రామ యువకులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పి ఎం ధన ధాన్య యోజనతో రైతులు లబ్ధి చేకూర్చాలి ఆయ సీడ్స్ పరిశోధన డైరెక్టర్ పొన్ను స్వామి



నారాయణపేట ఫిబ్రవరి 19లోకల్ గైడ్ ::రైతు ప్రయోజనం కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చి న పి ఎం ధన ధాన్య యోజన తో రైతులకు లబ్ది చేకూర్చా లని ఆ పథకం ప్రత్యేక అధికా రి డాక్టర్ పొన్ను స్వామి అధికారులకు సూచించా రు. ఈ పథకంపై ప్రత్యేక అధికారి భారత ప్రభుత్వ ఆయిల్‌సీడ్స్ పరిశోధన డైరెక్టర్ డా. పొన్నుస్వామి గురువారం నారాయణపేట జిల్లాను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో కలెక్టర్ సిక్తా పట్నాయక్ తో కలిసి నిర్వహించిన సమీక్ష సమావేశంలో పీఎండీడీకే వై పథకం అమలు పురోగతిని సమగ్రంగా పరిశీలించారు. జిల్లా స్థాయి అధికారులు పథకం అమలుపై వివరాలను శాఖల వారీగా నివేదించగా డా. పొన్నుస్వామి కార్యక్రమం మరింత సమర్థవంతంగా అమలు చేయాలని సూచన లు చేశారు. పథకం మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి అవసరమైన ప్రతిపాదనలను శాఖల వారీగా పంపించాలని ఆదేశించారు. ఆ పథకం పరిధిలోని వ్యవసాయ, మత్స్య, పాడి పరిశ్రమ, కో-ఆపరేటివ్, గ్రామీణాభి వృద్ధి, ఉద్యాన శాఖల అధికారులతో సుదీర్ఘంగా చర్చించి, అమలు కు అవ సరమైన సలహాలు ఇచ్చారు. అంతకు ముందు డా.పొన్ను స్వామి మరికల్ మండలం లోని కూరగాయలు, ఆయిల్ పామ్, మొక్క జొన్న పంట పొలాలను సందర్శించి, రైతు లతో ప్రత్యక్షంగా మాట్లాడా రు. పంటల స్థితిగతులు, సాగు పద్ధతులు, ఉత్పాద కత, ఎదురవుతున్న సమ స్యలు వంటి అంశాలపై రైతుల అభిప్రాయాలు తెలుసుకుని, అధికారులతో చర్చించి సూచనలు అందించారు. పథకం అమలు పై జిల్లా అధికారులు, రైతుల నుంచి అభిప్రాయాలు, సూచ నలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి సాయిబాబా, డిఆర్డిఓ మొగులప్ప, జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్, కోపరేటివ్ జిల్లా అధికారి ప్రసాద్ రావు, జిల్లా వెటర్నరీ & పశుసంవర్ధక అధికారి ఈశ్వర్ రెడ్డి, నాబార్డ్ ఏజీఎం షణ్ముఖ చారి, ఎల్డీఎం విజయకుమార్, డిపిఓ సుధాకర్ రెడ్డి, సైంటిస్ట్ రాజేంద్ర కుమార్, సమితి సభ్యులు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు ఏకాగ్రతతో చదివి లక్ష్యం సాధించాలి

ప్రిన్సిపాల్ రామకృష్ణ




నారాయణపేట ఫిబ్రవరి 19లోకల్ గైడ్ :విద్యార్థులు ఏకాగ్రతతో చదివి లక్ష్యం సాధించాలని నారాయణపేట శ్రీ సాయి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రామకృష్ణఅన్నారు. గురువారం కళాశాలలో ఇంటర్మీడి యట్ చదువుతున్న ద్వితీ యుయ సంవత్సరం విద్యార్థు లకు వీడ్కోలు సమావేశం ప్రైవేటు ఫంక్షన్ హాల్లోయూత్ ఫెస్ట్ పేరిట ఘనంగా శ్రీ సాయి జూనియర్ కళాశాల నిర్వ హించింది. ఈ సంద ర్భంగా ఈ సంవత్సర కాలం పాటు వివిధ దినోత్సవల సంద ర్భంగా నిర్వహించిన స్పోర్ట్స్ ఫెస్ట్,కల్చరల్ పేస్ట్,క్రికెట్ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మాట్లా డుతూ విద్యార్థి లోకం కొత్త కొత్త ఆలోచనలతో నూతన ఆవిష్కరణలను ఏకాగ్రతతో సాధించాలని కోరారు. మనిషి భవిష్యత్తును తీర్చిదిద్దేది కేవలం చదువు మాత్రమేనని అన్నారు. అందుకు గాను చదువును నిర్లక్ష్యం చేయ కుండా ఉన్నత స్థానాలకు చేరాలని ఆకాక్షించారు. నారాయణపేటలో దాదాపు 25 సంవత్సరాల నుండి తక్కువ ఫీజుతో నాణ్యమైన ఇంటర్ విద్యను నైతిక విలువలతో అందజేస్తు న్నామని అన్నారు. యూత్ ఫెస్ట్ కార్యక్రమంలో విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్య క్రమంలో శ్రీ సాయి జూనియర్ కళాశాల యాజమాన్యం జనార్దన్ రెడ్డి,శంకర్ శశి కుమార్, రఘుపతి రెడ్డి, గరిడీ రఘుపతి, కళాశాల అధ్యాపక బృందం రవి బాబు,రాజు, వెంకట్ రెడ్డి, కృష్ణయ్య,రాజశేఖర్, దీపక్,రామస్వామి, చంద్ర శేఖర్, విశ్వనాథ్, ఉమా, కవిత, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు జాగ్రత్తలు పాటించాలి




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 19. (లోకల్ గైడ్). పురుగుమందుల పిచికారిలో జాగ్రత్తలు పాటించాలని నల్లగొండ మండలం బుద్ధారం గ్రామ సర్పంచ్ టి.వెంకట్ రెడ్డి అన్నారు. గురువారం గ్రామంలో ఇన్ సెక్టిసైడ్స్ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో ప్రోడక్ట్ స్టే వార్డ్ షిప్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ పంట చేలలో పురుగు మందులు స్ప్రే చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఉదయం సాయంత్రం వేళల్లో కొట్టాలని, కంపెనీ మందులు, స్ప్రేయర్లు వాడాలని పేర్కొన్నారు. కంపెనీ సేల్స్ ఎగ్జిక్యూటివ్ సత్యనారాయణ మాట్లాడుతూ రైతులు తగు మోతాదులో మాత్రమే పురుగు మందులు పిచికారీ చేసి పర్యావరణ పరిరక్షణకు పాటు పడాలని, ఆధునిక పద్ధతుల్లో పంటల సాగు చేస్తున్నప్పటికీ అవగాహన ముఖ్యమని, పూర్తి స్థాయిలో పంటలకు పిచికారీ చేయాలంటే స్ప్రేయర్ పంపులతోనే సాధ్యమని తెలిపారు. పురుగు మందులు పిల్లలకు అందకుండా చూడాలని, ఆహారపదార్థాలకు దూరంగా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ యాదయ్య, రిప్రజెంటిటివ్ రవికుమార్, అడ్వయిజర్స్ ప్రశాంత్, మనోజ్ , రైతులు పాల్గొన్నారు.

# చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా కొత్తగూడెం జిల్లా శివసేన పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా ర్యాలీ




కొత్తగూడెం : లోకల్ గైడ్ :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫిబ్రవరి 19 పరివర్తనవాజ్ టౌన్ చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా కొత్తగూడెం జిల్లా శివసేన పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జిల్లా సెక్రెటరీ ప్రముఖ యోగ గురువులు సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ చేసిన ఎన్నో మంచి కార్యక్రమాలు భావితరాలకు ఉపయోగపడేలా ఉన్నాయని, ఇలాంటి కార్యక్రమాలు మునుముందు ఎన్నో జరుపుకోవాలని, ఇంత మంచి కార్యక్రమాన్ని చేపట్టిన శివసేన పార్టీ తరపున ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన కొత్తగూడెం అధ్యక్షులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనాథలకు అభాగ్యులకు వితంతువులకు వృద్ధులకు దివ్యాంగులకు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించి, తన మానవత్వాన్ని చాటుకున్నారు. ఇంత మంచి కార్యక్రమానికి తమను ఆహ్వానించి నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రముఖ యోగ గురువులు గుమలాపురం సత్యనారాయణ మాట్లాడుతూ తమ పార్టీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించి ఆహ్వానించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు. ఇదే విధంగా అనేక కార్యక్రమాలు నిర్వహించి ఈ తరం విద్యార్థిని, విద్యార్థులు చదువుతోపాటు మంచి లక్షణాలతో కలిగి మాధవ సేవే మాధవ సేవ అన్న చందంగా నడవాలని సూచించారు. ఈ కార్యక్రమం జరిపిన వారికి తమ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పెద్దలు, చిన్నలు అందరూ పాల్గొని విజయవంతం చేశారు.

# ఎం పీ నిధులతో చేతి పంపు ఏర్పాటు




ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఫిబ్రవరి 19 : కారేపల్లి మండల పరిధిలోని పొలంపల్లి తండా గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఖమ్మం ఎంపీ రఘురామిరెడ్డి సహకారంతో హనుమాన్ గుడి వద్ద హ్యాండ్ బోర్‌ను ఏర్పాటు చేసినట్లు పిఎస్ఆర్ యూత్ అధ్యక్షులు జర్పల ధోని నాయక్ సర్పంచ్ హేమలత తెలిపారు. బోర్ డ్రిల్లింగ్ పనులను సర్పంచ్ ధారావత్ హేమలత చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ హేమలత మాట్లాడుతూ.. గ్రామ ప్రజల సమస్యలను అర్థం చేసుకుని వెంటనే స్పందించి ఎంపీ దృష్టికి తీసుకెళ్లిన ధోనీ నాయక్‌ను అభినందించారు. గ్రామ అభివృద్ధే తమ లక్ష్యమని, ముందు ముందు గ్రామంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు గుగులోతు సక్రు, ధారావత్ బద్రునాయక్, ఉప సర్పంచ్ గుగులోతు సర్వన్, వార్డు సభ్యులు లావణ్య, రమేష్, కవిత, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భీముడు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కల్యాణ్, గ్రామ పెద్దలు ధారావత్ భద్య, భూక్యా బద్రు, గుగులోతు భీముడు, మునీరాం, రమేష్, భూక్యా బాలు, లాలు, లక్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# బొడ్డుపల్లి లక్ష్మి శ్రీనివాస్ నల్లగొండ కార్పొరేటర్ కి సన్మానం.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఫిబ్రవరి 19 .(లోకల్ గైడ్)తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం రాష్ట్ర కోశాధికారి ఆమంచి రాజలింగము , రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేశం , జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బొడ్డుపల్లి లక్ష్మి శ్రీనివాస్ నల్లగొండ కార్పొరేటర్ కి వారి నివాసం నందు సన్మానించడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమంలో జిల్లా కోకన్వీనర్ గంగాధరి వెంకటేశ్వర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి రమేష్, చిట్టిమల దశరథ, నిదానంపల్లి వెంకటస్వామి, భక్తుల కృష్ణయ్య,ఆమంచి వెంకటేశ్వర్లు, ఆమంచి శ్రీనివాస్, ఆమంచి శరత్ అరూరి బాలనరసయ్య, చిట్టి మల్ల ఆంజనేయులు, నీలకంఠం శేఖర్, నల్లగొండ నియోజకవర్గం ఇంచార్జ్ నిమ్మనగోటి శ్యాంప్రసాద్, నాగార్జునసాగర్ నియోజకవర్గ ఇన్చార్జి ఎలిజాల వెంకన్న, కట్టంగూర్ మండల కన్వీనర్ నిమ్మనగోటి సత్తయ్య, మట్టి శెట్టి బిక్షం, నిమ్మనగోటి వెంకన్న, కంభంపాటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు..

# శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం



తొర్రూరు(లోకల్ గైడ్ )డివిజన్ కేంద్రంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ 24వ వార్షిక బ్రహ్మోత్సవాలు గురువారం ఉదయం విశ్వక్సేన ఆరాధనతో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు ఓలేటి యాదగిరాచార్యులు, స్థానాచార్యులు,ఆరుట్ల శ్రీకాంత చార్యులు, మాట్లాడుతూ కలౌ వెంకటనాయక అన్న సూక్తి ప్రకారం భక్తజన కల్పతరువు ఆ వెంకటేశ్వరుడే అనునది నిత్యసత్యమైన విషయమని అన్నారు. ఆ వైకుంఠ నాథుడైన శ్రీమన్నారాయణ భక్తానుగ్రహణం కై శేషాచలంపై ఆవిర్భవించి భక్తుల ఆపదలను తీర్చుతూ సకల సంపదలను ప్రసాదించుచు సకల భూమండల జనులకు ఆరాధ్యుడు అయినాడని అన్నారు. ఈ ప్రాంతంలో 24 సంవత్సరాల క్రితం స్వామివారు కొలువై ఉన్నారని అనుదినం భక్తుల కోరికలు తీర్చుతు కొంగుబంగారమై ఉన్నాడని స్వామివారి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహింపబడుతున్నాయని అన్నారు. ఆలయ నిర్వాహకులు డాక్టర్ కుందూరు రాజేందర్ రెడ్డి, వికాస తరంగిణి తొర్రూర్ కోఆర్డినేటర్ గీతారెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆలయంలో విశేష కార్యక్రమాలను భక్తుల సహకారంతో నిర్వహించబడుతున్నాయని, ఈ సంవత్సరం కూడా వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని నేడు ధజారోహణము సాయంత్రం విష్ణు సహస్రనామ పారాయణము దేవత ఆహ్వానము శనివారం ఉదయం పట్నాలు సాయంత్రం స్వామివారి కల్యాణ మహోత్సవం కన్నుల పండుగ నిర్వహించబడుతుందని ఆదివారం రోజున మహా పూర్ణాహుతి, చక్రతీర్థము తదితర కార్యక్రమాలు నిర్వహించబడుతుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి అనుగ్రహానికి పాసులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గీతారెడ్డి, మంజుల, శోభ అన్నపూర్ణ, ఇమ్మడి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ ఉద్యోగుల యూనియన్ కు, ఉద్యోగులకు అండగా ఉంటాం

నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.ఫిబ్రవరి 19. (లోకల్ గైడ్ ) వైద్య శాఖలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలను మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లిమేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రజారోగ్య వైద్య ఉద్యోగుల సంఘం(ఐఎన్టీయూసీ 3194) ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన మేయర్ ని శాలువాలు, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. పట్టణ మొదటి మేయర్ గా మహిళ ఎన్నిక కావడం ఆరోగ్య శాఖ మహిళా ఉద్యోగులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్రెడ్డి, కాంగ్రెస్ పట్టణాధ్యక్షులు గుమ్మల మోహన్రెడ్డి, జిల్లా అధ్యక్షులు భైరబోయిన బిక్షం, యూనియన్ గౌరవ సలహా దారులు జామలుద్దీన్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భారతి, జిల్లా కార్యదర్శి విశ్వనాథుల నర్సింహా చారి, కోశాధికారి మధుసూదన్, డివిజన్ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, చీఫ్ వైస్ ప్రెసిడెంట్ కొడదల రాములు, నళిని, పద్మా రెడ్డి, మంజుల, శిరీష, అలివేలు, కిరణ్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

# కుష్ఠు వ్యాధి సోకిన వారిపట్ల ప్రేమా, శాసనుభూతి చూపించాలి- జాతీయ మానవ హక్కుల కమీషన్ ప్రతినిధి డాక్టర్ ప్రదీప్తా కుమార్ నాయక్.



రంగారెడ్డి జిల్లా బ్యూరో 19, ( లోకల్ గైడ్ ): కుష్ఠువ్యాధి సోకి వ్యక్తుల పట్ల ప్రేమా సానుభూతిచూపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని జాతీయ మానవ హక్కుల కమిషన్ ప్రతినిధి డాక్టర్ ప్రదీప్తా కుమార్ నాయక్ అన్నారు. మానవ హక్కులు, వారికి అందుతున్న సేవలు, వివిధ ప్రభుత్వ పథకాల తనిఖీలో భాగంగా రంగా రెడ్డి బాలాపూర్, లేమూరులలో జాతీయ మానవ హక్కుల బృందం పర్యటించారు. ముందుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు చెందిన సిబ్బంది, ఆశ కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి తన పర్యటన ఉద్దేశాన్ని, కుష్ఠు వ్యాధి సోకిన వారిపట్ల ప్రేమతో, సానుభూతితో వ్యవహరించవలసిన అవసరాన్ని, వారి మానవ హక్కుల పరిరక్షణకు తీసుకోవలసిన చర్యలపై డాక్టర్ ప్రదీప్తా కుమార్ వివరించారు. కుష్ఠు వ్యాధి సోకిన వ్యక్తులను స్వయంగా కలిసి, వారితో మాట్లాడారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు చెందిన కుష్ఠు వ్యాధి గ్రస్థులకు చెందిన రికార్డులను తనిఖీ చేసి అవసరమైన సూచనలు చేశారు. డా. ప్రదీప్తా కుమార్ నాయక్ వెంట, రాష్ట్ర లెప్రసి అధికారి,డా. జాన్ బాబు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. లలితా దేవి, అదనపు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి ( లెప్రసి ) డా. పాపా రావు, కందుకూరు ఉప జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి, డా. గీతా, వైద్యాధికారులు డా. బాలమణి, డా. స్వరూప, జిల్లా పారా మెడికల్ అధికారి శ్రీమతి సులోచన, పారా మెడికల్ అధికారులు, సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు

# హిందూ ధర్మాన్ని ప్రపంచదేశాలకు చాటిచెప్పిన మహనీయుడు ఛత్రపతి శివాజీ మహారాజ్

బిజెపి రాజేంద్ర నగర్ నియోజకవర్గం ఇంచార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి.




రాజేంద్ర నగర్ ఫిబ్రవరి 19, ( లోకల్ గైడ్ ): హిందూ ధర్మాన్ని ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన మహనీయుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని బిజెపి రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని బృందావన్ కాలనీ లో ఛత్రపతి శివాజీ మహారాజ్ యూత్ కమిటీ సభ్యులు నిర్వహించిన చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఆయన ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హిందూ ధర్మమని ప్రపంచ దేశాలకు చాటిన మహనీయుడు ఛత్రపత్ శివాజీ మహారాజ్ అని తెలిపారు. ముందుగా ఛత్రపత్ శివాజీ మహారాజ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళు లు అర్పించారు. చత్రపతి శివాజీ మహారాజ్ ను ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో అడుగు జాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ పాండు యాదవ్ రావుల భాస్కర్ దయానంద్ సతీష్ నర్సిరెడ్డి శంకర్ రెడ్డి మధుసూదన్ రెడ్డి సూర్యకాంత్ విజయ్ కిషన్ జయరాం మల్లికార్జున్ గున్వంత్ రావు జైరాం యాదగిరి కిషన్ మాస్టర్ అంగద్ భాయ్ అధిక సంఖ్యలో యువకులు స్థానికులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

## వాషింగ్టన్‌లో తొలి శాంతి మండలి సమావేశం




వాషింగ్టన్ : అంతర్జాతీయ ఘర్షణలను పరిష్కరించుకునేందుకు అమెరికా అధ్యక్షుడు ఇటీవలే బోర్డ్ ఆఫ్ పీస్ (శాంతి మండలి)ని ఏర్పాటు చేశారు. ఫిబ్రవరి 19వ తేదీ వాషింగ్టన్‌లో ట్రంప్ అధ్యక్షతన శాంతి మండలి సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి అర్జెంటీనా అధ్యక్షుడు జేవియర్ మిలేతో సహా 20కి పైగా ప్రతినిధులు, పలువురు నేతలు హాజరు కానున్నారు. ఈ సమావేశంలో గాజా ప్రాంతంలో అంతర్జాతీయ సైనిక దళ మోహరింపుకు సంబంధించిన వివరాలపై దృష్టి సారించే అవకాశం ఉందని మీడియా వర్గాలు పేర్కొన్నాయి. కాగా, ఈ శాంతి మండలిలో యుఎఇ, సౌదీ అరేబియా, ఈజిప్టు, ఖతర్, టర్కీ, అర్జెంటీనా, పరాగ్వేలు చేరాయి. ఈ దేశాల నేతలు ఈ సమావేశంలో పాల్గొనే అవకాశం ఉంది. ఈ కౌన్సిల్‌లో అమెరికాకు మద్దతుగా నిలిచింది ఇజ్రాయిల్‌నే. కనుక కచ్చితంగా ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహు ఈ సమావేశంలో పాల్గొంటారు. మెక్సికో, రొమేనియా, ఇటలీ, చెక్ రిపబ్లిక్‌లు పాల్గొంటాయి. అమెరికా మిత్ర దేశాలు, అనేక మధ్యప్రాచ్య దేశాలు, అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలు ఈ కౌన్సిల్ చేరినప్పటికీ.. జాగ్రత్తగా వ్యవహరిస్తున్నాయి. .

## కరాచిలో గ్యాస్ లీకేజీ అయి పేలుడు : 16 మంది మృతి




కరాచి : పాకిస్తాన్ కరాచిలో ఓ నివాస భవనంలో గురువారం ఉదయం గ్యాస్ లేకేజి కారణంగా పేలుడు సంభవించింది. ఈ పేలుడు వల్ల 16 మంది మంది మృతి చెందారు. మృతుల్లో చాలామంది చిన్నారులున్నారు. 14 మంది గాయాలపాలయ్యారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసు అధికారి జామ్‌షెడ్ అషెర్ మాట్లాడుతూ.. 'ఓల్డ్ సోల్జర్ బజార్ ప్రాంతంలో ఉన్న భవనంలోని మొదటి అంతస్తులో ఈరోజు ఉదయం 4.30 గంటల సమయంలో పేలుడు సంభవించింది. ఈరోజు రంజాన్ మాసం ప్రారంభం కానుంది. అందుకే తెల్లవారుజామున ముస్లింలు సెహ్రీ (ఉపసవాసం సందర్భంగా తెల్లవారుజామున తీసుకునే ఆహారం) సందర్భంగా అందరూ మేల్కొని ఉన్నారు. ఈ సమయంలోనే ఈ పేలుడు సంభవించింది' అని ఆయన అన్నారు. కాగా, ఈ ఘటన గ్యాస్ లీకేజీ వల్లనే జరిగిందని ఓ పోలీసు అధికారి పేర్కొన్నారు. కరాచిలో గ్యాస్ కొరత తీవ్రస్థాయిలో ఉంది. చాలామంది తక్కువ ఆదాయం వస్తున్న వారు. తమ ఇళ్లల్లో లిక్విడ్ పెట్రోలియం గ్యాస్ సిలిండర్‌లను ఉపయోగిస్తున్నారు. సంఘటనా స్థలం నుంచి 14 మృతదేహాలను స్వాధీనం చేసుకున్నామని పోలీస్ సర్జన్ డాక్టర్ సమయా సయ్యద్ ధృవీకరించారు. క్షతగాత్రులు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ పేలుడు కారణంగా భవన నిర్మాణంలో ఒక భాగం కూలిపోయింది. రెస్క్యూ ఆపరేషన్స్ చేపట్టి.. ఘటనలో స్థలంలో ఇంకెవరి మృతదేహాలున్నాయేమోనని వెతుకుతున్నట్లు చీఫ్ ఫైర్ ఆఫీసర్ హుమాయున్ ఖాన్ అన్నారు. మృతుల్లో రెండేళ్లు నుంచి 17 ఏళ్ల మధ్య వయసు గల తొమ్మిది మంది పిల్లలున్నారు. గాయపడిన వారిలో కూడా ఏడుగురు పిల్లలున్నారు. కేవలం నెల రోజుల వ్యవధిలోనే కరాచిలో జరిగిన రెండవ అతిపెద్ద విషాదం ఇది. గత నెలలో సద్దార్ ప్రాంతంలోని హోల్‌సేల్ రిటైల్ మార్కెట్ అయిన గుల్ షాపింగ్ ప్లాజా బేస్‌మెంట్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో 79 మంది మృతి చెందారు. అనేక మంది గాయాలపాలయ్యారు.

## జార్ఖండ్ పట్ల కేంద్రం పెద్దన్నలా వ్యవహరించాలి



రాంచీ : బుధవారం జార్ఖండ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. అసెంబ్లీ సమావేశాల తొలిరోజున సంప్రదాయంగా గవర్నర్ సంతోష్ కుమార్ గంగ్వార్ సభలో ప్రసంగించారు. ఈ ప్రసంగంలో రాష్ట్రానికి వనరుల కొరత ఉందని, కేంద్రం నుండి మద్దతు లభిస్తే మనం మెరుగ్గా పని చేయగలమని చెప్పారు. గవర్నర్ ప్రసంగంపై గురువారం జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ మీడియాతో మాట్లాడుతూ.. 'మా రాష్ట్రం పేద, వెనుకబడిన రాష్ట్రం కావడం సహజం. ఇది ఒక కొత్త రాష్ట్రం. అలాంటిది దీన్ని నవజాత శిశువులా జాగ్రత్తగా చూసుకోవాలి. ఇలాంటి పరిస్థితుల్లో భారత ప్రభుత్వం నుండి ఆర్థికంగా మద్దతు లభిస్తుందని మేము ఆశించాము. మా సామర్థ్యాలకు అనుగుణంగా మేము పనిచేస్తాము. మాకు చాలా అవసరాలు, సవాళ్లు ఉన్నాయి. ఈ నేపథ్యంలో జార్ఖండ్ రాష్టం పట్ల కేంద్ర ప్రభుత్వం పెద్దన్నలా వ్యవహరించాలి. వెనుకబడిన రాష్ట్రానికి మద్దతునివ్వాలి, ఆర్థిక సహకారాన్ని అందించాలి' అని ఆయన అన్నారు.

## ఎఐ అందరికీ ప్రజాస్వామ్యబద్ధంగా ఉండాలి : మోడీ



న్యూఢిల్లీ : కృత్రిమ మేథస్సు(ఎఐ) అందరికీ ప్రజాస్వామ్యబద్ధంగా ఉండాలని ప్రధాని మోడీ అన్నారు. ఢిల్లీలో జరుగుతున్న ఎఐ సమ్మిట్‌లో గురువారం మోడీ మాట్లాడుతూ.. 'ప్రపంచంలోని అత్యంత చారిత్రాత్మక ఎఐ సమ్మిట్‌కు మీ అందరికీ నా స్వాగతం. ప్రపంచంలోనే అతిపెద్ద టెక్ పూల్‌కు భారతదేశం కేంద్రం. భారత్‌లో ఎఐ సమ్మిట్ నిర్వహించడం గ్లోబల్ సౌత్‌కు గర్వకారణం. సిగల్స్‌ను మొదట వైర్‌లైస్‌గా ప్రసారం చేసినప్పుడు ఒకరోజు మొత్తం ప్రపంచం రియల్ టైమ్‌కి అనుసంధానించబడి ఉంటుందని ఎవరూ ఊహించలేదు. కృత్రిమ మేథస్సు అనేది మానవ చరిత్ర యొక్క ఒక పరవర్తన. ఈరోజు మనం చూస్తున్నది, మనం అంచనా వేస్తున్నది దాని ప్రభావానికి ప్రారంభం మాత్రమే అని ఆయన అన్నారు. భారత్ ఎఐని ప్రయోజనకర రీతిలో చూస్తుంది. అందుకే మేము 'సర్వజన్ హితయే, సర్వజన్ సుఖయే'ను థీమ్‌గా ఎంచుకున్నాము. అందరికీ, ముఖ్యంగా గ్లోబల్ సౌత్‌కు ప్రజాస్వామ్యబద్ధగా ఉండటానికి మనకు ఎఐ అవసరం అని అన్నారు. అలాగే ఎఐ యంత్రాలను తెలివైనవిగా మారుస్తోంది. కానీ అంతకంటే ఎక్కువగా ఇది మానవ సామర్థ్యాలను అనేక రెట్లు పెంచుతోంది అని మోడీ అన్నారు.

# అ'భద్రతా' సదస్సు!

అమెరికా, యూరప్ దేశాలు భిన్న ధ్రువాలని మరోసారి రుజువైంది. భూగోళం ఎదుర్కొంటున్న అతి పెద్ద సమస్యలపై ఆ రెండు పక్షాల అధినేతలూ పరస్పరం అభిప్రాయాలు పంచుకునే వార్షిక మ్యూనిక్ భద్రతా సదస్సు (ఎస్‌సీఓ) మరోసారి దీన్ని చాటింది. ఏడాదిగా అవకాశం దొరికినప్పుడల్లా యూరప్ దేశాలను అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఏకిపారేస్తున్నారు. అయినా తిరిగి జవాబివ్వలేని నిస్సహాయత వాటిని ఆవరించింది. మేల్కొనాల్సిన సమయం ఆసన్నమైందంటూ ఈ సదస్సుకు ముందు ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమానియేల్ మెక్రాన్ పిలుపునిచ్చారు. జర్మనీ చాన్సలర్ ఫ్రెడరిక్ మెర్జ్ యూరప్ రాజ్యాలు స్వతంత్ర పంథాను ఎంపిక చేసుకోవాల్సిన అవసరం ఉన్నదని చెప్పారు. నిరుడు జరిగిన సదస్సుకు హాజరైన అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ 'మీరు పాటిస్తున్న విలువలేమిటి... స్వేచ్ఛాయుత గళాలను అణిచేస్తారా?' అంటూ నిప్పులు చెరిగినప్పుడు సదస్సులోని యూరప్ దేశాల అధినేతలు నిర్ఘాంతపోయారు. సమాజ సామరస్యతకు భంగం కలిగిస్తున్న అతి మితవాద పక్షాలను యూరప్ దేశాలు అదుపు చేస్తుండటం వాన్స్‌కు నచ్చలేదు. అలాగే తమ మాదిరే యూరప్ దేశాలు కూడా వలస నిబంధనలు కఠినం చేయాలన్నది ఆయన ఉద్దేశం. ఈసారి సదస్సుకు అమెరికా ప్రతి నిధిగా వచ్చిన విదేశాంగ మంత్రి మార్కో రుబియో... వాన్స్ మాదిరి గద్దిస్తూ మాట్లాడక పోయినా అవే అభిప్రాయాలను ప్రకటించారు. 'మీతో మాకు గాఢమైన అనుబంధం ఉంది. మన ఇద్దరి భవితవ్యాలూ పెనవేసుకుని ఉన్నాయి. అవి కొనసాగాలనే మా ఆకాంక్ష కూడా! కానీ అవసరమైతే ఒంటరి ప్రయాణానికి మేం సిద్ధం' అంటూ మెత్తగా హెచ్చరించారు. ఒకప్పుడు మ్యూనిక్ భద్రతా సదస్సు అంటే అమెరికా డాబూ దర్పం ప్రదర్శించే సందర్భం. స్వేచ్ఛాయుత ప్రపంచాధినేతగా అమెరికా అధ్యక్షుడికి నీరాజనాలు పట్టే వారు. పెద్దన్నగా భావించి సలహాలూ, సూచనలూ స్వీకరించేవారు. తొలి సదస్సు నాటి నుంచీ ఇదే స్థితి. కానీ ట్రంప్ ఆగమనంతో అంతా తలకిందులైంది. ఈ సదస్సులకు అమెరికా ప్రతినిధుల సభలోని పాలక, విపక్ష సభ్యులు కూడా హాజరవుతారు. తాము అధికారంలోకొస్తే విదేశాంగ విధానంలో చేసే మార్పులేమిటో విపక్ష ప్రతినిధులు ఏకరవు పెడతారు. వీరిలో ముమ్మందు అమెరికా



అధ్యక్ష పదవికి పోటీపడదల్చుకున్నవారే అధికంగా వస్తారు. ఈసారి కూడా ఇరుపక్షాల సెనెటర్లూ వచ్చారు. కానీ వామపక్ష భావా లున్న డెమాక్రటిక్ పార్టీ సెనెటర్ ఒకాసియో కోర్టెజ్ తప్ప ఇతరులెవరూ ట్రంప్ ప్రవచిస్తున్న విధానాలను నిర్ద్వంద్వంగా వ్యతిరేకించలేకపోయారు. డెమాక్రాట్ల అయోమయానికి కారణం ఉంది. 2016లో తొలిసారి ట్రంప్ ఎన్నికై నప్పుడు అది యాదృచ్ఛిక ఘటనగా ఆ పార్టీ భావించింది. యూరప్ అధినేతల అంచనా కూడా అదే! కానీ రెండో దఫా ఎన్నిక వారిలో జ్ఞానోదయాన్ని కలిగించింది. అందుకే ఇది మొత్తంగా అమెరికన్ సమాజ ధోరణిలో వచ్చిన మార్పునకు సంకేతం కావొచ్చన్న నిర్ణయానికొచ్చారు. ట్రంప్ అనంతరం ఎవరు అధికారంలోకొచ్చినా కొంత హెచ్చు తగ్గులతో ఈ విధానాలే తప్పక పోవచ్చని డెమాక్రాట్లు భావిస్తున్నారు. ట్రంప్ కారణంగా విచ్ఛిన్నమైన అమెరికా--యూరప్ బంధాన్ని ఏదో మేరకు మరమ్మతు చేయగలిగినా పూర్వపు స్థితి రావటానికి కొన్ని తరాలు పడుతుందని అరిజోనా సెనెటర్ మార్క్ కెల్లీ వ్యాఖ్యానించటంలోని అంతరార్థం అదే. ఈసారి భద్రత మాట అటుంచి... మ్యూనిక్ సదస్సు యూరప్ దేశాల అరణ్య రోదనగా మిగిలింది. ఉక్రెయిన్ యుద్ధంపై నిర్వహించిన చర్చకు రుబియో గైర్హాజరయ్యారు. ఆ దేశానికి అమెరికా నుంచి అదనంగా వచ్చిపడేదేమీ లేదని ఉక్రెయిన్ అధ్య క్షుడు జెలెన్‌స్కీకి అర్థమై ఉండాలి. 'నాటో సభ్యత్వం వద్దు... కనీసం రెండు దశాబ్దాల పాటు మా భద్రతకు పూచీ పడతామని అమెరికా హామీ ఇస్తే రష్యాతో రాజీ పడతామని ఆయనన్నారు. కానీ వినేవారేరి? యూరప్‌దీ అదే స్థితి. గ్రీన్‌ల్యాండ్ విషయంలో రుబియోతో ప్రత్యేకంగా సమావేశమయ్యే అవకాశం వచ్చినా డెన్మార్క్, గ్రీన్‌ల్యాండ్ అధినేతలకు ఎలాంటి హామీ దొరకలేదు. మొత్తానికి తమది ఇకపై ఒంటరి పయనమేనని తెలి సింది గనుక స్వీయ ప్రయోజనాలపై యూరప్ దృష్టి సారించాలి. అమెరికా కీలుబొమ్మగా వ్యవహరించటం విరమించుకోవాలి.

# పదునెక్కిన బంధం


అంతర్జాతీయంగా అవాంతరాలు ఎదురైన ప్రతి సందర్భంలోనూ మనకు అండగా నిలబడిన ఫ్రాన్స్‌తో మన అనుబంధం మరింత బలపడింది. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయేల్ మెక్రాన్ భారత పర్యటన సందర్భంగా రక్షణ, ఆరోగ్యం, అత్యంతా ధునాతన సాంకేతికత, సంప్రదాయేతర ఇంధన వనరులు, అరుదైన ఖనిజాలు సహా పలు అంశాల్లో ఇరు దేశాలకూ లబ్ధి చేకూర్చే 21 ఒప్పందాలపై మంగళవారం సంతకాలు కావటంతోపాటు ఇప్పుడున్న ద్వైపాక్షిక బంధాన్ని ప్రత్యేక ప్రపంచ స్థాయి వ్యూహాత్మక భాగస్వామ్యానికి విస్తరించుకోవాలని ప్రధాని నరేంద్ర మోదీ, మెక్రాన్‌లు నిర్ణయించటం చరిత్రాత్మకం. దపరస్పర గౌరవం, ఇచ్చిపుచ్చుకొనే ధోరణి ఉంటే దేశాల మధ్య స్నేహం చిగురించటం, విస్తరించటం కష్టమేమీ కాదు. కానీ చుట్టూ గడ్డు పరిస్థితులున్నా, అనిశ్చితి ఆవరించినా కూడా ఆ బంధం మరింత దృఢపడటం గొప్ప విషయం. మోదీ అన్నట్టు ఇరు దేశాల మధ్యా దశాబ్దాలుగా ఉన్న 'సరిహద్దులు లేని' చెలిమి వల్లనే ఇదంతా సాధ్యమైంది. 1988లో పోఖ్రాన్‌లో అప్పటి వాజ్‌పేయి నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం అణుపరీక్ష నిర్వహించినప్పుడు ఏం జరిగిందో అందరికీ గుర్తుంది. అప్పటికే తమ అమ్ములపొదిలో వందల సంఖ్యలో అణుబాంబులు పెట్టుకున్న అమెరికా, బ్రిటన్, చైనా తదితర దేశాలన్నీ మనపై విరుచుకుపడ్డాయి. సుద్దులు చెప్పేందుకు సిద్ధమ య్యాయి. యూరోపియన్ యూనియన్ (ఈయూ) శిఖరాగ్ర సదస్సు ఆంక్షలు విధించేందుకు సిద్ధమైంది. అప్పుడు భారత్‌ను గట్టిగా సమర్థించి, ఆంక్షలు విధించే తీర్మానాన్ని 'వీటో' చేస్తామని ఫ్రాన్స్ హెచ్చరించటంతో అది కాస్తా సద్దుమణిగింది. ఆ తర్వాత కూడా అణు రియాక్టర్ల సాంకేతికత మొదలు అధునాతన ఆయుధాలు అందించటం వరకూ ఆ దేశం మనకెంతో తోడ్పాటునందించింది. ప్రపంచ దేశాలను బతిమాలి, ఒత్తిడి తెచ్చి మూడు దశాబ్దాల క్రితం తానే తీసు



కొచ్చిన ప్రపంచీకరణ విధానాలకు హఠాత్తుగా తిలోదకాలిచ్చిన అమెరికా... ఇప్పుడు ఒంటెత్తు పోకడలతో, బెదిరింపులతో, దబాయింపులతో అందరినీ పాదాక్రాంతం చేసుకోవాలని చూస్తోంది. అంతర్జాతీయ దౌత్య సంప్రదాయాలకూ, మర్యాదలకూ ఆ దేశాధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చెల్లుచీటీ ఇచ్చారు. ఈ కల్లోల స్థితిలో భారత్--ఫ్రాన్స్‌ల మధ్య ఇప్పుడు కుదిరిన ఒప్పందాలు ఏదోమేర సుస్థిరత ఏర్పడటానికి దోహద పడతాయి. వర్తమాన ప్రపంచ పరిణామాలపై ఇరు దేశాల వైఖరులూ ఒకటే. అన్ని దేశాలూ నిబంధనలకు కట్టుబడి ఉన్నప్పుడే అందరూ సమానంగా అభివృద్ధి సాధించగల మెరుగైన ప్రపంచం ఏర్పడుతుందని రెండు దేశాలూ విశ్వసిస్తాయి. ఇలాంటి సారూప్యతల కారణంగానే ప్రగాఢమైన సాన్నిహిత్యం సాధ్యమైంది. మన రక్షణ కొనుగోళ్లలో రష్యా తర్వాత ఫ్రాన్స్‌దే రెండో స్థానం. ఆ రంగంలో మనం స్వావలంబన సాధించాలనీ, విదేశాలపై ఆధారపడటం తగ్గాలనీ అందరూ కోరుకుంటున్నదే. కానీ ఈలోగా మన భద్రతకూ, రక్షణకూ విశ్వసించదగ్గ భాగస్వాములు ఎంతో అవసరం. రష్యాతోపాటు ఫ్రాన్స్ దాన్ని నెరవేర్చగలుగుతోంది. మన వైమానిక దళానికీ, నావికాదళానికీ మరిన్ని రఫేల్ యుద్ధ విమానాల కోసం మనం ఒప్పందం కుదుర్చుకోగా, వాటిలో కొన్నిటిని ఇక్కడే ఉత్పత్తి చేసేందుకు ఫ్రాన్స్ అంగీకరించింది. అలాగే ఎవరెస్టు శిఖరం కన్నా ఎత్తులో ఎగిరే ఎయిర్‌బస్ హెచ్ 125 హెలికాప్టర్ల తయారీ సైతం మొదలైంది. వాటిని ప్రపంచ వ్యాప్తంగా ఎగుమతి చేస్తామని మోదీ ప్రకటించారు. ప్రపంచం తూర్పు, పడమరలుగా... ఉత్తర, దక్షిణాలుగా విడివడి ఉంది. మనం పాశ్చాత్య దేశాలుగా పిలుచుకునే వాటిలో సైతం భిన్న ధోరణులు కనబడుతున్నాయి. ఇలాంటి ప్రపంచంలో పరస్పర సహకారం, గౌరవం, ఇచ్చిపుచ్చుకునే ధోరణి ఉంటే ఏ రెండు పక్షాల మధ్యనైనా అవగాహన కష్టం కాదని ఇప్పుడు ఫ్రాన్స్‌తో కుదిరిన ఒప్పందాలైనా, ఇంత క్రితం బ్రిటన్, ఈయూలతో కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలైనా రుజువు చేశాయి. ఎప్పటికీ ఏకధ్రువ ప్రపంచమే కొనసాగాలనీ, తమ ఆధిపత్యమే శాశ్వతంగా వర్ధిల్లాలనీ, అన్యులెవరూ ఎదగరాదనీ భావిస్తున్న అమెరికా... బహుళ ధ్రువ ప్రపంచం తన కళ్లముందే నిర్మాణమవుతున్న వైనాన్ని ఇకనైనా గ్రహించటం మంచిది.

# చిక్కుల్లో చిన్న స్కూళ్లు

గత పదేళ్లలో దేశంలో ఏకంగా 89,441 ప్రభుత్వ పాఠశాలలు మూతబడ్డాయి. ఈ మూతల్లో మధ్యప్రదేశ్ (29 410), ఉత్తర ప్రదేశ్ (25,126) రాష్ట్రాలు 60.9 శాతం వాటాతో ముందున్నాయి. దీన్ని సాక్షాత్తు కేంద్ర విద్యా శాఖ ఉప మంత్రి జయంత్ చౌదరి పార్లమెంటులో ప్రకటించారు. మన తెలుగు రాష్ట్రాలు ఈ "రికార్డును" 2015కు ముందే సాధించాయి! వీటిలో 9503 పాఠశాలలు అప్పటికే తలుపులు మూసేశాయి. ఇవన్నీ ప్రభుత్వ పాఠశాలలు. ప్రాథమిక పాఠశాలలు. చిన్న చిన్న పాఠశాలలు. గత ఐదేళ్ల నుంచి మన రాష్ట్రంలో మూసివేతలకు తోడుగా విలీనాలు, స్థాయి తగ్గింపులు, తరగతుల తరలింపులు, క్రమబద్ధీకరణలు, క్లస్టరైజేషన్లు ఇలా పలు నామధేయాల చర్యలతో ఊరి బడి సతమతమవుతోంది. ఎప్పుడు ఏ బడి ఏ రూపంలో వుంటుందో తెలీక వ్యవస్థ మొత్తం కకావికలైపోతోంది. లక్షల మంది పిల్లల్ని బలవంతంగా ఒక బడి నుంచి మరో బడికి తరలించడం ఆంధ్రప్రదేశ్‌లో తప్ప మరెక్కడా చూడనిది. ఈ పాట్లు పడలేక గత ఒక్క సంవత్సరంలోనే 2.63 లక్షల మంది పిల్లలు చరిత్రలో ఎప్పుడూ లేనట్టు ప్రైవేటు బాట పట్టారు. గత ప్రభుత్వం ఆరు రకాలుగా బడుల్ని విడగొడితే ఇప్పటి సర్కారు తొమ్మిది రకాల పాఠశాలల్ని తెస్తోంది. తలచుకుంటే భయమేస్తోంది. ఎందరు పిల్లలు జారుకుంటారో, ఎన్ని బడులు అదృశ్యమవుతాయోనని! విద్యారంగం మీద ఏ చర్చ జరిగినా ఇప్పుడు చిన్న స్కూళ్ళు వచ్చి ముందు నిలబడుతున్నాయి. వీటిని నానా శాపనార్థాలు పెడుతున్నారు. వీటిలో చదువు రాదనీ, ఒక్కో బిడ్డకు వ్యయం 40,000 అవుతుందనీ, పేదలు వీటిలో ఎందుకు చేరాలనీ ఎద్దేవా చేస్తున్నారు. నీతి ఆయోగ్ "మూడేళ్ల ఎజెండా" ఈ చిన్న స్కూళ్లపై రాష్ట్రాలు సాహసోపేత నిర్ణయాలు తీసుకోవాలంది. 'నూతన విద్యా విధానం' ఇంకొంచెం ముందుకెళ్లి వీటిలో సగటున 14 మందికి మించి పిల్లలు లేరనీ, వీటన్నింటికీ వసతులు కల్పించడం కష్టమనీ, వీటి నిర్వహణ భారమనీ, వీటి ఒంటరితనం పిల్లల మీద, టీచర్ల మీద, చదువుల మీద ప్రతికూల ప్రభావం చూపుతోందనీ చాంతాడంత దండకం చదివి, "ఈ సమస్యను 2025 నాటికి రాష్ట్రాలు అధిగమించాల్సి వుంది, దీనికి పలు మార్గాల్ని అన్వేషించించాల్సి వుంది" అని ముక్తాయించింది. ఉమ్మడి ఉపాధ్యాయుల నియామకం, స్థానిక సమాజాలకు అప్పగించడం, విలీనం చెయ్యడం లాంటి పరిష్కారాల్ని సూచించింది. వీటి మరణ శాసనం రాష్ట్రాలే రాయాలని చెప్పకనే చెప్పింది! చరిత్రలోకి వెళితే ఈ చిన్న స్కూళ్ళను తెచ్చిందే ప్రపంచ బ్యాంకు! అదే మొదట భారతీయ పాఠశాల విద్యా రంగంపై 1980 నుంచి పుంఖాను పుంఖాలుగా సర్వేలు, అధ్యయనాలు చేసి, ప్రస్తుత విద్యా వ్యవస్థ పేద, మారుమూల పిల్లలందరికీ అత్యవసరంగా చదువు నేర్పడానికే మాత్రం సరిపోదంటూ పలు రకాల పరిష్కారాలను ముందుకు తెచ్చింది. వీటి కోసం ప్రాజెక్టులను తెచ్చి నిధులిచ్చింది. ఒక్క సంవత్సరం చదువుతో 13 శాతం కార్మికుల ఉత్పాదకత పెరుగుతుందని లెక్కలేసి ఊరించింది. భారత ప్రభుత్వం ఇప్పటికే తాత్సారం చేసిందనీ, అర్జంటుగా మేల్కొనాలని హెచ్చరించింది.



ఇంతకూ ప్రపంచ బ్యాంకుకు కావలసింది పేద పిల్లలు అక్షరాస్యులు కావడం తప్ప విద్యావంతులు గావడం కాదు. దీనికి చిన్న స్కూళ్ల చాలు. ఒకసారి జనానికి చదువు రుచి తెలిస్తే వారే మంచి స్కూలు వెతుక్కుంటారనీ, ఆ రుచి చూపడమే ప్రభుత్వ కర్తవ్యమనీ కూడా ప్రపంచ బ్యాంకు ప్రవచించింది. దీనికనుగుణంగా "ఆపరేషన్ బ్లాక్ బోర్డు", "డిపిఇపి" లాంటి ప్రాజెక్టుల్ని రాష్ట్రాల నెత్తి మీదకెత్తింది. దీంతో కొన్ని రాష్ట్రాల్లో ప్రజలే నడుపుకొనే అనియత కేంద్రాల్లాంటి వేలాది పాఠశాలలు వెలిశాయి. ఇక ప్రభుత్వ పాఠశాలల్లో అంతర్జాతీయ బ్యాంకులు నేరుగా జోక్యం చేసుకొనే "ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషన్ ప్రాజెక్టుకు" దేశంలోనే ముందుగా మన రాష్ట్రం శ్రీకారం చుట్టి ఈ పోటీలో ముందు నిలబడింది. దీంతో కాలనీలన్నిటా ఇబ్బడి ముబ్బడిగా స్కూళ్లు వెలిశాయి. అన్నీ ఒక గది, ఒక వరండా, ఒకటి టీచరు వుండే ప్రాణం లేని స్కూళ్లు. అక్షరం రుచి చూపడానికి మించి అక్కరకు రాని స్కూళ్ళు! 'అందుబాటులో బడి' అనేంతవరకివి సరిపోవచ్చు. మొదటి తరం గిరిజనుల్నీ, దళితుల్నీ బడికి రప్పించేందుకూ పనికొచ్చి వుండొచ్చు. 'ఆ బడి ఎలాంటి బడి? అందులో ఏం చదువొస్తుంది?' అంటే మాత్రం జవాబు లేదు. దీంతో పాటు ఊరిలోని పెద్ద బడి కూడా వున్న పిల్లలు చెల్లాచెదురై కాలనీ బడుల సరసన చేరింది! ఇప్పుడన్నీ చిన్నబడులే అయ్యాయి! ఈ ప్రమాదాన్ని 'ఎన్.యు.పి.ఇ.పి.ఎ' లాంటి సంస్థలు పసిగట్టి, ఎంత చెప్పినా ప్రాజెక్టుల యావలో పడి ప్రభుత్వాలేమీ పట్టించుకోలేదు. ఇప్పుడు మన రాష్ట్రంలో 12,512 ఏకోపాధ్యాయ పాఠశాలలుంటే వాటిలో 5495 పది లోపు పిల్లలవి! ఇక 20 లోపు పిల్లలవి 14,750 ప్రాథమిక పాఠశాలలు! గత సంవత్సరం ప్రైవేటు బాట పట్టిన పిల్లలు 2.63 లక్షల మంది! వీరిలో 1.8 లక్షల మంది ఈ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల వారే. ఇక ఐదో తరగతి పిల్లలకు మూడో తరగతి వాచకం చదవడం రాదని 'అసర్', ఐదేళ్లు బడికెళ్లినా 50 శాతానికి పఠన సంఖ్యాజ్ఞానాలు లేవని 'ప్రపంచ బ్యాంకు', సమస్యంతా పసలేని వానాకాలపు చదువులలోనే వుందని 'అజీమ్ ప్రేమ్‌జీ ఫౌండేషన్' లాంటివి నిగ్గు తేల్చడం మొదలెట్టడంతో ఈ చిన్న స్కూళ్ల మీద నమ్మకం మరీ కునారిల్లసాగింది. ఒకవైపు పిల్లల చదువు పట్ల తల్లిదండ్రుల ఆకాంక్షలు ఎప్పుడూ ఎరగనంత పెరిగి, పేద వర్గాలు సైతం మంచి చదువుల కోసం వెతుకులాట మొదలెట్టడంతో, మరోవైపు ప్రైవేటు పాఠశాలల విస్ఫోటనంతో వీటి మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. ఈ దుస్థితిని ఏమాత్రం అధ్యయనం చెయ్యకుండా గత ప్రభుత్వం అంగన్వాడీల్ని, ఒకటి రెండు తరగతుల్నీ కలిపి కొత్తగా ఫౌండేషన్ స్కూళ్ల వ్యవస్థను తీసుకొవచ్చింది. ప్రాథమిక పాఠశాలల్ని ముక్కలు చేయడం సరిగాదని రోహిత్ ధన్‌కర్, కృష్ణకుమార్ లాంటి విద్యావేత్తలెందరు చెప్పినా, ఉపాధ్యాయ సంఘాలు ఎంత మొత్తుకున్నా వినలేదు. ఈ పునాది పాఠశాలలు మరీ చిన్నవై మూతకు సిద్ధమయ్యాయి. పిల్లలు వెళ్ళిపోయారు. ప్రస్తుత ప్రభుత్వానిదీ ఇదే బాట. ఈ విద్యాసంవత్సరం నుంచి రాబోతున్న 5000 ఫౌండేషన్ స్కూళ్లు, 19,000 బేసిక్ స్కూళ్ళదీ ఇదే దారి కావడం ఖాయం! కాలక్రమంలో ఇవన్నీ మూతబడతాయనీ, కొత్తగా తెర మీదికొస్తున్న 9200 ఆదర్శ పాఠశాలే మిగులుతాయనీ ప్రభుత్వం దృఢంగా నమ్ముతున్నట్టుంది. వీటినైనా ఆధునిక అవసరాలకు తగ్గట్టు మార్చడానికీ, నిధులు వెచ్చించడానికి ప్రభుత్వం ఎంత సిద్ధంగా వుందో తెలియదు. ఒకటి మాత్రం నిజం. మన రాష్ట్రం నూతన విద్యా విధానాన్ని 'సాహసోపేతంగా' అమలు చేయబోతోంది! విచిత్రం ఏమంటే 'మేము ఒక్క బడీ మూసెయ్యం' అంటోంది ప్రభుత్వం. పిల్లలు లేక వాటికవే మూతబడతాయనీ, ఇప్పటికే అలాంటివి 500 దాటాయనీ దానికి తెలుసు. ఇదంతా అమాయకంగానో, అవగాహనా రాహిత్యంతోనో జరగడం లేదు. దీని వెనుక 'సాల్ట్' ఒప్పందం వుంది. దాని ఖర్చుతో కూడుకున్న విధానాలు వున్నాయి! ఇలా ప్రపంచ బ్యాంకును నమ్ముకోకుండా తనకంటూ బలమైన సొంత పాఠశాల విద్యా వ్యవస్థను నిర్మించుకొని, కాలానుగుణంగా దాన్ని ఆధునీకరించుకున్న కేరళ లాంటి రాష్ట్రాలకు ఈ కష్టాలు రాలేదు. ప్రపంచ బ్యాంకు జోలికి పోకుండా జాగ్రత్త పడ్డ ఢిల్లీ లాంటి రాష్ట్రాలకు కూడా ఈ సమస్య తలెత్తలేదు. దూరదృష్టిగల హిమాచల్‌ప్రదేశ్‌లోనూ ఈ దుస్థితి రాలేదు. అక్షర జ్ఞానం చాలనుకొని, ప్రాజెక్టుల మీద యావతో అరకొర బడులు పెట్టి మొత్తం వ్యవస్థనే కునారిల్లజేసి, వేల పాఠశాలల్ని మూసేసుకోవాల్సిన దుర్గతి ప్రపంచ బ్యాంకును నమ్ముకున్న వారికే దాపురించింది. మొత్తం విద్యారంగాన్ని తీవ్ర సంక్షోభం ముంగిట్లోకి నెట్టింది. రాబోయే ఐదేళ్లలో ఇది మరింత తీవ్రం కానుంది. అన్నీ స్కూళ్లు చిన్న స్కూళ్ళే అవుతాయి. అన్నీ మూతకు సిద్ధమవుతాయి. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు నామమాత్రంగా మిగులుతాయి. ఈ ఆపద్ధర్మ విధానాల్ని, అంతర్జాతీయ సంస్థల జోక్యాన్ని ఎండగట్టి, బలమైన ఆధునిక పాఠశాలల కోసం, సొంత విద్యావిధానం కోసం పోరాడకపోతే మన కళ్ళ ముందే ప్రభుత్వ విద్య పాతాళంలోకి జారిపోతుంది. కార్పొరేట్ల వికృత విద్యా మాయాజాలంలో మన పిల్లలు చిక్కుకుపోతారు.

లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
తెలంగాణ
www.localguidenews.com



# బీసీ జనసేన ఆధ్వర్యంలో శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు.



( లోకల్ గైడ్ షాద్ నగర్)మరాఠా వీరశిఖామణి, హిందూ స్వరాజ్య స్థాపకుడు అయిన శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకుని షాద్‌నగర్ పట్టణంలో బీసీ జనసేన ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ వేడుకలలో జాతీయ బీసీ జనసేన అధ్యక్షులు కత్తి చంద్రశేఖరప్ప, రంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు కాటం భాగ్యలక్ష్మి గౌడ్, నియోజకవర్గ అధ్యక్షురాలు జక్కుల జలజ తదితర నాయకులు హాజరై శివాజీ మహారాజ్ సేవలను స్మరించారు. వారి స్ఫూర్తితో సమాజంలో ధైర్యం, స్వాభిమానం, నాయకత్వ లక్షణాలు పెంపొందించాలని వారు ఆకాంక్షించారు.

# ఖమ్మం 1 టౌన్ నందు ఛత్రపతి శివాజి జయంతి వేడుకలు



ఖమ్మం :లోకల్ గైడ్ :భారతీయ జనతాపార్టీ 1టౌన్ అధ్యక్షులు గడిల నరేష్ ఆధ్వర్యంలో స్థానిక గుర్రాలబొమ్మ సెంటర్ (ముస్తఫానగర్ ) నందు ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి ఉత్సవాలు నిర్వహించటం జరిగింది . ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిధిగా బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు విచ్చేసారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1630 సంవత్సరశీలో పూణే నందు షాహాజీ బోశీస్లె , జిజీయాబాయి కి జన్మించిన శివాజీ 1674 లో రాయిఘడ్ లో ఛత్రపతి గా పట్టాభిశిక్తుడు అయ్యాడు అని పరమత సహనం తొ అన్ని మతాలను గౌరవిస్తూ అందరివాడయ్యాడు అని తెలిపారు . 1 టౌన్ అధ్యక్షులు గడిల నరేష్ మాట్లాడుతూ శివాజీ మహారాజ్ మరాఠా యోధునిగా హిందువుల ఆరాధ్యదైవం గా మొఘలులు దండయాత్ర నుండి భారత దేశం ను కాపాడి అందరి గుండెల్లో ఒక దైవం గా మెలిగాడని వారి ఆదర్శంగా తీసుకుని అందరూ వారి అడుగు జాడల్లో నడిచి ప్రతిఒక్కరు దేశం పట్ల ధర్మం పట్ల గౌరవంగా నడుచుకోవాలని అన్నారు . ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా నాయకులు గుత్తా వెంకటేశ్వర్లు , డోకూపర్తి రవీందర్ , దుద్దుకూరి వెంకటేశ్వర్లు , మందడపు ప్రభాకర్ రెడ్డి , పొట్టిమూతి జనార్ధన్ , బండారు శ్రీను , విజయరాజు , సురేష్ గౌడ్ , బీజేపీ నాయకులు పాలేపు రాము , పొట్టిమూతి వాణి , బొడ్ల శ్రీను , కడుదుల ప్రభాకర్ , బాలి బిందు , లోడంగి సత్యనారాయణ , మరిమెల్ల రామకృష్ణ , పార్వతి , మహీందర్ సింగ్ , కృష్ణ చారి , అశోక్ , మహేష్ , శేఖర్ మరియు హిందూ బంధువులు నాయకులు పాల్గొన్నారు .

# ఖమ్మం జిల్లా విద్యుత్ సర్కిల్‌కు సంబంధించిన సమగ్ర సమీక్ష సమావేశం ఖమ్మం గెస్ట్ హౌస్‌లో ఘనంగా నిర్వహించబడింది.



ఖమ్మం జిల్లా, (లోకల్ గైడ్ )ఈ సమీక్షా సమావేశానికి తెలంగాణ నార్తర్న్ పవర్ డిస్ట్రి బ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (ఎన్.పీ.డీ.సీల్) వరంగల్ డైరెక్టర్ (ఆపరేషన్) టి.మధుసూదన్ ముఖ్య అతిథిగా హాజరై సమావేశాన్ని నడిపించారు.అలాగే చీఫ్ ఇంజనీర్ (ఆపరేషన్××) రాజు చౌహాన్,చీఫ్ ఇంజనీర్ ( ఎమ్ ఆర్ టి) అన్నపూర్ణ దేవి,ఖమ్మం జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీనివాస చారి ఆధ్వర్యంలో సమావేశం కొనసాగింది.ఈ సమావేశంలో ఖమ్మం జిల్లా పరిధిలోని ఏ ఈ,, ఏడిఈ డి ఈ,ఎస్ ఏ ఓ, ఏ ఏ ఓ ఇతర విభాగాధికారులు పాల్గొన్నారు.జిల్లా వ్యాప్తంగా విద్యుత్ సరఫరా వ్యవస్థను మరింత బలోపేతం చేయడం, వినియోగదారులకు అంతరాయం లేని విద్యుత్ అందించడం లక్ష్యంగా పలు కీలక



అంశాలపై సవివరంగా చర్చించారు.సమీక్షలో ప్రధానంగా క్రింది అంశాలపై దృష్టి సారించారు:విద్యుత్ అంతరాయాలను తగ్గించే దిశగా ఫీడర్ మరియు లైన్ మెరుగుదల పనులను వేగవంతం చేయడం ఇంటర్‌లింకింగ్ లైన్స్ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రత్యామ్నాయ సరఫరా మార్గాలను సిద్ధం చేయడం డి టి ఆర్ఫెయిల్యూర్స్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టడం సింగిల్ ఫేజ్ ఏబి స్విచ్‌లను అవసరమైన ప్రాంతాల్లో అమర్చడం లైట్నింగ్ స్ట్రోక్స్ వల్ల డి టి ఆర్ లు దెబ్బతినకుండా ఉండేందుకు ఎల్ ఏ ఎస్ అమరికను విస్తరించడం గైడ్ సెట్స్ అమర్చి పోల్ నిర్మాణాలను బలోపేతం చేయడం సమ్మర్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా ఓవర్‌లోడ్ అవుతున్న డీటీర్ స్థానంలో అదనపు డిటి ఆరు లను ప్రతిష్టాపించడం వల్నరబుల్ లొకేషన్లను గుర్తించి ముందస్తు జాగ్రత్త చర్యలతో వెంటనే రెక్టిఫికేషన్ చేయడం వ్యవసాయ విద్యుత్ సరఫరాకు సంబంధించిన పెండింగ్ పనులను వేగంగా పూర్తి చేయడం ఫీల్డ్ స్థాయి పనులపై నిరంతర పర్యవేక్షణ, టైమ్‌బౌండ్ టార్గెట్లు అమలు చేయడం అధికారులు ఫీల్డ్ సిబ్బందితో సమన్వయం పెంచుకుని,సాంకేతిక పరమైన మెరుగుదల చర్యలను వేగంగా అమలు చేయాలని,వినియోగదారులకు నాణ్యమైన మరియు నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు కట్టుబడి పనిచేయాలని ఉన్నతాధికారులు ఆదేశించారు...

# అగ్రికల్చర్ అధికారులతో ప్రత్యేక సమావేశం.

ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ ఫిబ్రవరి 19( లోకల్ గైడ్ తెలంగాణ)మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు నియోజకవర్గంలో యూరియా సమస్యలపై శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అగ్రికల్చర్ జేడీ,నియోజకవర్గ అగ్రికల్చర్ అధికారులు, రైతులతో కలిసి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది... ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో రానున్న వారం రోజులు చాలా కీలకం కావున ఈ వారం రోజులు రైతులకు ఇప్పటివరకు ఇచ్చిన యూరియా కంటే అధికంగా స్టాక్ సొసైటీలలో ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ కి ఫోన్ చేసి తెలియజేయడం జరిగింది..వెంటనే సానుకూలంగా స్పందించిన కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ రానున్న వారం రోజులు రైతులకు సరిపడే యూరియాను అందిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు ఈ వారం రోజులు అప్రమతంగా ఉంటూ ఈ అవకాశాన్ని సాధ్వినియోగం చేసుకొని యూరియాను బుక్ చేసుకోవాలి అని సూచించారు.ఈ కార్యక్రమంలో అధికారులు, రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# మోటార్ స్టార్టర్ వద్ద కరెంట్ షాక్‌తో యువకుడు మృతి.



-బంట్వారం ఎస్సై విమల.

లోకల్ గైడ్/బంట్వారం: నారాయణపేట జిల్లా నారాయణపేట మండలం కోటకొండ గ్రామానికి చెందిన నక్క శ్రీకాంత్ (21) కరెంట్ షాక్‌కు గురై మృతి చెందిన విషాద ఘటన మంగళవారం రాత్రి చోటుచేసుకుంది.పోలీసుల కథనం ప్రకారంఉ కోటకొండ గ్రామానికి చెందిన నక్క కిష్టప్ప (50) ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఆయన కుమారుడు శ్రీకాంత్ వృత్తిరీత్యా గొర్రెల కాపరిగా పనిచేస్తున్నాడు. ఫిబ్రవరి 17, 2026 రాత్రి వికారాబాద్ జిల్లా,బంట్వారం మండలం,బంట్వరం గ్రామానికి చెందిన దొడ్లగడ్డ రాములు (తండ్రి హనుమయ్య) పొలంలో గొర్రెల మందలను ఆపారు.అదే రోజు రాత్రి తాగునీరు కోసం వెళ్లిన శ్రీకాంత్, పొలంలో ఉన్న మోటార్ స్టార్టర్ సమీపంలో తెగిపడి ఉన్న విద్యుత్ తీగలు గమనించకుండా వాటిపై అడుగుపెట్టినట్లు తెలుస్తోంది. విద్యుత్ తీగలు రెండు కాళ్లకు తగలడంతో అతడు తీవ్ర కరెంట్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.సమాచారం అందుకున్న బంట్వారం పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు.ఈ ఘటనతో కోటకొండ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.పూర్తి వివరాలు సేకరిస్తున్నట్లు ఎస్సై విమల,తెలిపారు.

# పీఎం శ్రీ పాఠశాలలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి.... కేంద్ర బయో టెక్నాలజీ శాఖ జాయింట్ సెక్రటరీ ఏక్తా విష్ణోయి

ఎఫ్రీ చైల్డ్ రీడ్స్, ఎఫ్ఆర్ఎస్ అమలు పట్ల అధికారులకు ప్రత్యేక అభినందనలు

పీఎం శ్రీ పాఠశాలలపై జిల్లా కలెక్టర్ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించిన కేంద్ర జాయింట్ సెక్రటరీ



ఖమ్మం :లోకల్ గైడ్ :మన పిల్లలను ఎటువంటి పాఠశాలలకు పంపాలనుకుంటామో ఆ స్థాయిలో పీఎం శ్రీ పాఠశాలలను ఆదర్శవంతంగా తీర్చి దిద్దాలని కేంద్ర బయో టెక్నాలజీ శాఖ జాయింట్ సెక్రటరీ ఏక్తా విష్ణోయి తెలిపారు.కలెక్టరేట్ సమావేశ



మందిరంలో గురువారం కేంద్ర బయో టెక్నాలజీ శాఖ జాయింట్ సెక్రటరీ, పీఎం శ్రీ పాఠశాలలపై జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ లతో కలిసి విద్యాశాఖ అధికారులతో సమీక్షించారు.లికేంద్ర బయో టెక్నాలజీ శాఖ జాయింట్ సెక్రటరీ ఏక్తా విష్ణోయి మాట్లాడుతూ తల్లిదండ్రులు సంతోషంగా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపాలనే ఉద్దేశ్యంతో పిఎం శ్రీ పాఠశాలల కాన్సెప్ట్ కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిందన్నారు. పిల్లల తల్లిదండ్రులకు గర్వకారణంగా ఉండే విధంగా పీఎం శ్రీ పాఠశాలలను ఆదర్శ వంతంగా తీర్చిదిద్దాలని సూచించారు.లిపిల్లలలో పఠన సామర్ధ్యాలు పెంచేందుకు ఖమ్మం జిల్లాలో చేపట్టిన ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అద్భుతంగా ఉందని, ఎఫ్.ఆర్.ఎస్. అమలులో కూడా మంచి పని తీరు చూపించారని అధికారులను జాయింట్ సెక్రటరీ అభినందించారు. మన పిల్లలను కూడా పీఎం శ్రీ పాఠశాలలకు పంపే విధంగా ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని అన్నారు. జిల్లాలో ఎంపిక చేసిన పీఎం శ్రీ పాఠశాలలో 2 పాఠశాలల్లో విద్యార్దుల సంఖ్య తగ్గిందని, దీని పట్ల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జాయింట్ సెక్రటరీ సూచించారు.ప్రైవేట్ కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం ప్రభుత్వం పీఎం శ్రీ పాఠశాల కాన్సెప్ట్ తీసుకొని వచ్చిందని, ఈ అంశాన్ని అధికారులు దృష్టిలో పెట్టుకోవాలని అన్నారు. జిల్లాలో ఎంపిక చేసిన 28 పీఎం శ్రీ పాఠశాలలను ప్రైవేట్ కంటే మెరుగ్గా అభివృద్ధి చేస్తు ఆ ద ర్శ వ ం త ం గా తీర్చిదిద్దాలని, పీఎం శ్రీ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తగ్గడం అనే సమస్య దేశ వ్యాప్తంగా ఉందని, దీనికి ఒక పరిష్కారం కనిపెట్టాలని, పీఎం శ్రీ పాఠశాలల అభివృద్ధి, నిర్వహణ పట్ల జిల్లా ఉన్నతాధికారుల పర్యవేక్షణ ఉండాలని అన్నారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పీఎం శ్రీ క్రింద ఖమ్మం జిల్లా పరిధిలో 28 పాఠశాలలను ఎంపిక చేసి అక్కడ విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు కల్పించడంతో మెరుగైన ఫలితాలు సాధనకు పటిష్ట కార్యాచరణ అమలు చేస్తున్నామన్నారు. పీఎం శ్రీ పాఠశాలలో గర్ల్ చైల్డ్ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టామని, తల్లిదండ్రుల ఫీడ్ బ్యాక్ స్వీకరిస్తూ ఎప్పటికప్పుడు ఇంప్రూవ్ చేసుకుంటున్నామని అన్నారు.పీఎం శ్రీ నిధులతో పిల్లలను ఇండస్ట్రియల్ టూర్ తీసుకొని వెళ్లడం ద్వారా క్షేత్ర స్థాయి పరిస్థితులను గమనించి పిల్లలు వేగంగా పరిజ్ఞానం పెంచుకుంటున్నారని కలెక్టర్ అన్నారు. పీఎం శ్రీ క్రింద జిల్లాకు కేటాయించిన కోటి 15 లక్షల నిధులలో ఇప్పటి వరకు కోటి 7 లక్షలు ఖర్చు చేయడం జరిగిందని అన్నారు. పీఎం శ్రీ పాఠశాలల హెడ్ మాస్టర్ తమకు కేటాయించిన బడ్జెట్ ను పూర్తి స్థాయిలో వినియోగించి ఎప్పటికప్పుడు యూ.సి. సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. బడి బాట కార్యక్రమం ఆధారంగా దాదాపు 3 వేల మంది విద్యార్థుల సంఖ్య పెరిగిందని, పీఎం శ్రీ పాఠశాలలో స్మార్ట్, గైడ్ వ్యవస్థ ఏర్పాటు చేశామని, ప్రతి పాఠశాలకు క్రీడా సామాగ్రి అందించి స్పోర్ట్స్ మీట్ నిర్వహించామని కలెక్టర్ తెలిపారు. ఏక్ భారత్ శ్రేష్ట భారత్ కార్యక్రమం అమలు ద్వారా పిల్లలకు వివిధ సంస్కృతి అవగాహన కలుగుతుందని కలెక్టర్ తెలిపారు. పాఠశాలలో ఆడపిల్లలకు ప్రత్యేకంగా గర్ల్ చైల్డ్ ఎంపవర్మెంట్ క్లబ్స్ ఏర్పాటు చేసి గుడ్ టచ్, బ్యాడ్ టచ్, లీడర్షిప్, ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ప్రతి పీఎం శ్రీ పాఠశాలలో టీచర్స్ పోస్ట్ ఖాళీ ఉండకుండా భర్తీ చేశామని తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు చర్యలు చేపట్టామని, పిల్లలు, ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరు సైతం ఎఫ్.ఆర్.ఎస్. ద్వారా నమోదు చేస్తున్నా మని అన్నారు.పీఎం శ్రీ పాఠశాలలో గత ఏడాది జరిగిన 10వ తరగతి పరీక్ష ఫలితాలలో 95 శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగిందని అన్నారు. రాబోయే నెల రోజుల వ్యవధిలో జరిగే 10వ తరగతి పరీక్షలో 100 శాతం ఫలితాలు రాబట్టేందుకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రాథమిక విద్యార్ధులకు తప్పనిసరిగా రీడింగ్ స్కిల్స్ అందాలనే లక్ష్యంతో ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం ప్రత్యేకంగా చేపట్టామని అన్నారు. ప్రతిరోజు ఒక గంట సమయం ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం ద్వారా ఫోనెటిక్ తో పిల్లలకు కాంప్రెహెన్షన్ స్కిల్స్ పెంచేందుకు చర్యలు చేపట్టామని, దీని కోసం ప్రత్యేకంగా స్టడీ మెటీరియల్ తయారు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా క్రమ క్రమంగా పిల్లల పఠన సామర్థ్యాలు మెరుగవుతున్నాయని అన్నారు. పాఠశాలలో నెలకు ఒక శనివారం బ్యాగ్ లెస్ డే నిర్వహిస్తూ ఆ రోజు వివిధ సాంస్కృతిక, క్రీడా కార్యక్రమాలతో పిల్లల అభ్యున్నతికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. పిల్లలు టూరిస్ట్ స్థలాలు, పరిశ్రమల టూర్ రెగ్యులర్ గా విజిట్ చేసేలా చర్యలు తీసుకుంటున్నామని, పిల్లలకు యోగా, వ్యాయామంపై అవసరమైన శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ప్రాథమిక దశ నుంచే పిల్లలు ప్రభుత్వ పాఠశాలల వైపు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రైవేట్ కు ధీటుగా పీఎం శ్రీ పాఠశాలలో కూడా ఏఐ లెర్నింగ్ పై శిక్షణ అందించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కడ కూడా ఉపాధ్యాయుల కొరత లేదని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ రంగంలో పూర్వ ప్రాథమిక విద్య లేకపోవడం వల్ల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను కొంత తక్కువగా నమోదు అయ్యేదని, ప్రస్తుత సంవత్సరం నుంచి జిల్లాలో 28 పూర్వ ప్రాథమిక పాఠశాలలను ఏర్పాటు చేశామని అన్నారు.ఈ సమావేశంలో విద్యా శాఖ ఆర్జేడీ సత్యనారాయణ రెడ్డి, డిఈఓ చైతన్య జైనీ,విద్యాశాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ సి.హెచ్. రామకృష్ణ, సీఎంఓ ప్రవీణ్, మండల విద్యాశాఖ అధికారులు, పిఎంశ్రీ పాఠశాలల ప్రిన్సిపాల్, హెడ్ మాస్టర్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ శాఖ అధికారులతో ప్రత్యేక సమావేశం.

ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ ఫిబ్రవరి 19( లోకల్ గైడ్ తెలంగాణ)మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు నియోజకవర్గంలో యూరియా సమస్యలపై శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అగ్రికల్చర్ జేడీ,నియోజకవర్గ అగ్రికల్చర్ అధికారులు, రైతులతో కలిసి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది... ఈ



సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో రానున్న వారం రోజులు చాలా కీలకం కావున ఈ వారం రోజులు రైతులకు ఇప్పటివరకు ఇచ్చిన యూరియా కంటే అధికంగా స్టాక్ సొసైటీలలో ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ కి ఫోన్ చేసి తెలియజేయడం జరిగింది..వెంటనే సానుకూలంగా స్పందించిన కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ రానున్న వారం రోజులు రైతులకు సరిపడే యూరియాను అందిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు ఈ వారం రోజులు అప్రమతంగా ఉంటూ ఈ అవకాశాన్ని సాధ్వినియోగం చేసుకొని యూరియాను బుక్ చేసుకోవాలి అని సూచించారు.ఈ కార్యక్రమంలో అధికారులు, రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# కార్మికులకు 9 నెలల పెండింగులో ఉన్నా వేతనాలను వెంటనే చెల్లించాలి

బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు టైగర్ కృష్ణయ్య




వికారాబాద్,లోకల్ గైడ్, తెలంగాణ జిల్లా ప్రతినిధి :వికారాబాద్ ప్రభుత్వ మెడికల్ కాలేజీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ కార్మికులకు రావలసిన 9 నెలల పెండింగ్ జీతాలను వెంటనే చెల్లించాలని,వికారాబాద్ జిల్లా అధ్యక్షులు టైగర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు లేదంటే అట్టి నిర్లక్షం చేస్తున్న కాంట్రాక్టర్ లేబర్ లైసెన్స్ ను వెంటనే రద్దు చేసి, బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని, కృష్ణయ్య జిల్లా కార్మిక శాఖా అధికారులను డిమాండ్ చేశారు తొమ్మిది నెలల నుండి కాంట్రాక్టర్ కార్మికులకు జీతాలు చెల్లించ కుండ ఉంటే వారి కుటుంబాలను ఎలా? పొషించుకుంటారని ? ఇంటి కిరాయిలు, పిల్లల స్కూల్, కాలేజీ, ఫీజులు ఎట్లా కడతారని కృష్ణయ్య ఆవేదన వ్యక్తం చేశారు. 9 నెలల తరబడి కాంట్రాక్టర్ జీతాలు చెల్లించ కుండ ఉంటే సంభదిత కాలేజీ ప్రిన్సిపాల్ ఎంచేస్తున్నట్లని ? కృష్ణయ్య ప్రవచించారు. కార్మికులకు రెగ్యులర్ గా కాంట్రాక్టర్ జీతాలు ఈ ఎస్ ఐ, పి ఎఫ్ , డబ్బులు చెల్లిస్తున్నారా? లేదా? అని చూసుకోవాల్సిన బాధ్యత కాలేజ్ ప్రిన్సిపాల్ ఎంప్లాయర్ గా కాలేజ్ ప్రిన్సిపాల్ పై ఉంటుందని, కృష్ణయ్య గుర్తు చేశారు వెంటనే 9 నెలల పెండింగ్ జీతాలను చెల్లించాలని, లేదంటే కార్మికులను కలుపుకొని బి ఆర్ టి యు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున్న ఆందోళన చేస్తామని కృష్ణయ్య హెచ్చరించారు.

# వెటర్నరీ వైద్యులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారు

రైతులకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలని కోరిన ఎమ్మెల్యే



( లోకల్ గైడ్ షాద్ నగర్) షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తన క్యాంపు కార్యాలయం లో షాద్ నగర్ నియోజక వర్గంలో పని చేస్తున్న వెటర్నరీ వైద్యులతో షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల



కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...షాద్ నగర్ లో పోస్టింగ్ తీసుకొని డిప్యుటేషన్ పై ఇతర ప్రాంతాల్లో పని చేస్తున్న ఉద్యోగుల డిప్యుటేషన్ లను వెంటనే రద్దు చేయాలని జిల్లా వెటర్నరీ అధికారి శ్రీనివాస్ రావు ను ఆదేశించారు. నియోజకవర్గంలో ఖాళీగా ఉన్న 22 వెటర్నరీ అసిస్టెంట్ ఖాళీలను వెంటను భర్తీ చేయుటకు రాష్ట్ర మంత్రివర్యులు వాకాటి శ్రీహరి దృష్టికి తీసుకెళ్తాను అని అన్నారు.అదేవిధంగా దశల వారీగా వెటర్నరీ బిల్డింగ్ ల మరమ్మత్తు చేస్తామని హామీ ఇచ్చారు.

# 17వ శతాబ్దపు గొప్ప యోధుడు మరియు పరిపాలనా దక్షుడు ఛత్రపతి శివాజీ

ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి

కొందుర్గులో ఛత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో కబడ్డీ టోర్నమెంట్

కబడ్డీ టోర్నమెంట్ ని ప్రారంభించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

క్రీడాకారులకు మొదటి బహుమతి క్రింద 50,000 ఇస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



( లోకల్ గైడ్ షాద్ నగర్)పరాయి పాలన నుండి ప్రజలను విముక్తి చేసి,స్వీయ పరిపాలన అందించాలనే లక్ష్యంతో మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించిన 17వ శతాబ్దపు గొప్ప యోధుడు మరియు పరిపాలనా దక్షుడు ఛత్రపతి శివాజీ అని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు.కొందుర్గు మండల కేంద్రంలో ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం చత్రపతి శివాజీ యూత్ కొందుర్గు వారి ఆధ్వర్యంలో 12వ రాష్ట్రస్థాయి ఓపెన్ టు ఆల్ రూరల్ కబడ్డీ టోర్నమెంట్ 2026ను స్థానిక మండల ప్రజా ప్రతినిధిలతో కలిసి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సి నవీన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీన ప్రాంతాలలో కబడ్డీ క్రీడది ప్రధమ స్థానమని ఈ టోర్నమెంట్ మొదటి బహుమతికి అవసరమైన ప్రైజ్ మనీ రూపాయలు 50,000 అందిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి రాజేష్ పటేల్,మజి జెడ్పిటిసి తనయుడు రామకృష్ణ,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి,దర్గ రాంచెంద్రయ్య,బాబురావు జగదీశ్ గౌడ్,కొందుర్గు సర్పంచ్ ప్రభాకర్,ఉపసర్పంచ్ చంద్రశేఖర్,ఉమెంతల్ సర్పంచ్ జ్యోతి శ్రీనివాస్ రెడ్డి,టేకులపల్లి సర్పంచ్ నర్సిమ,రేగడి చిల్కమర్రి సర్పంచ్ శ్వేతాశివ,శివాజీ యూత్ సభ్యులు,వార్డు మెంబెర్స్ వసూరి,నవీన్,లింగం సంజు, శ్రీకాంత్,క్రిష్ణ,జిల్లెడ్ చౌదరిగూడ మండలం సర్పంచ్లు రవీందర్ నాయక్, కన్న జంగయ్య,వార్డు సభ్యులు గాలిగూడెం శేఖర్,ఎదిరా నర్సింలు, పీర్జాపూర్ దశరథం,రమేష్, మాన్యనాయక్ చెన్నయ్య, మల్లేష్,కుమార్ బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కామారెడ్డి విద్యాపరిరక్షణ కమిటీ

## రౌండ్ టేబుల్ సమావేశం




లోకల్ గైడ్ తెలంగాణ కామారెడ్డి ప్రతినిధి: కామారెడ్డి కేంద్రంలోని టిపిటి ఎఫ్ కార్యాలయంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంనకు ముఖ్యఅథితి గా హాజరైన విద్యాపరిరక్షణ కమిటీ రాష్ట్ర నాయకులు టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చకినాల అనిల్ కుమార్ మాట్లాడుతూ నూతన జాతీయ విద్యావిధానం రద్దుకొరకు, రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ లో విద్యకు 20శాతం బడ్జెట్ కెటాయించాలని డిమాండ్ చేస్తూ, పాఠశాలల మూసివేత నిలుపదలకొరకు ,యూనివర్సిటీల స్వయంప్రతిపత్తిని కాపాడుకొనుటకు ఉద్యమించాలని కోరారు.విద్యాపరిరక్షణ కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవులమాట్లాడుతూ ఉపాధ్యాయుల రేష్నలైసెషన్ విధానాన్ని ఖండిస్తున్నమ్మన్నారు టీపీటీఎఫ్ విద్యా పరిరక్షణ కమిటీ జిల్లా అధ్యక్షులు చింతల లింగం మాట్లాడుతూ జిల్లాలో మూతబడిన బడులను రీఓపెన్ చేయుటకు కార్యాచరణ రూపొందించుకొని ముందుకు పోవాలని, ఉద్యమాల్లో ప్రజలను మమేకం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కే శ్రీనివాస్, టి పి టి ఎఫ్ సీనియర్ నాయకులు టి హనుమన్లు, డి టి ఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ విజయరామరాజు, ఏపీపీఎస్ సీనియర్ నాయకులు వేణుగోపాల్ డిటిఎమ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ సీ ప్రభాకర్, విశ్రాంత ఉపాధ్యాయులు జి. కిషన్ గౌడ్, కె. రాంచంద్రం, ఎస్. అంజయ్య, ఇ. గంగా ప్రసాద్, విద్యార్థి సంఘాల నాయకుడు బి విట్టల్, టిపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి లక్ష్మి, సునీల్,కామారెడ్డి మండల ప్రధాన కార్యదర్శి రాజకుమార్ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర మహిళా డిగ్రీ కళాశాల మర్కల్ లో

### వేసవి కాలంలో దొంగ తనాలు జాగ్రత్తలు ప్రేమలు మోసాలు యువత పెడదారి.సైబరు నేరాలు,సామజిక అంశములపై: అవగాహన




లోకల్ గైడ్ తెలంగాణ కామారెడ్డి ప్రతినిధి : కామారెడ్డి జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ ఎం.రాజేష్ చంద్ర ఐపీయస్ ఆదేశానుసారం జూ నగర్ సబ్-ఇన్స్పెక్టర్ శ్రీ.పుష్పరాజ్ సార్ సూచన మేరకు పోలీస్ కళాబృందంచే అవగాహనా కార్యక్రమం సైబర్ నేరాలు టోల్ ఫ్రీ నంబర్.1930 షీ టీమ్ నం



8712686094అత్యవసర సమయంలో డైల్ 100 కాల్ చేయాలని ఇంస్టాగ్రామ్ ఫేస్ బుక్ సోషల్ మీడియాతో జాగ్రత్తగా ఉండాలని మంచి లక్ష్యంతో చదువు కోవాలని ఏచిన్న పొరపాటు జరిగిన జీవితాలు నాశనం అవుతాయని పోలీస్ కళాబృందం ఇన్చార్జి హెడ్ కానిస్టేబుల్.రామంచ తిరుపతి, హెడ్ కానిస్టేబుల్ యు.శేషరావు, పిసి.సాయిలు మాటలు పాటలులి ద్వారా కార్యక్రమం చేయడమైనది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ.సుభాషిణి మేడం గారు మరియు సిబ్బంది,విద్యార్థినులు పాల్గొన్నారు.ధన్యవాదములు

# ఇటుక బట్టి కార్మికుల మరియు వారి పిల్లల కోసం ప్రత్యేక ఆరోగ్య శిబిరం

### ప్రగతి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం ఏర్పాటు







( లోకల్ గైడ్ షాద్ నగర్)ప్రగతి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో పాత బూర్గుల గ్రామపంచాయతీ పరిధిలోని ఇటుక బట్టీ కార్మికులు మరియు వారి పిల్లల కోసం ప్రత్యేక ఆరోగ్య శిబిరం నిర్వహించబడింది. ఈ శిబిరంలో బూర్గుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. రాఘవేంద్ర మరియు డాక్టర్ జయప్రకాశ్ పాల్గొని వైద్య సేవలు అందించారు.ఈ ఆరోగ్య శిబిరంలో బూర్గుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది రెడ్యా నాయక్, రాఘశ్రీ, వెంకటముని సేవలు అందించారు. అలాగే ప్రగతి వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు శంకర్, మురళీకృష్ణ, జగదీష్, శ్రీకాంత్, ప్రగతి, లావణ్య, శ్రుతి కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. అంగన్వాడీ టీచర్ నీలా మరియు ఆశా వర్కర్ రాధిక కూడా సహకారం అందించారు. వాలంటీర్లు వెన్నెల, భవాని కార్యక్రమంలో పాల్గొని సేవలందించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 182 మంది ఇటుక బట్టి కార్మికుల కుటుంబ సభ్యులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందుల పంపిణీ చేయడంతో పాటు ఆరోగ్య సూచనలు ఇవ్వడం జరిగింది. అదనంగా, పల్లీ పట్టీలు (పోషకాహార పదార్థాలు) కూడా పంపిణీ చేయడం జరిగింది.ప్రగతి వెల్ఫేర్ సొసైటీ విద్య మరియు ఆరోగ్యంపై, ముఖ్యంగా జీరో మాల్న్యూట్రిషన్ (పోషకాహార లోపం నివారణ) అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించింది. పిల్లలలో పోషకాహార లోపాన్ని నిర్మూలించడం, విద్య ప్రాముఖ్యతపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం లక్ష్యంగా ఈ కార్యక్రమం సాగింది.గ్రామీణ ప్రాంతాల్లోని కార్మికులకు ఆరోగ్య, విద్యా సేవలను చేరువ చేయాలనే ఉద్దేశంతో నిర్వహించిన ఈ శిబిరం విజయవంతంగా పూర్తయ్యింది.

# ఇంటర్మీడియట్ పబ్లిక్ ఎగ్జామినేషన్స్, మార్చ్- 2026 సంబంధించి సి ఎస్ & డి ఓ సమావేశం ఐ ఓ డి సి, కలెక్టరేట్




లోకల్ గైడ్ తెలంగాణ కామారెడ్డి ప్రతినిధిఅడిషనల్ కలెక్టర్ రెవెన్యూ వి. విక్టర్ , పద్మ, డిప్యూటీ సెక్రటరీ, బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్, హైదరాబాద్ పాల్గొన్నారు. అలాగే ఈ సమావేశాన్ని ఉద్దేశించి వచ్చిన సి ఎస్, డి ఓ లకు, కస్టోడియన్స్ కు విధి విధానాలను అనుసరించి పరీక్షల నిర్వహణ చేయాలని సూచించారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించడానికి ప్రతి పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని ,పరీక్షలు జరిగే సమయంలో అన్ని జిరాక్స్ సెంటర్లు మూసివేయనున్నట్లు సమావేశంలో తెలియజేయడం జరిగింది. ఈ పరీక్షలకు మొదటి సంవత్సరం విద్యార్థులు 9013, రెండవ సంవత్సరం విద్యార్థులు 8940 హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ సమావేశం లో షేక్ సలాం, జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# బత్తాయి సాగులో అధిక లాభాలు అర్జెంట్ ఎందుకు మెలకువలు మార్కెటింగ్ విధి విధానాలు అధ్యయనాలు క్షేత్రస్థాయి ప్రదర్శనలు చేయవలసిన అవసరం ఉంది

## జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ఫిబ్రవరి 19 లోకల్ గైడ్: నల్గొండ జిల్లాలో బత్తాయి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అధిగమించి బత్తాయి సాగు ద్వారా అధిక లాభాలు ఆర్జించేందుకు బత్తాయి సాగులో మెలకువలు, మార్కెటింగ్ విధివిధానాలు ,అధ్యయనాలు క్షేత్రస్థాయి సందర్శనలు చేయాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర అన్నారు .గురువారం జిల్లా ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా, కొండమల్లేపల్లి లోని ఉద్యాన పరిశోధన కేంద్రంలో బత్తాయి రైతుల తో నాబార్డు సహకారంతో ఏర్పాటు చేయనున్న రైతు ఉత్పాదక సంస్థల పై ఏర్పాటుచేసిన



సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నల్గొండ జిల్లా బత్తాయి సాగుకు ఒకప్పుడు మంచి పేరు పొందిందని, అయితే కాలానుగుణంగా వివిధ కారణాలవల్ల జిల్లాలో బత్తాయి సాగు 41 వేలకు పడిపోయిందని అన్నారు. ఇందుకు గల కారణాలను తెలుసుకోవడమే కాకుండా ,బత్తాయి మార్కెటింగ్ విధానాలు ఎలా ముందుకు తీసుకువెళ్లాలో చర్చించాల్సిన అవసరం ఉందని అన్నారు. బత్తాయి ద్వారా మంచి దిగుబడులు సాధించి అధిక లాభాలు పొందుతున్న రైతుల క్షేత్రాలను సందర్శించాల్సిన అవసరం ఉందని, అంతేకాక బత్తాయిలో మంచి దిగుబడులు పొందే రైతుల సహకారం తీసుకోవాలని సూచించారు. ముందుగా జిల్లాలోని బత్తాయి రైతులందరూ భూసార పరీక్షలను చేయించుకోవాలని చెప్పారు. బత్తాయి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి సంఘటితంగా రైతు ఉత్పాదక సంస్థలు ఏర్పాటు చేయడం ద్వారా మార్కెటింగ్ అలాగే లాభాలు పొందేందుకు నాబార్డు సహకారం అందించేందుకు ముందుకు రావడంతో రైతు ఉత్పాదక సంస్థలు ఏర్పాటు చేసుకొని వాటిని సమర్థవంతంగా నిర్వహించుకోవాలని కోరారు. మండలాలలో రైతులు సంఘటితంగా ముందుకు వస్తే ఎఫ్ పి ఓ ఏర్పాటుకు నాబార్డు పరిశీలిస్తుందన్నారు. కొండ లక్ష్మణ్ బాపూజీ ఉద్యాన విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సర్ రాజిరెడ్డి మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో 2011 లో లక్ష పైగా ఎకరాలలో బత్తాయి పంటలు సాగయ్యాయని, ఇప్పుడది 41,000 ఎకరాలకు పడిపోయిందని, మార్కెట్ సమస్యలు, దళారీల బెడద, తదితర కారణాలవల్ల బత్తాయి రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అయితే మార్కెట్ సమస్యను తొలగించేందుకు ప్రభుత్వం అత్యంత ప్రధాన్యత ఇస్తున్నదని తెలిపారు. ఉద్యాన పరిశోధనలో భాగంగా భవిష్యత్తులో బత్తాయికి ఎదురయ్యే సమస్యలపై కూడా సైంటిస్టులు దృష్టి సారించాలని,బత్తాయి లో ఉత్తమ నిర్వహణ ఫలితాల పై రైతులకు శిక్షణ ఇవ్వాలని, విచక్షణారహితంగా పురుగు మందులు వాడకుండా అధిక దిగుబడులు సాధిస్తున్న రైతులతో ప్రదర్శన క్షేత్రాలు ఏర్పాటు చేయించి శిక్షణ ఇప్పించాలని, ఎప్పటికప్పుడు బత్తాయి రైతులకు సూచనలు, సలహాలు ఇవ్వాలని ,సమిష్టిగా బత్తాయి సాగులో ఎదురయ్యే సమస్యలు ఎదుర్కునేందుకు లాభాలు అర్పించేందుకు రైతు ఉత్పాదక సంస్థలను ఏర్పాటు చేయడం, కోల్డ్ స్టోరేజ్ వంటి సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందని, అన్నారు. జిల్లాలో బత్తాయి రైతుల సమస్యలపై పూర్తిస్థాయిలో విపులణాత్మక నివేదిక రూపొందించాల్సిందని తెలిపారు. కొండమల్లేపల్లి లోని ఉద్యాన పరిశోధన కేంద్రంలో నీటిపారుదల సౌకర్యాన్ని కల్పించాలని, అలాగే ఇతర సమస్యలను పరిష్కరించి రైతులకు ఉపయోగపడేలా చూడాలని జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ఉద్యాన శాఖ డైరెక్టర్ యాస్మిన్ భాష మాట్లాడుతూ నల్గొండ జిల్లాలోని బత్తాయి రైతులకు సరైన మొక్కలు లేకపోవడం, మొక్కలకు అందించే ఎరువులు సరిగా వాడకపోవడం, పంట అమ్ముకోవడంలో ఇబ్బంది వాటి వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. రైతులు సంఘటితంగా రైతు ఉత్పత్తి సంస్థగా ఏర్పడితే దానికి లైసెన్స్ వస్తుందని, అలాగే సేంద్రీయ వ్యవసాయం వల్ల లాభాలు వస్తాయని, రైతులు సేంద్రియ వ్యవసాయం, జీవ ఎరువులను వినియోగించాలని అన్నారు . జిల్లాలో బత్తాయి తోటలను పరిశీలించి రైతులకు సలహాలు, సూచనలు ఇచ్చేందుకు ప్రత్యేక అధికారులను ఏర్పాటు చేసే విషయం ఆలోచిస్తామని, బత్తాయిలో అభ్యుదయ రైతులను గుర్తించి ఇతర రైతులకు శిక్షణ ఇప్పించాలని అన్నారు. రాష్ట్రంలో ఎం ఐ డి హెచ్ పథకం కింద రెండు సంవత్సరాల నుండి ఉద్యాన రైతులకు సహకారం అందిస్తున్నామని, ఈ సంవత్సరం 145 కోట్ల రూపాయలు ఖర్చు చేయనున్నామని తెలిపారు. బత్తాయిలో గ్రేడింగ్ పద్ధతి పాటించాలని, బత్తాయి రైతులు రైతు ఉత్పాదక సంస్థలను ఏర్పాటు చేసుకోవడంలో ఉద్యాన శాఖ తరపున సహకరిస్తామని తెలిపారు.భవిష్యత్తులో వినియోగదారులు రైతుల వద్దకే వచ్చి ఉద్యాన పంటలు కొనే విధంగా టీజీ ఆర్గానిక్ పోర్టల్ ను ఏర్పాటు చేయనున్నామని దీనిని దృష్టిలో ఉంచుకొని రైతులందరూ సేంద్రియ వ్యవసాయానికి మల్లాల్సిన అవసరం ఉందని, దీని ద్వారా భవిష్యత్తులో బత్తాయి సాగు పెరుగుతుందన్నారు. ఆర్గానిక్ ఫర్టిలైజింగ్ సర్టిఫికేషన్ డైరెక్టర్ కిరణ్ కుమార్, నాబార్డ్ సిజిఎం గణపతి, ప్రొఫెసర్ ఆరీఫ్ ఖాన్, తదితరులు మాట్లాడారు.ఈ సందర్భంగా బత్తాయి రైతులు గుర్రం శ్రీనివాస్ రెడ్డి పద్మా రెడ్డి వాసుదేవ రెడ్డి తదితరులు మాట్లాడుతూ బత్తాయి అమ్ముకోవడానికి ఉన్న సమస్యలను తొలగించాలని, మార్కెట్లో స్వేచ్ఛగా బత్తాయి అమ్ముకునేలా చూడాలని, బత్తాయికి ప్రత్యేకంగా సూచనలు, సలహాలు ఇచ్చేందుకు ప్రత్యేకంగా అధికారులను ఏర్పాటు చేయాలని కోరారు. నాబార్డ్ డీడీఎం వినయ్ కుమార్, ఉద్యాన శాఖ శాస్త్రవేత్తలు రాజా గౌడ్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి సుభాషిని, ఉద్యాన శాఖ అధికారులు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# ముత్యంపేటలో అక్రమ కట్టడాల కూల్చివేత.....

- చివరకు న్యాయమే గెలిచిందన్న గ్రామస్తులు
- బాధ్యులపై కఠిన చర్యల కోసం డిమాండ్
- అధికారులు చేయలే, అడ్వకేట్ చేశారు




లోకల్ గైడ్ తెలంగాణ కామారెడ్డి ప్రతినిధి:కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం ముత్యంపేట గ్రామంలో ప్రభుత్వ పాఠశాలకు చెందిన భూమిపై అక్రమంగా నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్‌ను గురువారం అధికారులు కూల్చివేయడం ద్వారా గ్రామంలో న్యాయం గెలిచిందన్న భావన వ్యక్తమవుతోంది. అక్రమ కట్టడాన్ని రాజకీయ పలుకుబడితో కట్టడంతో అధికారులు సైతం వెనుకంజ వేశారు అయినప్పటికీ హైకోర్టు అడ్వకేట్ ముందుకు వచ్చి పోలీసులు అధికారులతో కలిసి అక్రమ కట్టడని కూల్చివేయించారు. అక్రమ కట్టడం వెనుక మాజీ ఉప సర్పంచ్ ముత్తగారి శిరీష్ గౌడ్ తన భార్య ముత్తగారి రోజా పేరుపై రిజిస్టర్ చేసి నిర్మించినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. తెలంగాణ హై కోర్టు తుది ఆదేశాల మేరకు ఈ కూల్చివేత పై చర్యలు చేపట్టారు.

### పాఠశాల స్థలం అక్రమన పై గ్రామస్తుల ఆగ్రహం...

గ్రామస్తుల కథనం ప్రకారం, ప్రభుత్వ పాఠశాలకు కేటాయించిన సర్వేనెంబర్ 638/ ఎ /1, 638 /ఎ/ 2,638/ ఎ ఏ లో రెండు ఎకరాల 11 గుంటల స్థలం సుమారు రెండు కోట్ల వరకు విలువచేసే స్థలాన్ని గత ప్రభుత్వ కాలంలో ఉప సర్పంచ్‌గా ఉన్న శిరీష్ గౌడ్ తన అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ ఆక్రమించారు. ఆ స్థలాన్ని తన భార్య రోజా పేరుపై రిజిస్ట్రేషన్ చేయించి, అక్కడ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాన్ని ప్రారంభించారు.నిర్మాణం ప్రారంభ దశలోనే గ్రామస్తులు ఈ విషయాన్ని గుర్తించి జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేశారు. అయిన ఫలితం లేకపోవడంతో గ్రామస్తులతా కలిసి కోర్టును ఆశ్రయించి గ్రామస్తులు న్యాయపోరాటానికి దిగారు. ప్రభుత్వ భూమిని రక్షించేందుకు, పిల్లల భవిష్యత్తు కోసం గ్రామస్తులు కలిసి తెలంగాణ హై కోర్టును ఆశ్రయించారు. కోర్టు ప్రారంభంలోనే నిర్మాణాన్ని యథాస్థితిలో నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేసింది.అయితే, కోర్టు ఆదేశాలను పట్టించుకోకుండా రాజకీయ పలుకుబడితో అధికారులను తన గుప్పిట్లో పెట్టుకుని నిర్మాణాన్ని పూర్తి చేసి, షాపులు, గదులను అద్దెకు ఇచ్చినట్లు గ్రామస్తులు ఆరోపించారు.

### హై కోర్టు తుది ఆదేశాలు .... జేసీబీతో కూల్చివేత

సుమారు నాలుగు నుంచి ఐదేళ్ల పాటు కేసు విచారణ కొనసాగిన అనంతరం, హై కోర్టు స్పష్టమైన తుది తీర్పు ఇచ్చింది. ఆక్రమిత కట్టడాలను పూర్తిగా కూల్చివేసి, ఆ స్థలాన్ని తిరిగి ప్రభుత్వ పాఠశాలకు అప్పగించాలని ఆదేశించింది.అధికారులు ఆలస్యం చేయడంతో, హై కోర్టు అడ్వకేట్ సరళ మహేందర్ ముత్యంపేటకు చేరుకొని దోమకొండ ఎస్సై ప్రభాకర్ భద్రతతో డి ఎల్ పి ఓ శ్రీనివాస్ ఎంపీడీవో ప్రవీణ్ ఎమ్మార్వో సుధాకర్ ల సమక్షంలో జేసీబీ యంత్రాలతో అక్రమ నిర్మాణాలను పూర్తిగా కూల్చివేశారు. ప్రస్తుతం ఆ భూమిని అధికారికంగా పాఠశాల యాజమాన్యానికి అప్పగించారు.

### జర్నలిస్టులపై కేసులు గ్రామస్తుల ఆగ్రహం...

ఈ అక్రమ నిర్మాణంపై గతంలో వార్తా కవరేజ్ చేసిన జర్నలిస్టులపై కేసులు నమోదు చేయడం కూడా తీవ్ర వివాదానికి కారణమైంది. నిజాన్ని వెలుగులోకి తీసుకువచ్చిన జర్నలిస్టులను భయపెట్టేందుకు కేసులు పెట్టారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

### పిల్లల భవిష్యత్తు కోసమే....

పాఠశాల భూమిని కాపాడటం కోసం మేము ఎన్నో సంవత్సరాలు పోరాడాం. చివరకు న్యాయం జరిగింది. ఇది గ్రామ ప్రజల ఐక్యతకు నిదర్శనం" అని గ్రామస్తులు ఆనందం వ్యక్తం




చేశారు.గ్రామంలో ఇకపై ప్రభుత్వ భూములపై ఎలాంటి అక్రమాలు జరగకుండా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే శిరీష్ గౌడ్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.భవిష్యత్తులో కట్టుదిట్టమైన చర్యలు అవసరమని,ఈ ఘటన ప్రభుత్వ భూముల పరిరక్షణలో అధికారుల బాధ్యతను మరోసారి గుర్తు చేసింది. ప్రభుత్వ ఆస్తులను కాపాడేందుకు కఠిన పర్యవేక్షణ, అక్రమాలకు పాల్పడిన వారిపై తక్షణ చర్యలు అవసరమని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.ముత్యంపేట ఘటన న్యాయవ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని మరింత బలపరిచిందనీ చెప్పాలి.

# కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే మదన్ మోహన్



లోకల్ గైడ్ తెలంగాణ కామరెడ్డి ప్రతినిధి:లింగంపేట్ మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద ఈరోజు నిర్వహించిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ మదన్ మోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లింగంపేట్ మండల వివిధ గ్రామలకు ఛెంధీన అర్హులైన 35 లబ్ధిదారులకు చెక్కులను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు మరియు లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### రాయికల్‌లో చత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి

### స్వాభిమాన పోరాట యోధుడి జయంతి వేడుకలు విజయవంతం

# ధైర్యానికి ప్రతీకడ స్వాభిమానానికి చిహ్నం శివాజీ జయంతి ఉత్సాహభరితం

## “జై శివాజీ జై భవాని” నినాదాలతో మార్మోగిన రాయికల్ గ్రామం



( లోకల్ గైడ్ షాద్ నగర్)రంగారెడ్డి జిల్లా ఫరూక్నగర్ మండల పరిధిలోని రాయికల్ గ్రామంలో హిందూ హృదయ సమ్రాట్ ఛత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి వేడుకలను నేడు అత్యంత భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, మరియు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని శివాజీ మహారాజ్ వీరత్వం, ధైర్యసాహసాలు, స్వాభిమానం, దేశభక్తి, పరిపాలనా నైపుణ్యాన్ని స్మరించుకున్నారు.యువత “జై శివాజీ జై భవాని” నినాదాలతో గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణాన్ని సృష్టించారు. ఈ జయంతి వేడుకలు కేవలం ఒక కార్యక్రమం మాత్రమే కాకుండా, యువతలో దేశభక్తి, ధైర్యం, నాయకత్వ లక్షణాలు పెంపొందించే స్ఫూర్తిదాయక వేదికగా నిలిచాయి.శివాజీ మహారాజ్ ఆశయాలు స్వాభిమానం,ధర్మరక్షణ,ప్రజాహితం ఈ సిద్ధాంతాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని కార్యక్రమంలో పిలుపునిచ్చారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499